సాహితీ
గత వారం పుస్తకాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM VIJAYAWADA, HYDERABAD, , RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,
23-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 293, పేజీలు : 16 వెల : 6.50

## విశాఖలో ఆటోను ఢీకొన్న లారీ
8 మంది విద్యార్థులకు గాయాలు
ఒకరి పరిస్థితి విషమం
ఆటో డ్రైవర్ తప్పిదమే ప్రమాదానికి కారణం!
దర్యాప్తు చేస్తున్న పోలీసులు 3లో

# వైద్యంలో భారీ సంస్కరణలు

### జగనన్న సురక్ష హెల్త్‌క్యాంప్‌లో తక్షణ సాయం
### ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలపై పూర్తి నిఘా
### ప్రతి ఆసుపత్రిలో సిసి కెమెరాలు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన ప్రతి సంస్కరణ కచ్చితంగా అమలు జరిగి తీరాలని ఎపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారుల కీలకాదేశాలు జారీ చేసారు. జగనన్న ఆరోగ్య సురక్షణ హెల్త్ క్యాంపుల్లో గుర్తించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తు లకు వెంటనే తగిన వైద్య సాయం అందాలన్నారు.ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా పరిధిలో లబ్దిదారులకు పూర్తి ప్రయోజనం జరగావిలేజి క్లినిక్ నుంచి బోధనాస్పత్రి వరకు రోగులకు వైద్యసేవలను అందించడంలో వైద్యులు,ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఐఅండ్‌పీఆర్ అధికార యంత్రాంగం ద్వారా సమాచారాన్ని అనుసరించి విలేజీక్లినిక్కుల్లో అత్యవసరంగా అందించే మందులు 26కు తగ్గకుండా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకంగా ఆదేశించారు..ప్రతి ఆస్పత్రి జిఎంపి ప్రమాణాలు పాటించాలన్నారు.ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కోసం నిరంతరతనిఖీలు కొనసాగాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు,పీడియాట్రిక్ సింప్టమ్స్‌ను గుర్తించడానికి ఆశావర్కర్లు. ఆరోగ్యకార్యకర్తలకు శిక్ష ణను ఇవ్వాలన్నారు.ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేప ≫2



## లిక్కర్, ఇసుక కేసులు
### చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు
# విచారణ వాయిదా

**విజయవాడ, నవంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం, ఇసుక కేసుల్లో టిడిపి అధినేత చంద్ర బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్ధానం కేసుల విచారణను వాయిదా వేసింది.మద్యం కేసుల్లో చంద్రబాబు కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచా రణను 23వ తేదికి వాయిదా వేసింది. ఇసుక పాలసీ కేసులో చంద్ర బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారాణను ఈ నెల24కి వాయిదా వేసింది,ఈ కేసులో ప్రజా సేవకునిగా ఉంటూ చంద్రబాబు అధికార దుర్వినియోగం చేసారని మద్యం కేసులో సిఐడి వాదనలు విన్పిస్తూ మంత్రి మండలి నిర్ణయానికి విరుద్ధంగా విధాన నిర్ణయం తీసుకున్నారని కోర్టులో తెలిపింది. అందు వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా ≫2


బుధవారం విశాఖలో జరిగిన సాధికార బస్సుయాత్రలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని

### సామాజిక సాధికారతకు
# ఇది నిదర్శనం
### బస్సుయాత్రలో స్పీకర్ తమ్మినేని

**విశాఖపట్నం, నవంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర ఉవ్వెత్తున ఎగిసి ఉత్సాహంగా సాగింది. విశాఖ నగరంలోని డైమండ్ పార్కు నుంచి డాబాగార్డెన్స్, జగదాంబ, పూర్ణామార్కెట్ మీదుగా టౌన్ కొత్తరోడ్డుకు జనసందోహం మధ్య బైక్ ర్యాలీ స్వాగత యాత్రతో సామాజిక సాధికార బస్సు చేరుకుంది. అంతకు ముందు నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించి, అభివృద్ధి, పనులను పరిశీలించారు. అనంతరం టౌన్ కొత్త రోడ్డులో జరిగిన ≫7

# 26న తిరుమలకు ప్రధాని
### మర్నాడు శ్రీనివాసుని దర్శనం



**తిరుమల,నవంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 26వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. 27వతేదీ సోమవారం ఉదయం స్వామివారినిదర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆ తరువాత దేవుని ఆశీస్సులకోసం వస్తున్నారు. అయితే మోదీ పూర్తికార్యక్రమాల వివరాలు ప్రధాని కార్యాలయం నుండి టిటిడికి అధికారికంగా అందాల్సి వుంది. ప్రధాని మోడీ ఈ వారంలో తిరుమలకు రానుండటంతో టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై నిమగ్నమైంది. ప్రధాని పర్యటనను అత్యంత భద్రత నడుమ విజయవంతం చేయడానికి చూస్తున్నారు. గతంలోనూ పలు దఫాలుగా ప్రధాని మోడీ తిరుమలకు రావడం, దేవదేవుని ఆశీస్సులందుకున్నారు.

చదువులకు మరింత ఊతమిస్తూ..


శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి


వైఎస్సార్ కళ్యాణమస్తు


వైఎస్సార్ షాదీ తోఫా

జూలై- సెప్టెంబర్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడే సీఎం క్యాంపు ఆఫీస్ నుండి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

వైఎస్సార్ కళ్యాణమస్తు/ వైఎస్సార్ షాదీ తోఫా.. ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం పూర్తయిన వెంటనే చెల్లిస్తూ, ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి, ఇప్పటి వరకు రూ. 348.84 కోట్లను 46,062 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన జగనన్న ప్రభుత్వం..

తేడా గమనించండి..!

| క్రమ సంఖ్య | కేటగిరీ | గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం (రూ.లలో) | మనందరి ప్రభుత్వం అందిస్తున్న సాయం (రూ. లలో) |
|---|---|---|---|
| 1 | ఎస్సీ | 40,000 | 1,00,000 |
| 2 | ఎస్సీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 3 | ఎస్టీ | 50,000 | 1,00,000 |
| 4 | ఎస్టీ (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 5 | బీసీ | 35,000 | 50,000 |
| 6 | బీసీ(కులాంతర వివాహం) | 50,000 | 75,000 |
| 7 | మైనార్టీలు, దూదేకుల, నూర్ బాషా | 50,000 | 1,00,000 |
| 8 | విభిన్న ప్రతిభావంతులు | 1,00,000 | 1,50,000 |
| 9 | భవన, ఇతర నిర్మాణ కార్మికులు | 20,000 | 40,000 |

గత ప్రభుత్వం 17,709 మంది లబ్ధిదారులకు ఇస్తామని చెప్పి రూ. 68.68 కోట్లు ఎగ్గొట్టింది..

మరి మనందరి ప్రభుత్వం వివిధ కేటగిరీలలో ఆర్థిక సాయాన్ని దాదాపు రెండింతలు పెంచి అందిస్తోంది..

పిల్లలు పెద్ద చదువులు చదవాలన్న తపనతో..

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలకు అర్హత సాధించాలంటే వధూవరులిద్దరికీ 10th క్లాస్ ఉత్తీర్ణతతో పాటు పెళ్లి నాటికి అమ్మాయి వయస్సు 18 ఏళ్లు, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు దాటి ఉండాలన్న నిబంధన వల్ల బాల్య వివాహాల నివారణతో పాటు వారు ఇంటర్ వరకు చదివేందుకు జగనన్న అమ్మ ఒడి సాయం ఉండడం, ఆ పై చదువులకు జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, భోజన, వసతి ఖర్చులకు సైతం జగనన్న వసతి దీవెన ద్వారా లబ్ధి ఉండడంతో వారు ఉన్నత విద్యావంతులు, గ్రాడ్యుయేట్లు అవుతారన్న తపన, తాపత్రయంతో పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం..

| వివాహం జరిగిన త్రైమాసికం | జమ చేసిన తేదీ | లబ్ధిదారులు | అందించిన మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| అక్టోబర్ - డిసెంబర్, 2022 | 10-02-2023 | 4,536 | 38.28 |
| జనవరి - మార్చి, 2023 | 05-05-2023 | 12,132 | 87.32 |
| ఏప్రిల్ - జూన్, 2023 | 09-08-2023 | 18,883 | 141.60 |
| జూలై - సెప్టెంబర్, 2023 | 23-11-2023 | 10,511 | 81.64 |
| మొత్తం | | 46,062 | 348.84 |

జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్

పూర్తి వివరాలు నవశకం బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ పోర్టల్ https//gsws-nbm.ap.gov.in/ వెబ్ సైట్ లో పొందవచ్చు..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" ఆర్థిక సాయాన్ని 23 నవంబర్, 2023 నాడు ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము.
చిత్రంలో గవర్నర్ నజీర్ తదితరులు

# ప్రపంచంలో మేటి సత్యసాయి విద్యాలయాలు

## మానవాళికి సాయి సేవలు ఆదర్శం: రాష్ట్రపతి ముర్ము

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోని మేటి విద్యాసంస్థల సరసన భగవాన్ సత్యసాయి విద్యాలయాలు నిలుస్తాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీసత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బుధవారం ప్రశాంతి నిలయంలోని సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. తొలుత వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభకనబరచిన శ్రీసత్యసాయి విద్యాసంస్థల విద్యార్థులకు పట్టాలతో పాటు బంగారు పతకాలను రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్రపతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మరింత ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, బాబా చేపట్టిన సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు సాయి చూపిన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. సత్యసాయి విద్యాసంస్థలు, నేటి విద్యావ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. మానవతా విలువలు, ఆధ్యాత్మికతల కలబోతే ఈ అధునాతన సత్యసాయి విద్యాసంస్థలు అన్నారు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమలైన బాబా బోధనలను అలవర్చుకొని విద్యార్థులు నిజజీవితంలో అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అందరం ఆధ్యాత్మిక చింతన, కరుణ, పరోపకారం కలిగి బాబా అడుగుజాడల్లో నడిచి భారతీయ విద్యావిధానంలో అనాదిగా అమలౌతున్న గురుకుల విద్యావిధానానికి మెరుగులు దిద్దుతూ నేటి సమాజ అవసరాల మేరకు మార్పులుచేసి నూతన గురుకుల విద్యావిధానాన్ని శ్రీసత్యసాయి విద్యాసంస్థలు రూపొందించబడ్డాయన్నారు. ఈ విద్యాసంస్థలు ఉత్తమ ప్రమాణాలతోఆదర్శ విద్యను అందించడం హర్షణీయమన్నారు. అందుకే సత్యసాయి విద్యాసంస్థలు మానవతా విలువల నిలయాలుగా ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రజలకు విద్య, వైద్యం, మంచినీరు వంటి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్‌నజీర్, శ్రీసత్యసాయి విద్యా సంస్థల ఛాన్స్‌లర్ చక్రవర్తి, రిటైర్డ్ ఐఎఎస్, సత్యసాయి వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.బి.రాఘవేంద్రప్రసాద్, రాష్ట్ర స్త్రీ,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్.నాగనందలతో పాటు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, తిప్పేస్వామి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంలో భారీ సంస్కరణలు

≫ ట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రుల్లో పిల్లలవైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక,సామాజిక,ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికి వ్యాక్సినేషన్ జరిగిందా!,లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు.

రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో వైద్యసేవలను అత్యంత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది, నాడు, నేడు కింద ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిగా రూపురేఖలు మారుస్తోంది, వైద్యసహాయంతో ఆయా రక్త, ఇతర పరీక్షలకు విలుగా ఆధునీక ల్యాబ్‌లు, స్కానింగ్, క్యాన్సర్ స్కినింగ్, డయాలసిస్ తదితర సేవలు అందుబాటు లోకి తీసుకుని వచ్చింది.

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా ప్రతి ఆస్పత్రిలో సేవల తీరుపై నిఘా ఉంచింది. సిసి కేమేరాలను ఏర్పాటు చేస్తోంది. ఫార్మసీల్లో సిసి కెమేరాలను తప్పని సరిచేస్తోంది. ఆస్పత్రుల్లో నాణ్యమైన మందులను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది, దాదాపు 550 రకాలమందులను వివిధ రకాల రుగ్మతల నివారణ దిశలో మందులను ప్రభుత్వాస్పత్రుల ఫార్మసీలో అందుబాటులోకి తీసుకుని వచ్చింది. విలేజీ క్లినిక్‌లనుంచి బోధనాస్పత్రుల వరకు పూర్తిస్థాయిలో మందులను వినియోగంలో ఉంచింది. దాదాపు అన్ని ఆస్పత్రుల్లో నిర్దేశిత వ్యవధిలో కేటాయించిన మందుల బడ్జెట్‌ను అందజేయాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. వైద్యసేవలు అందడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదన్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్థవంతమైన ఔషధ నియంత్రణ కోసం, పరిపాలన కోసం రెండు కొత్త వెబ్ సైట్లును అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. ప్రజా సంబంధాలుండేఉద్యోగులు, సిబ్బందికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా కొనుగోలు చేసిన కాన్‌సన్‌ట్రేటర్లు. డీ-టైప్ సిలెండర్లు, ఆక్సిజన్ జనరేషన్(పీఎస్‌ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ, ఎలక్ట్రికల్, ఏసీరిపేర్, ప్లంబింగ్‌తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 2023డిసెంబరునాటికి నాడు, నేడు పనులన్ని పూర్తి చేయాలన్నారు. 2023 డిసెంబరు నాటికి ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,. వీటితో పాటుగా ప్రతి 104 సంచార వైద్యశాలల్లోను మందులను అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రులంటే అక్కడ వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీవుండదనే నమ్మకం ప్రజల్లో కలగాలన్నారు. ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత, నాణ్యతపై నివేదికలుండాలని అధికారులను సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఏయే ఆస్పత్రుల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయో వివరించే సమాచారాన్ని గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా జగన్ అన్నారు. విలేజీ క్లినిక్‌లో ప్రాథమికంగా అందుబాటులో ఉండే సేవలు, మందులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే సేవలు, అక్కడ కనీసంగా ఉండే ఇద్దరు డాక్టర్ల ద్వారా లభించే సేవలు, ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ, సామాజిక ఆరోగ్యకేంద్రాలు, ప్రాంతీయ వైద్యఆరోగ్యకేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు జీజీహెచ్‌లు, బోధనాస్పత్రుల్లో అక్కడ లభించే ఆధునీక, మెరుగైన వైద్యం గురించి తెలియచేయాలన్నారు. మన ఆస్పత్రుల్లో ఎటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయో ప్రతి గ్రామ సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో డిస్ప్లే ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ అమలు తీరును సీఎం జగన్ సమీక్షించారు. ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో లేకుండా తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులను ఆరా తీసారు. ఆరోగ్య ఆసరా కింద ఇప్పటి వరకు 836 ప్రొసీజర్లుకు ఆర్థికసాయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ఇప్పుడు రమారమీ ప్రొసీజర్లుకు సాయంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. చికిత్స అనంతరం రోగి డిశ్చార్జ్ అయ్యేసమయానికి ఆరోగ్య ఆసరా అందుతుందన్నారు.

నెట్ వర్కు ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలతో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి నట్లు ఈ సందర్భంగా అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. అన్ని ఆస్పత్రుల్లో సిసి కేమేరాలు తప్పని సరిగ్గా ఏర్పాటు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద రోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీకింద చికిత్స అందించే ఆస్పత్రులపై రోగికి అవగాహన కల్పించా లన్నారు. అంబులెన్స్‌ల నిర్వాహణ పూర్తి సమర్థవంతంగా ఉండాలన్నారు.



డంప్‌లో బయటపడ్డ పేలుడు పదార్థాలతో పోలీసులు

# సరిహద్దులో భారీగా మావోల డంప్

## పక్కా సమాచారంతో వెలికి తీసిన ఒడిశా పోలీసులు

**చింతూరు నవంబరు 22 ప్రభాతవార్త:** పోలీసు బలగాలు లక్ష్యంగా మందుపాతరలు పేల్చటంలో మావోయిస్టులది అందెవేసిన చెయ్యి. వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని డంప్‌ల రూపంలో మావోయిస్టులు పేలుడు పదార్థాలను భద్రపర్చుకుంటారు. వాటిలో ఎక్కడో ,ఎప్పుడో ఒకసారి ఒకటి అర బయటపడుతుంటాయి. అటువంటిదె ఒక భారీ డంప్‌ను ఒరిస్సాలోని మల్కన్‌గిరి జిల్లా పోలీసులు తాజాగా వెలికితీశారు.

ఒరిస్సాలోని మల్కన్‌గిరి జిల్లాలోని దండకారణ్య ప్రాంతం ఏపి, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆనుకోని ఉంటుంది. అయితె ఛత్తీస్ ఘడ్ సరిహద్దులను ఆనుకోని ఉన్న దండకారణ్యం లోని మథిలి పోలీసు స్టేషన్‌పరిధిలోని తులసి-కిమిటి అటవి ప్రాంతంలో గతకొంతకాలంగా డివియఫ్- యస్‌వోజి భద్రత బలగాలు తీవ్ర స్థాయిలో గాలింపు చేపడుతున్నారు. ఈ ప్రాంతంలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యకలాపాలు (డికెయస్‌జెడ్‌సి) ఉన్నట్టు పసిగట్టిన పోలీసులు మావోయిస్టుల కదలికలను అదుపుచేయటంతో పాటు ఏరియా డ్యామినేషన్‌లో భాగంగా గాలింపు చేపడుతున్నారు. దాంతో అదే ప్రాంతంలో మావో యిస్టులు పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు భద్రపర్చినట్టు పోలీసు బలగాలకు పక్కా సమాచారం ఉండటంతో తనిఖీలను ముమ్మరం చేశారు. అందులో భాగంగా దండకారణ్య ప్రాంతంలో మావోయిస్టులు దాచిన భారీడంప్‌ను పోలీసులు వెలికితీశారు. భద్రతబలగాలే లక్ష్యంగా మందు పాతరలు అమర్చ టానికి ముందస్తుగానే పేలుడు పదార్థాలు మావోలు భద్రపర్చినట్టు పోలీసులు పేర్కొన్నారు.

# విచారణ వాయిదా

≫ నష్టం వచ్చిందని సిఐడి తన వాదనలో విన్పించింది. మంత్రిమండలి నిర్ణయం ప్రకారం వెళ్లాలి, అలా జరగని పక్షంలో సవరించి ముందుకు వెళ్ళాలని సిఐడి న్యాయవాది వాదించారు. అలా కాకుండా మరో మార్గంలో వెళ్తే అవినీతి విస్తృతం అవుతుందని సిఐడి న్యాయవాదులు వాదించారు. ఎక్సైజ్ పాలసీని 5 నుంచి 10శాతానికి ఉద్దేశపూర్వకంగా మార్చారని సిఐడి స్పష్టం చేసింది. కొంత మందికే లబ్ధికలిగేలా మార్పులు చేసి లైసెన్స్ ఇచ్చారని సిఐడి తరపు న్యాయవాదులు వాదించారు. సిఐడి అభియోగాలపై ఆధారాలు లేవని వారు వాదించారు. రాజకీయ కక్షతోనే వరుసకేసులు నమోదు చేస్తున్నారంటూ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 17-ఏ నిబంధన చంద్రబాబుకు వర్తిస్తుందని పేర్కొన్నారు. అభియోగాలు నమోదు గవర్నర్ అనుమతి తీసుకోలేదన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని క్రిమినల్ కేసు ద్వారా విచారణ జరపకూడదని చంద్రబాబు తరపున్యాయవాదులు వాదించారు. ఉచితంగా ఇసుకను ఇచ్చారు. కాబట్టి ఖజానా నష్టం జరిగిందని అనడానికి వీల్లేదన్నారు. అది ప్రభుత్వం నిర్ణయం, సామాన్యులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో చేసిన నిర్ణయంగానే చూడాలని విన్నవించారు. ప్రభుత్వం విధానపరంగా తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టేందుకు ఏముంటుందని ప్రశ్నించారు. ఇసుకధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో పేదలకు ,భవన నిర్మాణ పనులకు అందుబాటులో ఉండేలా అప్పటి ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని ఈ విధానపరమైన నిర్ణయం తీసుకుందని కోర్టుకు తెలిపారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/11/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:214 | DAY - KUIL SERIES Dr No:214 |
| 1st Prize Rs.100000/- 221573 | 1st Prize Rs.100000/- 448192 |
| 2nd Prize Rs.7000/- 46988 | 2nd Prize Rs.7000/- 80341 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 35305 39972 49663 67771 74889 | 08670 17177 25830 30972 36939 |
| 76427 83614 84159 90220 91324 | 70332 78059 94422 97458 97978 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0955 1219 2366 2861 3394 4049 6903 | 2149 5143 5152 6375 6590 7849 8171 |
| 7072 8030 9229 | 8251 8509 9004 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0103 0998 1627 3983 4501 5173 6728 | 1355 3901 4461 5628 5805 5821 6476 |
| 7086 8802 9845 | 7508 8303 8514 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0193 2011 3482 4406 5638 7018 8533 | 0021 1471 2897 4709 5954 7271 8328 |
| 0214 2054 3538 4561 5817 7052 9026 | 0251 1519 2943 4876 5962 7274 8899 |
| 0657 2321 3580 4627 5870 7310 9283 | 0303 1649 2961 4902 5969 7407 8917 |
| 0725 2433 3686 4672 5910 7354 9287 | 0401 1733 2967 4974 6068 7503 9069 |
| 0745 2442 3823 4679 6017 7503 9312 | 0440 1792 3019 5035 6203 7509 9197 |
| 0761 2489 3903 4752 6058 7605 9575 | 0811 1845 3123 5122 6249 7557 9407 |
| 0777 2507 3913 4846 6132 7619 9695 | 0851 1861 3375 5136 6392 7572 9422 |
| 1008 2595 4048 4915 6171 7883 9723 | 0898 1921 3470 5339 6454 7592 9442 |
| 1012 2625 4092 4931 6183 7945 9729 | 0903 2041 3505 5361 6626 7614 9494 |
| 1286 2849 4110 5066 6295 7949 9906 | 0943 2049 3727 5368 6682 7895 9602 |
| 1695 2987 4114 5106 6322 8173 | 0967 2272 3827 5468 6796 7970 |
| 1718 3057 4148 5161 6347 8303 | 0987 2274 4118 5609 6859 8012 |
| 1755 3163 4212 5328 6431 8328 | 1015 2421 4263 5693 6930 8131 |
| 1955 3365 4216 5429 6644 8446 | 1094 2511 4267 5854 7164 8291 |
| 1999 3395 4310 5478 6850 8457 | 1399 2736 4281 5877 7215 8324 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/11/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:214 | DAY - DEAR SERIES Dr No:214 |
| 1st Prize Rs.100000/- 821285 | 1st Prize Rs.100000/- 567237 |
| 2nd Prize Rs.7000/- 29228 | 2nd Prize Rs.7000/- 38086 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06351 12462 26082 48674 56153 | 07554 10786 16441 29448 32222 |
| 62015 88186 90635 91781 93777 | 48898 67921 76981 89923 98426 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2563 4125 4969 5107 6789 7024 7180 | 0509 2096 2487 2595 3648 3803 4939 |
| 7248 7968 8544 | 5499 5893 9127 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0690 1735 1860 5157 7247 7542 8167 | 3868 3922 4581 4614 5239 5730 7795 |
| 8941 9514 9948 | 7887 8802 9707 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1647 2928 4085 5812 7202 8976 | 0000 2005 4135 5247 6212 8114 9139 |
| 0131 1772 3170 4119 5849 7214 8991 | 0101 2205 4200 5321 6276 8349 9315 |
| 0180 1845 3194 4520 5916 7348 9017 | 0265 2279 4203 5381 6311 8359 9333 |
| 0594 1982 3318 4645 5919 7462 9078 | 0690 2379 4240 5388 6323 8452 9384 |
| 1011 2172 3495 4686 6045 7527 9129 | 0876 2813 4366 5597 6346 8465 9619 |
| 1064 2272 3562 4719 6221 7547 9153 | 0921 2828 4436 5599 6618 8470 9624 |
| 1104 2307 3570 4941 6294 7588 9222 | 1088 2892 4509 5670 6818 8478 9725 |
| 1106 2341 3596 4970 6477 7706 9536 | 1236 3259 4535 5682 7363 8512 9738 |
| 1179 2357 3724 5143 6500 8050 9595 | 1312 3361 4583 5688 7700 8558 9797 |
| 1352 2390 3730 5204 6530 8136 9986 | 1393 3481 4675 5697 7720 8579 9995 |
| 1537 2583 3781 5223 6586 8396 | 1495 3693 4728 5944 7800 8658 |
| 1556 2632 3797 5347 6625 8472 | 1824 3732 4940 6033 7815 8746 |
| 1572 2650 3807 5558 7034 8538 | 1829 3747 4999 6095 7843 8840 |
| 1580 2736 3966 5561 7040 8550 | 1851 3948 5187 6194 7900 8899 |
| 1582 2784 3976 5637 7177 8885 | 1993 4050 5228 6199 8026 8945 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/11/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:214 | DAY - VAIRAM SERIES Dr No:73 |
| 1st Prize Rs.100000/- 378624 | 1st Prize Rs.50000/- 768748 |
| 2nd Prize Rs.7000/- 81739 | 2nd Prize Rs.7000/- 30430 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13285 22271 26978 44640 46664 | 16994 24242 32083 35632 46815 |
| 55628 70369 73820 75134 89715 | 48136 52178 67918 75400 86125 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0891 3275 3791 4941 5155 5366 5852 | 0100 1193 2639 3442 3929 5102 6087 |
| 6604 7766 9023 | 6863 8582 9460 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0305 1344 3004 4778 5534 5598 5947 | 0164 2252 2966 4239 4618 4959 5296 |
| 7365 8549 9241 | 5544 6897 9046 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1893 2982 4234 6306 7834 9365 | 0016 1050 2611 4580 6157 7576 8749 |
| 0058 2118 3012 4439 6319 7952 9421 | 0163 1074 2670 4795 6329 7733 8779 |
| 0220 2131 3026 4483 6325 8017 9472 | 0172 1115 2696 5180 6392 7734 9079 |
| 0320 2277 3028 4571 6408 8148 9515 | 0230 1207 2865 5194 6398 7783 9080 |
| 0324 2297 3032 4750 6442 8262 9561 | 0254 1297 3084 5197 6399 7802 9311 |
| 0553 2525 3090 4837 6536 8275 9627 | 0509 1314 3301 5236 6402 7871 9501 |
| 0620 2541 3195 5084 6606 8449 9815 | 0573 1325 3646 5442 6459 7876 9723 |
| 0792 2622 3473 5171 6619 8663 9844 | 0600 1369 3737 5472 6663 8053 9817 |
| 1363 2836 3603 5357 6658 8842 9851 | 0675 1914 3756 5475 6759 8150 9887 |
| 1466 2844 3766 5521 6709 8966 9975 | 0733 1935 3772 5670 7026 8183 9951 |
| 1484 2855 3933 5666 6795 9115 | 0741 1996 3778 5712 7049 8237 |
| 1512 2876 4102 5938 7232 9167 | 0837 2254 4122 5766 7308 8508 |
| 1526 2896 4142 6013 7281 9223 | 0848 2255 4235 5985 7464 8531 |
| 1655 2959 4159 6215 7542 9224 | 0859 2277 4359 5986 7506 8602 |
| 1842 2972 4187 6302 7548 9344 | 1009 2331 4408 6061 7561 8680 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/11/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:214 | DAY - MANI SERIES Dr No:73 |
| 1st Prize Rs.50000/- 172395 | 1st Prize Rs.50000/- 843512 |
| 2nd Prize Rs.7000/- 36149 | 2nd Prize Rs.7000/- 85219 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07112 08277 11633 22841 61958 | 13524 34608 40236 40642 46084 |
| 67314 67485 76525 95777 96017 | 51676 64154 69387 70123 72446 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0043 0509 1007 2098 2295 3808 4834 | 0282 1063 3291 3561 3911 5415 5764 |
| 4900 8244 8877 | 6047 7134 7881 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1451 2268 3043 3759 5914 7310 7814 | 0073 1264 1692 1909 3144 3445 4066 |
| 8555 8917 9489 | 4828 7119 8567 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0112 1510 3526 5473 6947 8125 9275 | 0110 0793 2554 4198 5545 6864 8351 |
| 0384 1531 3858 5627 7098 8231 9302 | 0221 0978 2571 4299 5564 7007 8971 |
| 0414 1651 3997 5664 7121 8284 9392 | 0381 1027 2799 4305 5665 7059 9062 |
| 0636 1664 4036 5758 7215 8285 9418 | 0388 1257 2858 4320 5760 7150 9263 |
| 0650 1792 4125 5873 7242 8340 9457 | 0399 1283 2915 4455 5807 7259 9268 |
| 0668 2150 4297 5916 7289 8393 9490 | 0421 1467 2959 4533 5960 7566 9339 |
| 0753 2384 4536 5996 7440 8411 9609 | 0453 1503 3111 4540 5980 7591 9575 |
| 0824 2432 4544 6098 7446 8514 9610 | 0483 1522 3293 4834 6271 7709 9652 |
| 0891 2640 4627 6131 7460 8533 9623 | 0518 1775 3435 4843 6285 7719 9716 |
| 0967 2861 4649 6316 7545 8591 9757 | 0625 1850 3650 4915 6478 7757 9935 |
| 1050 2866 4680 6446 7626 8751 | 0719 2064 3684 4986 6630 7930 |
| 1136 3177 4844 6594 7700 8889 | 0729 2076 3786 5015 6666 8017 |
| 1211 3275 4856 6605 7743 9005 | 0751 2132 4045 5098 6790 8107 |
| 1213 3290 5236 6637 7774 9175 | 0773 2198 4076 5247 6799 8162 |
| 1485 3520 5254 6810 8024 9202 | 0790 2456 4143 5393 6820 8219 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/11/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:214 | DAY - VISHNU SERIES Dr No:214 |
| 1st Prize Rs.50000/- 342432 | 1st Prize Rs.50000/- 658834 |
| 2nd Prize Rs.7000/- 83178 | 2nd Prize Rs.7000/- 43856 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01908 03327 06631 10713 20966 | 09503 25567 32538 35941 51441 |
| 41537 46951 48230 56545 97563 | 59504 75563 88949 92499 93981 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0551 0763 1898 3384 3979 4165 6328 | 0356 1485 4288 4488 4864 5944 5995 |
| 7754 7828 9890 | 8040 9047 9217 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0670 0938 1850 5100 5651 8664 8734 | 2549 3444 4083 4757 7184 7440 7981 |
| 8738 9100 9430 | 8215 8892 9486 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1551 3232 4478 5832 7312 8652 | 0064 1763 3529 4898 6166 7304 8881 |
| 0105 1568 3271 4717 5948 7644 8673 | 0135 1881 3545 4994 6349 7476 8931 |
| 0180 1664 3276 4786 6011 7720 9090 | 0386 1930 3661 5014 6377 7681 9026 |
| 0263 1709 3337 4922 6213 7768 9420 | 0508 1950 3864 5293 6505 7759 9120 |
| 0509 1725 3366 4924 6265 7797 9528 | 0518 1955 3893 5294 6535 7861 9283 |
| 0652 1792 3373 5065 6388 8079 9564 | 0559 2231 4021 5523 6548 7994 9458 |
| 0669 1868 3455 5090 6624 8098 9568 | 0753 2315 4146 5620 6583 8042 9644 |
| 0847 2088 3509 5220 6736 8216 9785 | 0974 2377 4249 5692 6775 8182 9663 |
| 1120 2289 3602 5269 6821 8231 9840 | 0989 2386 4265 5701 6861 8283 9832 |
| 1134 2488 3692 5302 6857 8432 9921 | 0992 2602 4354 5823 6872 8460 9961 |
| 1173 2508 3731 5365 6958 8438 | 1309 2806 4417 5826 6891 8568 |
| 1284 2513 3800 5428 7096 8475 | 1511 2872 4423 5895 7064 8586 |
| 1323 2539 4109 5498 7148 8512 | 1550 2934 4745 5922 7125 8740 |
| 1389 2784 4182 5581 7177 8539 | 1716 3311 4801 5992 7131 8768 |
| 1412 3114 4444 5693 7194 8603 | 1755 3366 4802 6125 7195 8795 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/11/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:214 | DAY - LION SERIES Dr No:73 |
| 1st Prize Rs.50000/- 258769 | 1st Prize Rs.50000/- 681427 |
| 2nd Prize Rs.7000/- 14181 | 2nd Prize Rs.7000/- 92143 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28586 32760 39674 48593 54894 | 24523 29476 35869 46589 57694 |
| 68305 74938 75563 84638 91478 | 64949 71355 83764 94637 95749 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0123 0748 1663 1827 1953 2466 6462 | 0182 0981 1855 1870 4759 5373 6323 |
| 7151 8347 8424 | 6802 9311 9894 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0496 1111 2988 3677 3897 4852 5315 | 0375 1429 2122 2845 4341 5627 7079 |
| 7249 9300 9621 | 8093 8307 9323 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0184 2348 2953 4315 5718 7341 9325 | 0262 1322 3094 4430 5883 7064 8112 |
| 0236 2367 3003 4385 5779 7550 9357 | 0318 1488 3140 4493 5985 7082 8313 |
| 0255 2372 3260 4507 5850 7730 9367 | 0482 1576 3150 4844 6063 7129 8488 |
| 0285 2417 3301 4652 5954 7845 9441 | 0559 1747 3289 4889 6081 7142 8528 |
| 0438 2468 3432 4653 6061 7871 9459 | 0576 1952 3596 4894 6135 7172 8632 |
| 0774 2486 3522 4663 6063 8101 9588 | 0581 1973 3615 4913 6166 7334 8853 |
| 1076 2602 3563 4692 6078 8117 9714 | 0587 1980 3640 4986 6277 7491 8866 |
| 1255 2636 3571 4843 6172 8126 9834 | 0838 2414 3994 5143 6614 7643 8999 |
| 1291 2660 3728 4864 6600 8256 9861 | 0840 2419 3996 5146 6659 7659 9313 |
| 1393 2673 3744 4895 6974 8280 9955 | 0962 2427 4005 5264 6698 7748 9811 |
| 1476 2798 3804 5220 7040 8335 | 1126 2472 4087 5304 6817 7807 |
| 1555 2833 3862 5270 7091 8726 | 1187 2617 4139 5351 6822 7908 |
| 2048 2869 4027 5358 7100 8798 | 1279 2771 4203 5367 6927 7975 |
| 2262 2871 4111 5399 7224 8841 | 1309 2810 4248 5420 6941 8012 |
| 2328 2936 4183 5613 7303 9174 | 1311 3063 4403 5655 6944 8056 |

# అడవులను పర్యాటక సందర్శనా క్షేత్రాలుగా మారుస్తాం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని జూ పార్క్‌లను మరింత అభివృద్ధి చేసేందుకవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. అడవులలోని సుందర ప్రాంతాలు, అంతర్గత జలాశయాలు, ఇతర ఆకర్షణీయక అంశాలను గమనించి అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమలకు కాలినడకన వెళ్ళే ప్రయాణికులకు చిరుతల నుంచి ఇబ్బంది లేకుండా పలు చర్యలు తీసుకున్నామన్నారు.

దేవాలయాల సందర్శకులను మరింతగా ఆకర్షించేలా తిరుపతి, వి శాఖ జూపార్క్‌లను తీర్చిదిద్దాలని కోరారు. దేశం లోని పలు జంవతు సందర్శన శాలల్లో అదనంగా ఉన్న జంతువులను తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ శాఖ అధికారులు ఇచి ్చన సమాచారాన్ని అనుసరించి మం త్రి పెద్దరెడ్డి అడవుల అభివృద్ధిపై పలు విషయాలు వెల్లడించారు. మన వద్ద ఎక్కువ సంఖ్యలో ఉన్న జంతువులను ఇతర జూలకు ఇచ్చి, వారి వద్ద ఉన్న జంతువులను మనం తెచ్చుకొనే విధానం ఉందని, దీనిపై అధికారులు కసరత్తు చేయాలని కోరారు. అలాగే జామ్‌నగర్ లోని ప్రైవేటు జూలో ఉన్న జంతువులను కూడ ఎక్స్ఛేంజ్, లేదా కొనుగోలు ద్వారా కూడ సమీకరించుకోవచ్చని సూచించారు. దీనిపై వన్యప్రాణి విభాగం అధికారులు డిపిఆర్‌లు సిద్ధం చేయాలని నిర్ధిష్ట సమయం లోగా వాటిని అమలు లోకి తీసుకురావాలని ఆదేశించారు.

తిరుపతిలో కపిలతీర్థం నుండి జూ పార్క్ వరకు మెమో ట్రైన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా జూ పార్క్‌కు సందర్శకుల సంఖ్య పెరిగేలా చేయచ్చన్నారు. వివిధ పరిశ్రమ నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా సహకారాన్ని పొందాలన్నారు. తిరుపతి జూ పార్క్‌లో వైట్ టైగర్ సఫారీపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో అటవీ శాఖ నర్సరీల ద్వారా మేలుజాతి మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.

తిరుపతి, రాజమండ్రి లోని రీసెర్చ్ సెంటర్ల ద్వారా అధిక ఫలసాయం, కలపను అందించే మేలు జాతి మొక్కలను అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి లోని బయోట్రిమ్ ద్వారా ఎర్రచందనంపై పరిశోధనలు చేసి, మేలు జాతి మొక్కలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రైతుల నుండి ఎర్రచందనంపై డిమాండ్ ఎక్కువగా ఉందని, ప్రైవేటు నర్సరీలు ఎక్కువ రేట్లకు మొక్కలను విక్రయిస్తున్నాయన్నారు. అటవీ శాఖ నర్సరీల ద్వారా అందుబాటు ధరలోనే ఎర్రచందనం మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వెదురు, జీడిమామిడి, నేరేడు, ఉసిరి, చింత, యూకలిప్టస్ వంటి మొక్కలను నర్సరీల ద్వారా అందిస్తున్నామని వీటిలో కూడ మరింత మేలైన జాతులను అభివృద్ధి చేయాలని సూచించారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కొత్తగా అవటీ అధికారుల శిక్షణకు అకాడమీని ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ అకాడమీ ద్వారా అటవీశాఖ ఉద్యోగులు, అధికారుల్లో వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చాల్సి ఉందని, అకాడమీకి అవసరమైన చేయూతనందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అంతరించి పోతున్న అరుదైన జీవ జంతుజాలాన్ని పరిరక్షించుకునేందుకు బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నగరవనాల్లో అరుదైన మొక్కల పెంపకం కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖతో సమన్వయం చేసుకుంటూ జీవవైవిధ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని బోర్డ్ అధికారులను ఆదేశించారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలకు విశాఖ శారదా పీఠాధిపతి

## గజల్ శ్రీనివాస్ వెల్లడి



బుధవారం స్వరూపానందస్వామిని ఆహ్వానిస్తున్న గజల్ శ్రీనివాస్, చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే ! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా 2024 జనవరి 5, 6, 7 తేదీల్లో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరగనున్నాయి. శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టా ్టభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 5 జనవరి 2024 ఉదయం 9గంటలకు జరిగే ప్రారంభోత్సవ సభకు దివ్యాశీస్సులు అందించేందుకు విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు చైతన్య రాజు తెలిపారు. వారిని విశాఖ శారదా పీఠంలో కలిసి ఆహ్వాని స్తున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 23-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
ఏకాదశి రా.9.02, ఉత్తరాభాద్ర
సా.5.16, వ.తె.4.38-6.09,
దు.ఉ.10.01-10.46, 2) మ.2.31-3.16
శుభసమయం ఉ.5.00-5.50 అనురాధకార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బ్యాంకింగ్ వ్యవహారాలు అనుకూలిస్తాయి. చిరకాల పరిచితుల సలహాలను అమలు చేస్తారు.

**వృషభం :** వివాదాస్పద అంశాలు ప్రతికూలం కాకుండా జాగ్రత్త వహిస్తారు. కార్యదక్షతను కనబరుస్తారు.

**మిథునం :** మొండి వైఖరిని కనబరుస్తారు. మూలకు పడిన పనులు కొంతవరకు పూర్తవుతాయి.

**కర్కాటకం :** ఊహాలోకాలకు తెరదించి వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు.

**సింహం :** కుటుంబంలో ఒకరికి నూతన ఆదాయ మార్గం లభిస్తుంది. గోప్యంగా వ్యవహరిస్తారు.

**కన్య :** ప్రయోజనాలను పదిల పరచుకోవడానికి గాను ఒదిగి ఉంటారు. ధనలాభ సూచన.

**తుల :** స్థాయికి మించి వ్యాపార వ్యవహారాలను నేర్పుగా సర్దుబాటు చేస్తారు. వాహన యోగ సూచన.

**వృశ్చికం :** కాలహరణం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. మీలోని కొత్త కోణం వెలుగు చూస్తుంది.

**ధనుస్సు :** నమ్మకమే పునాదిగా ఆత్మ విశ్వాసంతో శ్రమించి మంచి ఫలితాలను సాదిస్తారు.

**మకరం :** సంతకాల విషయంలో జాగ్రత్తలు అవసరం. మంచి అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** సొంత విషయాలలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్టవేస్తారు. ధనలాభం.

**మీనం :** నూతనోత్సాహాన్ని కలిగి ఉంటారు. ఇతరులు చెప్పేది ఓర్పుగా వింటారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాఖలో స్కూల్ ఆటో ప్రమాదాలు



బడికి వెళ్తుండగా ఘోరం
ఆటోను ఢీ కొట్టిన లారీ
ఎనిమిది మందికి గాయాలు,
ఒకరి పరిస్థితి విషమం
మధురవాడ-నగరంపాలెం
రోడ్డులో బోల్తా పడిన స్కూల్
ఆటో, డ్రైవర్తో పాటు ఏడుగురు
విద్యార్థులకు స్వల్ప గాయాలు
బడి ఆటో ప్రమాదాలపై దర్యాప్తు
చేస్తున్న పోలీసులు

**విశాఖ క్రైం- ప్రభాతవార్త** ఉదయం దాదాపు రోడ్లన్నీ బడులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సంబంధించిన ఆటోలు, బస్సుల రాకపోకలతో హడావిడిగిగా ఉన్నాయి. సరిగ్గా ఉదయం 7.25 ని. సమయంలో ఓ స్కూల్ ఆటోను లారీ ఢీకొట్టింది. దీంతో స్కూల్ ఆటో పల్టీలు కొట్టింది. ఆటోలో ఉన్న విద్యార్థులు రోడ్డుపై పడిపోయారు. ఆటో నుజ్జు నుజ్జు అయిపోయింది. ప్రమాదం దృశ్యాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయి. పిల్లలు బోరున ఏడుస్తూ రక్తం కారుతున్న గాయాలతో రోడ్డుపై పడి ఉండడం చూసిన వారి హృదయాలు చలించి పోయాయి. ఈ ఘటన విశాఖ నగరంలో సంగం శరత్ థియేటర్ సమీపంలో జరి గింది. వివరా ల్లోకి వెళ్తే విశాఖలోని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సంగం శరత్ థియేటర్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బేతని స్కూల్ విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా ఓ లారీ వచ్చి స్కూల్ ఆటోను ఢీకొనడంతో



ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు రక్త స్రావం కావడంతో స్థానికులు హుటాహుటిన పిల్లలను స్థానిక సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారవ్వగా స్థానికులు క్లీనర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ప్రమాదంలో విద్యార్థులు హాసిని ప్రియా, గాయత్రీ వాణీ జయ రమ్య,, భవేష్, లక్ష్య, చార్విక్, కుశాల్ కేజీ, కేయూష్ తీవ్రంగా గాయపడ్డారు. కాగా వీరిలో పదో తరగతి విద్యార్థిని హాసిని పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పరుగుపరుగున ఆసుపత్రికి చేరుకున్నారు. రక్తపు గాయాలతో పడి ఉన్న తమ చిన్నారులను చూసుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆటో డ్రైవర్ తప్పిదం వలనే ప్రమాదం జరిగిందనేది స్పష్టంగా సీసీ టీవీ ఫుటేజ్‌లో కనిపించిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. రెడ్ సిగ్నల్ పడినప్పటికీ హైస్పీడ్‌లో లారీ దూసుకువచ్చి ఆటోను ఢీకొన్నట్లు పేర్కొంటున్నారు. హెవీ వెహికల్స్‌కి నిషేధం ఉన్న టైమ్‌లో సిటీలోకి లారీ రావడం చర్చనీయాంశంగా మారింది.

**మధురవాడలో మరో స్కూల్ ఆటో బోల్తా**

విశాఖ నగరంలో పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్ ఆటో ప్రమాదం జరిగింది. మధురవాడ, నగరంపాలెం రోడ్డు పై వెళ్తున్న స్కూల్ ఆటోకి పంది అడ్డురావడంతో డ్రైవర్ అదుపు చేసుకోలేకపోయాడు. దీంతో ఒక్కసారి ఆటో బోల్తా పడింది. ఈ మేరకు ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు విద్యార్థులతో పాటుగా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.
వెంటనే స్థానికులు అప్రమత్తమై పిల్లలను చికిత్స నిమిత్తం గాయత్రీ ఆసుపత్రికి తరలించారు.



## బాబు బెయిల్ రద్దు చేయాలని పురందేశ్వరి లేఖ రాయొచ్చుగా

### బాబుకే లేదు ష్యూరిటీ మరి ప్రజల భవిష్యత్తుకు ఆయనెలా గ్యారెంటీ ?

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి** ఎవరికీ బెయిల్ వచ్చినా పురంధేశ్వరి సంతోషిస్తారని, కొందరికీ మాత్రమే బెయిల్ రద్దు చేయాలని కోరుకుంటారని, లేఖలు రాస్తుంటారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. దోచుకున్న దాంట్లో తనకు వాటా ఇచ్చే చంద్రబాబుకు బెయిల్ వచ్చిందన్న ఆనందంలో పురంధేశ్వరి తేలిపోతున్నారన్నారు. అలాంటిది ఏమీ లేదంటే చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయగలరా అని పురంధేశ్వరిని ప్రశ్నించారు. చంద్రబాబు బెయిల్‌కే ష్యూరిటీ లేదని మరి ఆయన ప్రజల భవిష్యత్తుకు ఎలా గ్యారెంటీ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. బాబు వస్తే ఇంటింటికీ లక్షలు వచ్చి పడతాయని పచ్చ వర్గం ప్రజలకు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, మరి 14 ఏళ్ల సీఎంగా ఉండి ఆయన ప్రజలకు చేసిందేంటని ప్రశ్నించారు. ప్రజల చెందాల్సిన దాన్ని తాను దోచుకున్నాడో తన వాళ్లకు దోచిపెట్టాడో చెప్పాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ ఉంటుందని అన్నారు. ఓఎన్‌జీసీ పైప్ లైనుతో నష్టపోతున్న మత్స్యకారులకు ఇప్పటికే మూడు విడతల్లో 323.72 కోట్ల ఇచ్చారని నాలగవ విడతగా 161.86 కోట్ల ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఆపద వేళ ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, విశాఖ హార్బర్ ఘటనలో ప్రభుత్వం స్పందించిన తీరే ఇందుకు నిదర్శమన్నారు. ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల్లో గుండె చికిత్సకు సంబంధించి అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో గుండె చికిత్స కొరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు. కాకినాడ, కర్నూలు జీజీహెచ్‌లలో క్యాథ్ ల్యాబ్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ఒక్కో ఆసుపత్రిలో ఆరు కోట్లతో అత్యాధునిక యూనిట్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా సీఎం జగన్ ప్రభుత్వం ఆసుపత్రుల్లో వైద్య సేవలు అభివృద్ధి చేస్తున్నారని విజయసాయి రెడ్డి తెలిపారు.

## నేటి నుండి శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరంలో గురువారం నుండి నిరంతరాయంగా శ్రీనివాస దివ్యానుగ్రహహోమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. నేటి ఉదయం 9గంటలకు ఈ హోమం ప్రారంభించి,ప్రతిరోజూ సామాన్యభక్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో50 టిక్కెట్లు, ఆన్‌లైన్‌లో 50 టిక్కెట్లు ఇస్తున్నామని, శాశ్వత భవనం నిర్మించిన తరువాత స్లాట్‌ల విధానంలో టిక్కెట్లసంఖ్య పెంచుతామని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు ఈ హోమకార్యక్రమాలు నిర్వహిస్తారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో 60 పోస్టులు భర్తీచేసేందుకు టిటిడి ధర్మకర్తలమండలినిర్ణయం తీసుకుందన్నారు. ఈనెల 26వతేదీ ప్రధాని నరేంద్రమోదీ తిరుమలకు వస్తున్నారని తెలిపారు.ఈ అంశాలపై బుధవారం సాయంత్రం తిరుపతి పద్మావతివిశ్రాంతి భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. చాలా సంవత్సరాల తరువాత టిటిడిలో ఇంజనీరింగ్ విభాగంలో సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ల 60 పోస్టులు శాశ్వత



ప్రాతిపదికన నియమించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. పారదర్శకంగా పోస్టుల భర్తీ జరుగుతుందని, ఎలాంటి సిఫార్సులకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఛైర్మన్‌కు, బోర్డు సభ్యులకు, అధికారులకు ఎలాంటి ప్రమేయం ఉండదన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని అభ్యర్థులను కోరారు. చెన్నై ఐఐటి ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా మెరిట్ ప్రాతిపదికన ఈ నియామకాలు జరుగుతాయని వివరించారు. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వబోతున్న ఉద్యోగ నియామకాల ప్రక్రియ కూడా ఇదే తరహాలో పూర్తి పారదర్శకంగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. టిటిడిలోఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను కూడా భర్తీ చేస్తామన్నారు.
తిరుపతి అలిపిరిలో దేవదేవుని పాదాలచెంత నిర్వహించతలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం నిరంతరాయంగా ప్రతిరోజూ ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం వేదపండితుల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ హోమంలో పాల్గొనేందుకు భక్తులు వెయ్యిరూపాయలు టిక్కెట్ కొనుగోలుచేసి ఇద్దరు పాల్గొనవచ్చన్నారు. పెళ్ళిరోజు, పుట్టినరోజు ,ఇతర విశేషాల రోజుల సందర్భంగా భక్తులు ఎవరైనా ఇక్కడకువచ్చి హోమం చేసుకోవచ్చని ఛైర్మన్ భూమన తెలిపారు.



## మధ్యాహ్న భోజనంలో బల్లి అస్వస్థతకు గురైన చిన్నారులు

**మదనపల్లెక్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థులకు తయారు చేసిన మధ్యాహ్న భోజనంలో బల్లి పడి విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు. సుమారు 50 మంది విద్యార్థులు ఒకేసారి అస్వస్థతకు గురికావటంతో గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులను ప్రైవేటు వాహనాల్లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన మదనపల్లె రూరల్ మండలం టేకులపాళెం పాఠశాలలో బుధవారం జరిగింది. వివరాలిలా వున్నాయి. టేకులపాళెం ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్నాం భోజనం నిమిత్తం ఫ్రైడ్‌రైస్, ఎగ్‌కర్రీ తయారు చేశారు. భోజన విరామంలో పిల్లలకు భోజనం వడ్డిస్తుండగా సడన్‌గా బల్లి వున్నట్లు పిల్లలు గుర్తించి గట్టిగా కేకలు వేయటంతో మిగిలిన విద్యార్థులు తింటున్న అన్నంను కిందపడేశారు. కొందరూ పిల్లలు వాంతులు వస్తున్నట్లు చేప్పటంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 50 మంది విద్యార్థులను ప్రైవేటు వాహనాల్లో జిల్లా ఆస్పత్రికి తరలించారు.

వైద్యులు చిన్నారులకు వైద్యచికిత్సలు చేశారు. ఎవరికి ఎటువంటి ప్రమాదంలేదని వైద్యులు సూచించారు. చిన్నారులను ఆస్పత్రికి తీసుకొచ్చిన వెంటనే చికిత్సలు చేయకుండా ఆలస్యం చేయటంపై తల్లిదండ్రులు కొంత సేపు వైద్యులతో వాగ్వివాదం చేశారు. భోజనంతో బల్లిపడిన విషయం తెలుసుకున్న ఎంఈఓ రాజగోపాల్ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని ఆరా తీశారు. విద్యార్థులకు ఎవరరికి ఎటువంటి ప్రమాదం లేదని తెలియటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చిన్నారులకు వైద్యం చేయించి ఇళ్లకు పంపించారు. భోజనంలో బల్లి పడి చిన్నారులు ఆస్వస్థతకు గురి అయిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆర్డీవో మురళీలు పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం వద్దన్నారు. ఎవరైన తప్పుచేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## సీమలో రైల్వే కారిడార్ పనులు

### పలు రైళ్ల రద్దు - కొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 22 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, డివిజన్‌లో జరుగుతున్న రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 27 నుంచి డిసెంబర్ 03 వరకు వారం రోజులపాటు రైళ్లను రద్దు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తుండటంతో రైళ్ల రాకపోకలు నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. తిరుపతి-కాట్పాడి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07659/07582 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, కాట్పాడి-జోలార్‌పేట-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఆర్కోణం-కడప-ఆర్కోణంల మధ్య తిరిగే నెంబర్ 06401/02ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి డిసెంబర్ 03 వరకు రద్దు.విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కాట్పాడి- తిరుపతి- కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేసామన్నారు. పూణే-కన్యాకుమారి-పూణేల మధ్య తిరిగే నెంబర్ 16381/82 జయంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ధర్మవరంల మీదుగా మళ్లించారు.

## విశాఖ ఘటన షాక్‌కు గురిచేసింది: లోకేష్

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో జరిగిన పిల్లల ఆటో ప్రమాదం తనను షాక్‌కు గురిచేసిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. తన గుండెలను పిండేసిందన్నారు. పసిబిడ్డలకు ఏమీ కాకూడదని, తిరిగి ఆడుతూ పాడుతూ స్కూలుకు వెళ్లే రోజు రావాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని, ధైర్యంగా ఉండాలని తల్లిదండ్రులను కోరుతున్నానన్నారు.

## తిరుమల సమాచారం

### బధిర పాఠశాల విద్యార్థికి మెరుగైన వైద్యం

### జెఇఒ సదాభార్గవి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి అలిపిరిలో ఉన్న ఎస్వీ బధిర పాఠశాల వసతిగృహంలో మంగళ వారం రాత్రి స్టోర్‌గది లోని టర్పం టయిన్ ఆయిల్ నోట్లో పోసుకుని ఊదుతూ నిప్పంటించే ప్రయత్నంలో తీవ్రంగా మంటల్లో గాయపడిన బి.చంద్ర విద్యార్థికి మెరుగైన వైద్యంఅందిస్తామని టిటిడి జెఇఓ సదాభార్గవి తెలిపారు. మంటలు పెరగడంతో విద్యార్థి అరుపులు విని తోటి విద్యార్థులు, వార్డెన్ ,విజిలెన్స్ సిబ్బంది గమనించి రుయా ఆస్పత్రికి తరలించారన్నారు. అతని తల్లిదండ్రులకు సమాచారం అందించి తదుపరి వైద్యం కోసం తమిళనాడు సిఎంసి ఆస్పత్రికి తరలించామన్నారు. పాఠశాలలో పెయింటింగ్స్ పనులు జజరుగుతున్న నేపథ్యంలో స్టోర్‌లో టర్పటంయిన్ ఆయిల్ ఉందన్నారు. అంతేగానీ దీనిపై ఆపోహలు, ఆరోపణలు తావులేదన్నారు.



### దైవనామస్మరణతోనే ప్రజలకు శుభాలు

#### మంత్రాలయం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థస్వామి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రజలు నిరంతరం భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని, అన్నీ శుభాలు కలుగుతాయని మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం శిష్యబృందంతో కలసి తిరుమలకు వచ్చిన సుబుదేంద్రతీర్థస్వామికి ఆలయం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు,పేష్కార్ శ్రీహరి, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు.ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.
టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### పునర్నిర్మించిన పార్వేటమండపం కొత్తప్రపంచాన్ని చూసిన భావన

#### -సుబుదేంద్రతీర్థస్వామి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై రాజులకాలంనాటి పార్వేటమండపం జీర్ణోద్దారణచేసి పునర్నించిన తరువాత చూస్తుంటే కొత్తప్రపంచాన్ని చూసిన భావన కలిగిందని మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి కితాబిచ్చారు. అన్నమయ్య కాలంలో నిర్మించిన పార్వేట మండపాన్ని జీర్ణోద్ధారణ చేయడంపై విమర్శలు రావడంతో స్వయంగా పరిశీలించాలని భావించానన్నారు. జీర్ణోద్ధారణ చేసిన మండపంపై విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. టిటిడిలో జరిగే అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం మంచి పద్ధతికాదన్నారు. జీర్ణోద్ధారణ అద్భుతంగా చేసిన పాలకమండలిని,ఇఒ ధర్మారెడ్డిని అభినందిస్తున్నానన్నారు. మంత్రాలయంలో కూడా 400 సంవత్సరాల క్రితం నిర్మించిన మండపాలను కూడా పునరుద్దరణ చేశామన్నారు. బుధవారం మధ్యాహ్నాం తిరుమలకు వచ్చిన సుబుదేంద్రతీర్థస్వామి ఇఒ ధర్మారెడ్డితో కలసి పార్వేటమండపం సందర్శించారు.

### రేపు కైశికద్వాదశి ఆస్థానం

#### - ఆర్జితసేవలు ఏకాంతం

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసంలో వచ్చే కైశికద్వాదశి ఆస్థానానికి ఎంతో విశిష్టత ఉంది. శుక్రవారం వేకువజామున సూర్యోదయానికి ముందు 4.45గంటల నుండి 5.45గంటల లోపు తిరుమాఢవీధులలో ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవిభూదేవిసమేతంగా ఊరేగిస్తారు. ఆలయం లోపల ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు కైశికద్వాదశి ఆస్థానాన్ని పురాణపారాయణం ద్వారా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శుక్రవారం వేకువజామున నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. శ్రీమహావిష్ణువును మేల్కొలిపే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహారిస్తారు.



అలాగే 24వతేదీ శుక్రవారం చక్రతీర్థముక్కోటి వేడుకలు జరుగుతాయి.

## గుంతకల్లు-బేతంచెర్ల మధ్య పూర్తైన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం - రైళ్ల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్



డోన్-మల్కాపురంల మధ్య ప్రారంభమైన డబ్లింగ్, విద్యుదీకరణ రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 22 ప్రభాత వార్త:** రాష్ట్రంలోని పల్నాడు - రాయల సీమ ప్రాంతాలను కలిపే దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో చేపట్టిన డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనుల్లో భాగంగా రైల్వే శాఖ తాజాగా మల్కా పురం-డోన్‌ల మధ్య 11.2 కిలోమీటర్ల ఎగువ రైలు మార్గాన్ని రెండు పూర్తి చేయడంతో మంగళవారం రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సెనా బృందం విస్తృతంగా తనిఖీలు నిర్వహించి రైళ్ల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిం ది. దీంతో నల్లప్పాడు-జగ్గంబోట్ల కృష్ణాపురం (జెబికె)ల మధ్య 174 కిలోమీటర్ల మేర డబ్లింగ్, విద్యుదీకరణ ప్రయాణికుల సేవలకు అందుబాటులోకి వచ్చింది.

## జాతీయస్థాయి క్రీడల్లో ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రతిభ



విజేతలైన క్రీడాకారులతో విసి మనోజ్‌కుమార్

**మంగళగిరి,నవంబర్ 22,ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ సిల్వర్ జూబ్లి వేడుకల సందర్భంగా ఈనెల 18నుంచి 20వ తేది వరకు జరిగిన నేషనల్ లెవల్ ఇంటర ఇంజనీరింగ్ కళాశాలల క్రీడా పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం విద్యార్థులు విశేషమైన క్రీడా పటిమను చాటి బహుమతులు గెల్చుకున్నారు.విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.రోప్ స్కిప్పింగ్ సింగిల్స్ బౌన్స్ పోటీల్లో ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ విద్యార్థి పి.విష్ణువర్ధన్‌రెడ్డి మొదటి బహుమతిని గెల్చుకున్నాడు.అదేవిధంగా రోప్ స్కిప్పింగ్ స్పీడ్ స్ప్రింట్‌లో ఇతను థర్డ్ ప్లేస్‌ను దక్కించుకున్నారు.స్పీడ్ స్ప్రింట్ రిలే,డబుల్ డచ్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్లు రన్నర్స్‌గా నిలిచాయి.టెన్నిస్ సింగిల్స్ వి.ప్రీతమ్ అద్భుతంగా ఆడి ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాడు. మహిళల వాలీబాల్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం జట్టు గుడ్లవల్లేరు జట్టుతో తలపడి రన్నర్స్‌గా నిలిచింది. మహిళల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్టుకు రెండో స్థానం లభించింది.వాలీబాల్ జట్టుకు భవిష్య, బాస్కెట్‌బాల్ జట్టుకు రూపాలి కెప్టెన్లుగా వ్యవహరించారు. సోమవారం సాయంత్రం జరిగిన క్రీడల ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు విజేతలకు ట్రోఫీలను,పతకాలను,నగదు పారితోషికాలను అందజేశారు.ఈ సందర్భంగా విశేషమైన క్రీడాప్రతిభను చాటి విజేతలుగా నిలిచిన యూనివర్సిటీ విద్యార్థులను వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా,స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మితాకుమారి,అబ్దుల్ మొహిమిన్,కోచ్ వంశీలు అభినందించారు .క్రీడా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విసి మనోజ్ విద్యార్థులకు సూచించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 19/2023-24, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు** తేది: 18.11.2023
పనిపేరు: విజయనగరము జిల్లాలో తెర్లాం మండలంలో తెర్లాం, వంతరం మరియు ఇతర ఆవాస గ్రామాలు సమగ్ర రక్షిత పథకం యొక్క ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ కొరకు అంచనా విలువ : రూ.41.79 లక్షలు. టెండరు డాక్యుమెంట్ లభించు తేది: 27.11.2023 ఉ.11గం.ల నుండి 04.12.2023 మ.3గం. వరకు. వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9100120737.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, విజయనగరం.
DIPR.No. 11729/CL/Advt/1/1/2022-23 తేది: 22.11.2023

వార్త

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకుడు మంచివాడైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.

- చాణక్యుడు

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మనుషులకే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయ త్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రాను రాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివ రకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅదీ అనే తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రాను రాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పి స్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగ మంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోతున్నా రు. ఒకరకంగా చెప్పాలంటే అవి నీతికి కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయి లో కల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నా యి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధిం చేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణ మిస్తున్నదనే సంకేతాలు వెలు వడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయిం ది. విచ్చలవిడిగా సాగుతున్న పాల కల్తీ ప్రజారోగ్యానికి సవాలుగా పరిణ మిస్తున్నది. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కూడా కల్పించుకోవాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లోఅరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడిం చింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో దేశ ఉన్నత న్యాయస్థానం కల్పిం చుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పమంటూ నిగ్గుతీసి అడిగింది. ఈ దురాగతాలను నిలువరించడంలో విఫల మవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నా యి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో పెరగడం లేదు కదా తగ్గుతున్నాయి. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యా ప్తంగా దాదాపు ముప్పైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. రాబోయే వేసవిలో పరిస్థితి మరింత పెరగవచ్చునని అంచనాలు వెలువడుతు న్నాయి. వినియోగం,ఉత్పత్తుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు కల్తీ పాలను ప్రవేశపెడుతున్నారు. హోట ళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్‌పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడిం ది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రా ల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీ బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక వ్యాపారిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నా గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ, ఏనీళ్లు అంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ రసా యనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథ కాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీ ఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలిచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసర మైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటు కాక అధికశాతం మందిరైతులు పాడిపశువులను అమ్ముకున్నా రు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు,నగరాల నుండే గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితు లు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాల బాటలో మూసివేతకు దగ్గరకు చేరుకు న్నాయి.రాజకీయ జోక్యం పెరగడం కూడా ఈ డయిరీల పరిస్థితి దిగజారిపోతు న్నది. తెలుగు రాష్ట్రాల్లో వేళ్లమీద లెక్కపెట్టగలిగిన కొన్ని డయిరీలు తప్ప మిగిలిన డయి రీలు నష్టాల ఊబిలో దిగజారిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవస రాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితేనే కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడుతుందని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గమని ఆనాడు ఆయన పిలుపునిచ్చారు. పాలకులు ఇప్పటికైనా పాల ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి న అవసరం ఉంది. పథకాలు చేపట్టడం,సబ్సిడీలు ఇవ్వడంతోనే సరిపోదు. పాడి రైతులకు కావాల్సి న మౌలిక వసతులు కల్పించాల్సి న అవసరం ఉంది. ముఖ్యంగా దాణా, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గిట్టుబాటుకాక రైతులు పాడిపరిశ్రమకు మంగళంపాడుతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో, పథకాలతో ప్రోత్సా హాకాలు ఇస్తూ పాడిరైతులకు చేయూతనివ్వాల్సి న తరుణమిది.

కాగితం నాణ్యమైనది అయ్యే కొద్దీ మరక మరింత స్పష్టంగా కన్పిస్తుంది.



ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది.వానలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాకు 6,730 రూపాయలుగా ఉంది.పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటుకావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50శాతం కలిపిమద్దతు ధరను నిర్ణయిం చాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కలోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచి అన్నదాతలను ఆదుకోవాలి.

-కూరపాటి శ్రవణ, హైదరాబాద్

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి.కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతం లో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళ తున్నారు.ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగు తుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపుపెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం.

-ఎన్.రామకృష్ణ, జగిత్యాలజిల్లా

### మన ఊరు-మన బడి

తెలంగాణలో రెండో విడత 'మన ఊరు మన బడి' కార్య క్రమంకింద మరిన్ని పాఠశాలలను గుర్తించవలసిన అవస రం, అవశ్యకత చాలా ఉంది. చాలా పాఠశాలలకు మౌలిక వసతుల రూపకల్పన జరగవలసిన అవసరం ఉంది. మన ఊరు, మన బడి కార్యక్రమం కింద పాఠశాలలు గుర్తిస్తే అదనపుగదులు, ప్రహారిగోడలు,ఇతర సౌకర్యాలు సమకూ రుతాయి. సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం రెండోవిడత మన ఊరు, మన బడి కింద పాఠశాలలను గుర్తించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయో గించే ఫార్మాల్డిహైడ్‌ను అందులోవాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకునిదర్శనం.యాదాద్రిజిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగు చూశాయి. ఈ జిల్లాలోని పల్లెల నుంచి పట్నా నికి అత్యధిక పాలసరఫరా జరుగుతుంది.ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం,ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాల సేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండుసార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తని ఖీ నిర్వహించాలి. ప్రజలు నేరుగా పాడి రైతుల నుంచి పాలు సమకూర్చుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి.

-టి.గణేష్, యాదాద్రిజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేక ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మం త్రాలయం,బ్రహ్మంగారి మఠం,యాగంటి, మహానంది, కాళ హస్తి, ద్వారకాతిరుమల, అన్నవరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి. ఒక్కొక్కసారి యాత్రలకు వచ్చిన యాత్రికులు అస్వస్థతకు గురవుతుంటారు. వారికి వైద్యం అవసరం.

-ఎస్. రవి, సూర్యాపేటజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పని చేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచా లనే సంకల్పంతో, వారి సమస్యలను అర్థం చేసుకున్న మాతృభాషాభిమాని,ముఖ్యమంత్రిచంద్రశేఖర రావు 2018 ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషా పండితులకు సంతోషాన్ని ఇచ్చింది. అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది. జీవో 2,3లను కూడా జారీ చేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీ విరమణ చేస్తున్న భాషా పండితుల కలను సాకారం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

-వై. చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఉద్యమ నేలపై ఎగిరే జెండా ఎవరిది?

**తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ నువ్వానేనా అనే విధంగా మారిపోయిన తరు ణంలో ఎంఐఎం బిజెపిలు గెలుచుకునే సీట్లు కీలకం కాబోతున్నా యనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. మోసపోతే గోస పడతారని బిఆర్‌ఎస్ ప్రచారం చేస్తుంటే మార్పు రావాలి. కాంగ్రెస్ రావాలని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది. కానీ గెలుపు ఎవరిది అనేది డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపులోనే తేలుతుంది. మెరుగైన మార్పు ప్రజాస్వామ్యవ్యవస్థల సహజ లక్షణం. తెలంగాణ కూడా పాలనలో గుణాత్మకమైన మార్పుని కోరుకుంటుంది.కాబట్టి ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఎవరినైనా ఏ పార్టీనైనా ప్రజలే గెలిపిస్తారు. ప్రజలే ఓడిస్తారు. అదే ప్రజాస్వామ్య వ్యవస్థల బలం గొప్పతనం.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ లాంటి ఉద్యమ నేలపై తమ జెండా మరొక సారి ఎగరాలని అధికార బిఆర్‌ఎస్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్ర శాసన ఎన్నికలలో గెలిచి దేశవ్యాప్తంగా తన ప్రభావాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్ తెలంగాణలో గెలిచి దక్షి ణాదిలో విస్తరించడం ద్వారా మరింత బలపడాలని బిజెపిలు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను వేదికగా చేసుకొని గెలుపు కోసం రాజకీయ వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. తెలం గాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడోసారి జరు గుతున్న ఎన్నికలలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరుగుతున్నా ప్రధాన పోటీ మాత్రం అధికార బిఆర్‌ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్యనే ఉన్నట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం అవుతున్న నేపథ్యంలో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన పాలక బిఆర్‌ఎస్ పార్టీకి అభివృద్ధి సంక్షేమం ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిలకి ప్రభుత్వ వైఫ ల్యాలు ప్రధాన ఎన్నికల అస్త్రాలుగా కనిపిస్తున్నాయి. తెలంగాణ తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలలో ఎవరికి ఓటరు వీరగంధం దిద్దబో తున్నారనే చర్చలు విశ్లేషణలు జరుగుతున్నాయి. దశాబ్దకాలంగా మా పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశం లోనే అగ్రగామిగా నిలబడింది. కాబట్టి తెలంగాణలో పాలన ఇదే విధంగా కొనసాగాలంటే మాకు మరొక అవకాశం ఇవ్వాలని బిఆర్‌ఎస్ పార్టీ ప్రజలను కోరుతుంది. సాధించింది ఎంతో ఉంది. సాధించాల్సింది ఇంకా ఉంది. అప్పుడెట్లుండే తెలంగాణ ఇప్పుడు ఎట్లా అయింది. తెలంగాణ లాంటి నినాదాలతో ఓటర్లను ప్రస న్నం చేసుకుని మళ్లీ అధికారంలోకి రావడానికి బిఆర్‌ఎస్ ప్రయత్ని స్తుంది. రైతుబంధు, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, 24 గంటల కరెంటు, నీళ్ల లాంటి వాటితోపాటు కొత్తగా మేనిఫెస్టోలో ప్రకటిం చిన కెసిఆర్ బీమా అన్నపూర్ణ, సౌభాగ్యలక్ష్మి, గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు లాంటి హామీలు మరోకసారి గెలిపించి పెడతాయని బిఆర్‌ఎస్ విశ్వసిస్తుంది. బిఆర్‌ఎస్ సంస్థాగతంగా బలంగా ఉండ టం అధికారంలో ఉండటం గతంలో రెండుసార్లు జరిగిన ఎన్ని కలలో 53 నియోజకవర్గాల్లో రెండుసార్లు గెలుపొందడటం, ఉత్తర తెలంగాణలో పార్టీ బలంగా ఉండటం, పార్టీ తరపున బలమైన అభ్యర్థులు పోటీ పడటం లాంటి అంశాలు బిఆర్‌ఎస్‌కి కలిసి వచ్చేవే. కానీ పది సంవత్సరాలుగా అధికారంలో ఉండటం వలన ప్రభుత్వంపై ప్రజలలో ఏర్పడే ప్రభుత్వ ప్రజావ్యతిరేకత స్థాని కంగా ఎమ్మెల్యేలపై ఏర్పడిన ప్రజావ్యతిరేకత ప్రభుత్వ పథకాలలో ముఖ్యంగా దళితబంధు, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి పేపర్ లీకేజీ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వైఫల్యం వలన యువతలో ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకత బిఆర్‌ఎస్ పార్టీ మెజార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సీట్లలో గెలవలేక పోవచ్చు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో రెండు పర్యాయాలు గెలుపు ముంగిట చతికిలబడి భంగపాటుకు గురైన కాంగ్రెస్ పార్టీ ఈసారైనా గెల వాలనే పట్టుదలతో సమిష్టిగా బలంగా పనిచేస్తుంది. కర్ణాటక ఎన్నికలలో గెలుపు తర్వాత కాంగ్రెస్‌లోకి భారీగా చేరికల వలన పార్టీ శ్రేణులలో పెరిగిన ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ పార్టీకి గెలుపుపై





ధీమాను పెంచిందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో నాయకత్వ సమస్య నుండి బయటపడటం వలన కాంగ్రెస్ ఎన్ని కలలో గతంలోకంటే భిన్నంగా పనిచేస్తుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం బలమైన సామాజిక వర్గం చేతిలో ఉండటం కాంగ్రెస్ సంప్రదాయక ఓటు బ్యాంకు షెడ్యూల్ కులా లు,షెడ్యూల్ తెగలలో పార్టీ బలంగా ఉండటం, జాతీయ అంశాల దృష్ట్యా ఈసారి బిఆర్‌ఎస్ వైపుకి కాకుండా మైనార్టీ వర్గాలు కాంగ్రెస్ వైపుకి మొగ్గుచూపడం బిఆర్‌ఎస్, బిజెపిలు రెండు ఒకటే అనే ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా తీసుకుపోవడం వలన ప్రభుత్వం ప్రజావ్యతిరేక ఓటులో పెద్దగా చీలిక లేకపోవడం వలన కాంగ్రెస్ తన బలాన్ని గణనీయంగా పెంచుకోబోతుందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు మేని ఫెస్టోలో అన్నివర్గాలకి భారీ ప్యాకేజీ ప్రకటించడంతోపాటు కాంగ్రెస్ గెలుస్తుంది, కాంగ్రెస్ గెలవాలి అనే పాజిటివ్ వేవ్ కాంగ్రెస్‌ని విజయపథంలో నడిపిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు విశ్వసి స్తున్నాయి. ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ బలహీనంగా ఉండటం గత శాసనసభ ఎన్నికలలో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామా బాద్, మెదక్ వరంగల్ జిల్లాల్లో ఉన్న 54 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ కేవలం ఆరు స్థానాలలో మాత్రమే విజయం సాధించ డం, అలాగే 15 శాసనసభ స్థానాలు ఉన్న హైదరాబాద్ జిల్లాలో గత రెండు ఎన్నికలలో ఒక్క శాసనసభ స్థానాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ గెలవకపోవడం, ఈసారి కూడా గెలిచే పరిస్థితులు లేకపో వడం దరిదాపు 30 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నుండి బలమైన అభ్యర్థులు లేకపోవడం కాంగ్రెస్ విజయంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి తెలం గాణ నాలుగు లోక్‌సభ స్థానాలు గెలిచిన తర్వాత బిజెపి గ్రాఫ్ పెద్దఎత్తున పెరిగింది. ఒక దశలో బిఆర్‌ఎస్‌కి బలమైన ప్రత్యామ్న యంగా భారతీయ జనతాపార్టీ ఎదిగింది. కానీ కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపిలో అంతర్గత పరిణామాలు ఎన్నికల రేసులో బిజెపిని అనివార్యంగా వెనుకబడేశాయి. అయితే బిజెపి చివరి అస్త్రంగా పార్టీని బలంగా నిలబెట్టడానికి బిసి ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ లాంటి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములాను ఎన్నికల తెరపైకి తెచ్చింది. బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా బలమైన దైనప్పటికీ తక్షణం బిజెపికి లబ్ధి చేకూర్చకపోవచ్చు అనే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన విశ్వవిద్యాలయం పసుపు బోర్డు ప్రకటన ఉత్తర తెలంగాణలో బిజెపికి కొంత సానుకూల రాజకీయ వాతావరణాన్ని కల్పించినా అది పార్టీ గెలుపులో పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. బలమైన కీలకమైన వ్యక్తులు పార్టీని వీడటం బిఆర్‌ఎస్ బిజెపికి అంతర్గత అవగాహన ఉంది. రెండు పార్టీలు ఒకటే అనే ప్రచారం క్షేత్రస్థాయికి వెళ్లడం వలన బిజెపికి రాజకీయంగా నష్టం జరిగింది. బిజెపి తను గెలవకపోయినాతనకి దేశవ్యాప్తంగా నష్టం జరగకుండా ఉండే విధానాన్ని తెలంగాణ ఎన్నికలలో అనుసరించబోతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుం ది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. కాబట్టి గెలు పుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ గెలిస్తే జాతీయ రాజకీయాలలో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగటానికి కాంగ్రెస్‌తో పొసగని పార్టీలతో కూటమిగా ఏర్పడటానికి మొదటి అడుగు పడుతుంది. కాంగ్రెస్ గెలిస్తే 2024లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీబలం పెరిగి బిజెపిని ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ నువ్వానేనా అనే విధంగా మారిపోయిన తరుణంలో ఎం ఐఎం బిజెపిలు గెలుచుకునే సీట్లు కీలకం కాబోతున్నాయనే అభి ప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. మోసపోతే గోస పడతారని బిఆర్‌ఎస్ ప్రచారం చేస్తుంటే మార్పు రావాలి. కాంగ్రెస్ రావాలని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది. కానీ గెలుపు ఎవరిది అనేదిడిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపులోనే తేలుతుంది. మెరుగైన మార్పు ప్రజాస్వామ్యవ్యవస్థల సహజలక్షణం. తెలంగాణ కూడా పాలనలో గుణాత్మకమైన మార్పుని కోరుకుంటుంది.కాబట్టి ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఎవరినైనా ఏ పార్టీనైనా ప్రజలే గెలిపిస్తారు. ప్రజలే ఓడిస్తారు. అదే ప్రజాస్వామ్య వ్యవస్థల బలం గొప్పతనం. ●

# వేతనాల్లో అసమానతలు తగ్గేదెలా?

దుంగ జయరాం


రెండువేల ఇరవైమూడు సంవత్సరానికి గాను ఆర్థిక శాస్త్రంలో ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని అమెరికా కు చెందిన ఆర్థికవేత్త, ప్రొఫెసర్ క్లాడియా గోల్డిన్‌కి వరించింది. స్త్రీ పురుషుల మధ్య వేతనాలు, లేబర్ మార్కెట్ అసమానత లకు గల కారణాలను విశ్లేషణ చేసినందుకుగాను ఈమె ఈ అవార్డును పొందారు.గత 200 సంవత్సరాలుగా పనిచేసే ప్రదే శంలో మహిళలు భాగస్వామ్యాన్ని ఈమె అధ్యయనం చేసి ఈ అసమానతలకు కారణాలు వివరించారు.ఈ తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా పనిచేసే ప్రదేశంలో స్త్రీ,పురుషుల ఆదాయాల వ్యత్యా సాన్ని ఒకసారి చూసుకుంటే,ఉత్పాదక ఉపాధి రంగంలో స్త్రీలు, పురుషులందరికీ సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం కల్పించడం. ఆర్థిక వృద్ధిని గణనీయస్థాయిలో ముందుకు తీసుకు పోవడానికి దోహదం చేస్తుంది. అన్నిరంగాలలో లింగ వివక్షతకు తావుండకూడదని యు.యన్.ఓ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో పొందుపర్చుకున్నప్పటికి, సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం పొందడంలో అన్ని ప్రాంతాలలో స్త్రీలు,పురుషులు కంటే తక్కువ వేతనం పొందుతున్నారని, ప్రపంచవ్యాప్తంగా 20శాతం లింగ వేతన వ్యత్యాసం ఉందని, ఈ అంతరాన్ని తగ్గించడంలో పురోగతి నెమ్మదిగా ఉందని, పురుషులు, మహిళలకు సమాన వేతనం విస్తృతంగా ఆమోదించబడినప్పటికీ, ఆచరణలో దానిని వర్తింపచేయడం కష్టంతో కూడుకున్న పని అని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలుపుతున్నాయి. సమానవ వేతనం సాధించడం మానవ హక్కులు, లింగ సమానత్వానికి ఒక ముఖ్యమైన మైలురాయి. సమాన చెల్లింపు అంతర్జాతీయ కూటమి అనేది ప్రస్తుతం ప్రపంచ, ప్రాంతీయ,జాతీయ స్థాయిలలో లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించడానికి పనిచేస్తున్న ఏకైక కూటమి. ప్రాంతీ యంగా విస్తృత అసమానతలతో ప్రపంచవ్యాప్తంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువగా నిరుద్యోగులుగా ఉన్నారు. ఉద్యోగం చేస్తున్నమహిళల్లో కేవలం 28శాతం మంది మాత్రమేవేతనంతో కూడిన ప్రసూతి సెలవులను పొందుతున్నారు. స్త్రీలు, పురుషుల కంటే కనీసం రెండున్నర రెట్లు ఎక్కువజీతం లేని గృహ, సం రక్షణ పనులను నిర్వహిస్తున్నారు.ఉప-సహారా ఆఫ్రికా, దక్షిణా సియాలో లింగ వేతనవ్యత్యాసం వరుసగా నాలుగు, 14 శాతం గా ఉంది.ఇంకా పిల్లలతో ఉన్న స్త్రీలు, పిల్లలు లేని స్త్రీల కన్న తక్కువ వేతనాన్ని పొందుతున్నారు. దీనిని మాతృత్వ వేతనా వ్యత్యాసం అనికూడా పిలుస్తారు. ఈ వ్యత్యాసం కూడా వరు సగా 4, 14 శాతాలుగా ఉన్నాయి. ఆర్థికశాస్త్రంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన అమర్త్యసేన్ మనదేశంలో ఏడురకాల అసమానతలు ఉన్నాయని తెలిపారు. అవి మరణాల అసమానత, జన్మత: అసమానత, ఉపాధి అసమానత, యాజ మాన్య అసమానత,ప్రత్యేక అవకాశాల అసమానత, ప్రాథమిక సౌకర్యాల అసమానత, గృహ అసమానత, మనదేశం అధిక జనాభాతోపాటు విస్తృత మార్కెట్ కలిగి ఉండటం మూలాన ప్రపంచ ఆర్థిక, నిర్మాణాత్మక అభివృద్ధిని ప్రభావితం చేసే ముఖ్యమైన దేశాలలో మనదేశం ఒకటిగా నిలుస్తుంది. ఈ అభివృద్ధి సాధించడానికి మనదేశ లేబర్ మార్కెట్లో పురుషులతో పాటుగా మహిళల వాటా కూడా కీలకపాత్ర కలిగి ఉన్నారు. అయినా మనదేశం లేబర్ మార్కెట్‌లో అసమానతలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ డేటా ప్రకారం మనదేశంలో ఉపాధి లింగ వ్యత్యాసం 50.9శాతం ఉంది. 70.1శాతం పురు షులతో పోలిస్తే శ్రామికశక్తిలో 19.2 శాతం మహిళలు మాత్రమే ఉన్నారు. భారతదేశంలో కాలక్రమేణా లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించడంలో ఎప్పుకోదగ్గ పురోగతి ఉన్నప్పటికీ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం వ్యత్యాసం ఎక్కువగా ఉంది. 1993-94 లో పురుషులతో పోలిస్తే భారతీయ మహిళలు సగటు 48శాతం తక్కువ సంపాదించారు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ లేబర్ ఫోర్స్‌సర్వే డేటాప్రకారం 2018-19లో ఈ వ్యత్యాసం28శాతా నికి తగ్గింది.అధిక సంస్థలలో మహిళలపని సామర్థ్యాన్ని తక్కు వగా అంచనా వేస్తున్నారు.మాతృత్వ వేతనా వ్యత్యాసం మన దేశంలో కూడా ఉంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ జెండర్ గ్యాప్ రిపోర్టు 2022 ప్రకారం,భారతదేశం 146 దేశాలలో 135వ స్థానంలో ఉంది. లింగవేతన వ్యత్యాసాన్ని పూడ్చేందుకు భారత దేశం అనేక చట్టాలను తీసుకువచ్చింది.1948లో కనీస వేతనాల చట్టాన్ని రూపొందించింది. 1976లో సమాన వేతన చట్టాన్ని ఆమోదించిన అగ్రగామి దేశాల్లో మనదేశం ఒకటి.మనదేశంరెండు చట్టాల్లోనూ 2019 సమగ్ర సంస్కరణలు చేపట్టి వేతనాలపై కోడ్‌ను రూపొందించింది.దీనిద్వారా ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్మికుల వేతన స్థాయిలను పెరగడం, పరో క్షంగా అధిక సంపాదన ద్వారా వ్యవసాయ వృత్తులలో పాల్గొన్న మహిళలకు ప్రయోజనాలు చేకూర్చింది.స్కిల్ ఇండియా మిషన్ లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించగలుగుతుంది. ●

# ఇచ్చంపల్లి, పోలవరం ఏదైనా ఎపికి నష్టమే!



వి.శంకరయ్య

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తుందనేందు కు గోదావరి, కావేరి అనుసంధానం పై గైకొంటున్న చర్యలే మరొక తార్కాణం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం కలిగించే కృష్ణజలాలు తిరిగి రెండు రాష్ట్రాల మధ్య పంపి ణీకి కొత్త ట్రిబ్యునల్ నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. గత పాతిక సంవత్సరాలుగా నానుతున్న మహానది కావేరీ అనుసంధానం పక్క నపెట్టి గోదావరి కావేరి అనుసంధానానికి తీవ్ర యత్నాలుచేస్తోంది. ఇటీవల జరిగిన నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ సమా వేశంలో భాగస్వామ్య రాష్ట్రాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తంచేసినా, తుదకు ఛత్తీస్‌గఢ్ తీవ్రంగా వ్యతిరేకించినా, భాగస్వామ్య రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని కమిటీ ఛైర్మన్ వెదిరె శ్రీరాం ప్రకటిం చడం గమనార్హం. గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వాటాలో మిగులు ఉన్న నీళ్లు ఇవ్వబోమని ఖరాఖండిగా చెప్పింది. అయినా ఛత్తీస్ గఢ్ వాడుకోని నీటినే అనుసంధానానికి వాడుకొంటామని టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్ చెప్పారు. లేదా దిగువ రాష్ట్రమైన ఎపికి మాత్రమే చెందవలసిన మిగులు జిల్లాలను దృష్టిలో పెట్టుకొని పైకి ఛత్తీస్‌గఢ్ వాటా పేరు చెబుతుండాలి. ఛత్తీస్‌గఢ్ తన వాటా నీళ్ల ఉపయోగించుకొనేందుకు 20 సంవత్సరాలు పడుతుందన్నారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా వారి వాటా తిరిగి రాదు కదా? ఇందుకు కొంత పూర్వ రంగముంది. గతంలో ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందుకు అంగీకరిం చింది. అప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుగా మహానది గోదావరి అనుసంధానం జరిగిన తరువాతనే తమ గోదావరి కావేరి అనుసంధానానికి అంగీకరించుతామని మొండికే శారు. ఇప్పుడు కెసిఆర్ జావగారిపోయారు. కారణాలు బహిరంగ రహస్యమే. తదుపరి ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తన వాటా నీళ్లు ఇవ్వనని అడ్డం తిరిగింది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు జరుగుతున్నందున తిరిగి బిజెపి ప్రభుత్వం ఏర్పడు తుందనే ధీమా లేనిదే టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ అంత ధైర్యంగా ముందుకు పోరేమో! కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇంతకాలం గోదావరి కావేరి నదుల అనుసంధానంపై తీసుకుంటున్న చర్యలను నిక్కచ్చిగా వ్యతిరేకిస్తున్న కెసిఆర్ క్రమేణా మాట మార్చారు. ఇటీ వల వరకు గోదావరిలో తమ వాటా నీళ్ల మినహాయించి పైగా గోదావరిపై తాము సమర్పించిన ప్రాజెక్టుల డిపిఆర్‌లు ఆమోదిం చితే అంగీకరించుతామని చెబుతూ ఉండి మొన్న జరిగిన సమా వేశంలో ఇచ్చంపల్లి వద్ద నుండి కాకుండా ఎగువభాగం నుండి



నీటిని తరలించాలని కోరడం గమనార్హం. తీరా ఈ నెలాఖరుకు ఎన్నికల పూర్తయి తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే గోదావరి కావేరి అనుసంధానం పురిటిలోనే సంధికొట్టి మట్టికొట్టుకుపోవచ్చు. ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖాధికారుల చేసిన సూచనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. గోదావరి ట్రిబ్యునల్ గంపగుత్తుగా ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌కు కేటాయించిన 1480 టియంసిల్లో ఎవరి వాటా ఎంతో ఇంతవరకు తేలలేదు. తెలంగాణ తన వాటా 967 టియంసిలని ఎపి వాటా కేవలం 510 టియంసిలని చెబుతోంది. ఆ మేరకు తెలంగాణ ప్రాజెక్టులు గోదావరిపై ప్రతిపాదిస్తోంది. ఎపి తమ వాటా 775 టియంసిలుగా చెబుతోంది. ఈ పంచాయతీ తెగ కుండా పోలవరం నుండి నదుల అనుసంధానం చేపట్టామని ఏ ప్రాతిపదికన మొన్న జరిగిన సమావేశంలో ఎపి అధికారులు ప్రతి పాదనలు చేశారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ హక్కులకు భంగం కలగ కుండా నదుల అనుసంధానం చేపట్టాలని ఎపి అధికారులు చెబు తూ పోలవరం ప్రతిపాదన ఎలా చేశారు? దేశంలో ఏ నదీజలాల అంశంలోనైనా దిగువ రాష్ట్రానికి మిగులు జలాలపై హక్కు ఉం టుంది. పోలవరం ప్రాజెక్టు పూర్తయి రాష్ట్రంలో ప్రభుత్వమే అంత ర్గత నదుల అనుసంధానం చేపడితే దాదాపు 330 టియంసిల గోదావరి జలాలు రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలకు తరలించే అవ కాశముంది. మొన్న పల్నాటి సభలో కూడా ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి గోదావరి కృష్ణ పెన్నార్ నదుల అనుసంధానం ప్రస్తా వన తెచ్చారు. పోలవరం నుండే కావేరి అనుసంధానం జరిగితే ఈ పథకానికి నీళ్ల వదులుకున్నట్లే. ఇలాంటి ప్రతిపాదన వదలి పెట్టి పోలవరం నుండి కావేరి అనుసంధానం చేపట్టామని ఎపి అధికారులు ఎలా కోరుతారు? అదే జరిగితే ఎపికి ఎట్టి పరిస్థితు ల్లోనూ వంద టియంసిలకు మించి లభ్యమయ్యే అవకాశం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత బరితెగింపునకు తలపడినదంటే తన ప్రాధాన్యతల్లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం లేకపోవడానికి తోడు సాగునీటి ప్రాజెక్టులపై వ్యయం చేసే ఆర్థిక స్తోమత లేకపోవడమే. అయితే టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఇది రెండవ దశలో చేపడ తామని చెప్పడం కొంత మెరుగు. మరోవైపు శ్రీరాం చేసిన ప్రతి పాదనకూడా ఎపికి నష్టదాయకమే.ఏ నదీలోయ నుండైనా మరొక నదీలోయకు నీళ్ల తరలించే ముందు భాగస్వామ్య రాష్ట్రాల వాటా తేలవలసి ఉంది. కాని ఇంతవరకు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాటాలు తేలలేదు. మొన్న జరిగిన సమావేశంలో దిగువ రాష్ట్ర మైన ఎపి కాబట్టి ముందుగా రెండు తెలుగు రాష్ట్రాల వాటా తేల్చి తదుపరి అనుసంధానం ప్రతిపాదన పరిశీలించాలని అధికారులు కోరవలసి ఉంది. కాని ఆ దిశగా ఎపి ఆలోచించినట్లు కన్పించ లేదు. కేంద్రప్రభుత్వం ఏ ప్రతిపాదన చేసినా కీలకమైన అంశాలు అడిగే పరిస్థితి కన్పించడం లేదు. ఇచ్చంపల్లి నుండి గాని లేక ఎగువ భాగం నుండి కాని అనుసంధానం చేపడితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతిమంగా దిగువ రాష్ట్రమైన ఎపి మిగులు జలాలే కాకుండా నికర జలాలు కూడా నష్టపోవలసి ఉంటుంది. ●

23-11Pg5exHMNWJQE:Layout 1 1/1/02 5:45 AM Page 1





## ఉగ్రబంధం:

## జమ్ముకాశ్మీర్‌లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులపై వేటు

**శ్రీనగర్, నవంబరు 22 :** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రమూకలతో సంబంధాలున్నాయనే ఆరోపణపై డాక్టర్, పోలీస్ సహా నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఎస్‌ఎంహెచ్‌ఎస్ హాస్పిటల్ శ్రీనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెడిసిన్) డాక్టర్ నిసారుల్ హసన్, కానిస్టేబుల్ (జమ్ముకశ్మీర్ పోలీస్) అబ్దుల్ మాజీద్ భట్, లేబరేటరీ బేరర్ అబ్దుల్ సలాం రాదర్, టీచర్ ఫరూక్ అహ్మద్ మిర్‌లను సర్వీస్ నుంచి డిస్మిస్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. ఫరూక్ అహ్మద్ మిర్‌ను తొలుత 1994లో విద్యాశాఖలో నియమించగా ఆపై 2007లో టీచర్‌గా పదోన్నతి పొందారు. ఉగ్రవాదాన్ని కఠినంగా అణచివేయడం, ఉక్కుపాదం మోపడమే తమ విధానమని, జమ్మకశ్మీర్‌ను ఉగ్రవాద రహిత ప్రాంతంగా మలిచేందుకు ఎల్‌జీ యంత్రాంగం కట్టుబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. గత మూడేండ్లుగా జమ్ముకశ్మీర్‌లో పాక్ ఉగ్రమూకలకు సాయం అందిస్తున్నారనే ఆరోపణలపై దాదాపు 50మందికి పైగా ఉద్యోగులను అధికార యంత్రాంగం విధులనుంచి తొలగించింది. వీరిపై పాక్‌కు చెందిన ఉగ్రవాదుల భారత్‌లోకి చొరబడేందుకు సాయం చేయడం, ఉగ్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం, ఆర్థిక సాయం అందించడం, వేర్పాటువాద అజెండాను ప్రేరేపించడం వంటి ఆరోపణలున్నాయి.



## జమ్మూకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

### ఆర్మీ అధికారి, సైనికుడి వీరమరణం

**శ్రీనగర్,నవంబరు22:** జమ్ము కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో బుధవారం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మరణించారు. కార్డన్‌సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ధర్మశాల సమీపంలోని బజిమాల్ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం చుట్టుముట్టింది. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య భీకర పోరు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. కాల్పుల్లో ఓ అధికారి, సైనికుడు ప్రాణాలు కోల్పోగా మరొకరికి గాయాలయ్యాయని వెల్లడించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని అధికా రులు తెలిపారు. కాగా, జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రమూకలతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై డాక్టర్, పోలీస్ సహా నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఎస్‌ఎంహెచ్‌ఎస్ హాస్పిటల్ శ్రీనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెడిసిన్) డాక్టర్ నిసారుల్ హసన్, కానిస్టేబుల్ (జమ్ము కశ్మీర్ పోలీస్) అబ్దుల్ మాజీద్ భట్, లేబరేటరీ బేరర్ అబ్దుల్ సలాం రాదర్, టీచర్ ఫరూక్ అహ్మద్ మిర్‌లను సర్వీస్ నుంచి డిస్మిస్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఫరూక్ అహ్మద్ మిర్‌ను తొలుత 1994లో విద్యాశాఖలో నియమించగా ఆపై 2007లో టీచర్‌గా పదోన్నతి పొందారు. ఉగ్రవాదాన్ని కఠినంగా అణిచివేయడం, ఉక్కుపాదం మోపడమే తమ విధానమని ప్రభుత్వం పేర్కొంది.

## త్వరలో కర్ణాటక కులగణన నివేదిక: - సిద్దరామయ్య

**బెంగళూరు, నవంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాశ్వత వెనుకబడిన తరగతుల కమిషన్ రూపొందించిన కులగణన నివేదికను డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకోనుందని ముఖ్యమంత్రి సిద్ద రామయ్య చెప్పారు. ఆయన బుధవారం బెంగళూరులో ఆరోగ్యశాఖ నిర్వహించిన అనీమియా విముక్తి కర్ణాటక కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో తన ప్రభుత్వం 160కోట్లు రూపాయలతో సర్వే జరిపించిన కులగణన నివేదికను ఈసారి ప్రభుత్వం ప్రకటించనుందన్నారు. ఈ నివేదిక తప్పుల తడకగా ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. వెనుకబడిన కులాల జనసంఖ్య గురించి అన్ని వివరాలతో నివేదికను సిద్ధం చేశారని తెలిపారు. నివేదిక బయటపడితే ఎక్కడ తమ కులాల వాస్తవ సంగతులు వెల్లడి అవుతాయని లింగాయతులు, ఒక్కలిగ కులాల నాయకులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

వెనుకబడిన కులాల అభివృద్ధికు ఈనివేదిక దోహదంచేస్తుందని చెప్పారు. నివేదిక గురించి అనవసరమైన ఆందోళన పడకూ డదని విపక్షాలకు హితవు పలికారు. కాగా ప్రధాన ప్రతిపక్షం బిజెపి దీనిపై విమర్శలు గుప్పించాయి.

# ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం



**వాషింగ్టన్,నవంబరు 22 :** అంతర్జాతీయ సమాజం మధ్యవర్తిత్వంతో 50 మంది బందీలకు కూడా విముక్తి లభించనుంది. ఈ క్రమంలో కుదిరిన ఒప్పందంపై అమెరికా స్పందించింది. అంతర్జాతీయ సమాజం మధ్యవర్తిత్వంతో 50 మంది బందీల విడుదలకు ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ డీల్‌ను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వాగతించారు. 'అక్టోబరన7న ఇజ్రాయెల్‌పై హమాస్ క్రూరమైన దాడి చేసి బందీలుగా తీసుకెళ్లిన వారి విడుదల కోసం కుదిరిన ఒప్పందాన్ని నేను స్వాతగిస్తున్నాను. ఈ ఒప్పందం అమలైతే.. అంతులేని వేదన అనుభవించిన వారు తమ కుటుంబాలతో కలుస్తారు. అందుకు నేను సంతోషిస్తున్నాను' అని బైడెన్ అన్నారు. అలాగే ఈ ఒప్పందం కుదరడం వెనుక కీలకంగా వ్యవహరించిన ఖతార్ ప్రధాని, ఈజిప్ట అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఒప్పందం అమలు కోసం నిబద్ధత ప్రదర్శించారంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహును అభినందించారు. ఈ ఒప్పందం వేళ.. కొద్దిరోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ వెళ్లనున్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ వేళ ఆయన పర్యటన ఉంటుందని తెలుస్తోంది. కాగా, మంగళవారం అర్థరాత్రి వరకు జరిగిన సమా వేశంలో ఇజ్రాయెల్ మంత్రివర్గం హమాస్‌తో ఒప్పందానికి ఆమోద ముద్ర వేసింది. ఈ సందర్భంగా ఇజ్రయెల్ ప్రధాని నేతన్యాహు మాట్లాడుతూ.. 'కష్టమైనదే..కానీ ఇది సరైన నిర్ణయమ్నే అని మంత్రులతో తెలిపారు. ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్ నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణ పాటించనుంది.

**ఇజ్రాయెల్‌తో అంతర్జాతీయ శాంతిభద్రతలకు ముప్పు: ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ**

గాజా సమస్య మానవత్వానికి, న్యాయానికి సంబంధించిన అంశమని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ అన్నారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం నేపథ్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రిక్స్ సమావేశంలో ఇబ్రహీం వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. గాజాలో నెలకొన్న యుద్ధ వాతావరణానికి ఇజ్రాయెలే కారణమని ఆరోపించారు.

ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశానికి మద్దతిస్తున్న వారంతా మానవత్వాన్ని, విలువల్ని, హక్కులను ఉల్లంఘిస్తున్నారు. గాజాలో వాస్తవ పరిస్థితులను దాచిపెట్టి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ ప్రజల అభిప్రాయాలను ఏమార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గాజాలో మారణకాండకు అమెరికా మద్దతున్న ఇజ్రాయెలే బాధ్యత వహించాలి అని ఇబ్రహీం రైసీ ధ్వజమెత్తారు. గాజాలోని ఆసుపత్రుల్లో దాడులు చేస్తూ మహిళలు, చిన్నారులు, వైద్యులు, పాత్రికేయులను కూడా హతమారుస్తున్నారని మండిపడ్డారు. ఇజ్రాయెల్‌ను ఉగ్రవాద దేశంగా, ఆ దేశ సైన్యాన్ని ఉగ్రవాద సంస్థగా గుర్తించాల్సిన అవసరముందని రైసీ వ్యాఖ్యానించారు. అణ్వస్త్రాలు, రసాయన ఆయుధాలు కలిగి ఉన్న ఇజ్రాయెల్ ప్రాంతీయంగానే కాదు, అంతర్జాతీయ శాంతి భద్రతలకు ముప్పేనని ఇబ్రహీం వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధాన్ని నిలువరించడంలో ఐక్యరాజ్యసమితి భద్రత మండలి విఫలమైందని, బ్రిక్స్ దేశాలన్నీ కలిసికట్టుగా గాజాపై దాడులను ఆపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రాజస్థాన్‌లో కాంగ్రెస్ నిష్క్రమణ చారిత్రక అవసరం

## ప్రధాని మోడీ



**జైపూర్, నవంబరు 22:** రాజస్థాన్‌లో ఎన్నికలు సమీపిస్తోన్న వేళ అధికార, ప్రతిపక్షాల ప్రచార హోరు రెట్టింపు అయింది. అధికార కాంగ్రెస్‌ను గద్దెదించేందుకు బిజెపి అగ్రనాయకులు రాజస్థాన్ ఎన్నికల ప్రచారానికి క్యూ కడుతున్నారు. తాజాగా ప్రధాని నరేంద్రమోడీ అక్కడ చేసిన రాజకీయ ప్రసంగం అక్కడి కాషాయదళంలో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లయింది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ చేసిన అన్ని తప్పుడు వాగ్దానాల కంటే తాను ఇచ్చే హామీ చాలా ఎక్కువ అని ప్రధాని నరేంద్రమోడీ బుధవారం నొక్కి చెప్పారు. రాష్ట్రాన్ని అవినీతి నుండి విముక్తి చేయడానికి అశోక్‌గెహ్లాట్ ప్రభుత్వాన్ని సాగనంపాలని రాజస్థాన్ ప్రజలను కోరారు. పేదలు, ప్రజల సంక్షేమంపై కాంగ్రెస్ తప్పుడు విధానాలు ఎక్కడినుంచి ముగుస్తుందో మోడీ హామీ అక్కడి నుండి మొదలవుతుందని ఆయన అన్నారు. దుంగార్‌పూర్ జిల్లాలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దుష్టపాలనను అంతమొందించేందుకు ప్రజాస్వామ్యం రాజస్థాన్ ప్రజలకు అవకాశం ఇచ్చిందని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని కోరారు. కాంగ్రెస్‌ను తరిమికొట్టి అల్లర్లు, అవినీతి నుండి రాజస్థాన్‌ను విముక్తి చేయండి. కేంద్ర పథకాలను త్వరగా అమలు చేయడానికి కాంగ్రెస్ నిష్క్రమణ చారిత్రక అవసరం అని ఆయన అన్నారు. రాజస్థాన్‌లో ప్రతి ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్‌చేసిందని ఆయన విమర్శించారు. రాజస్థాన్‌లో ప్రతి ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌లోనూ జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకుని నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ నేతలు, వారి సన్నిహితుల మధ్య ఇలాంటి వ్యాపారాం జరుగుతోందని దుయ్యబట్టారు. వారి పిల్లలు అధికారులు అయ్యారని, మీ పిల్లలను నిర్థాక్షిణ్యంగా రోడ్డునపడేలా చేశారని ధ్వజమెత్తారు. యువత ఆలోచించాలని కోరారు. గెహ్లాట్ ప్రభుత్వం రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రాదని, రాజస్థాన్ ప్రజలు దీనిని గమనించాలని ఆయన అన్నారు. తాజాగా రాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనావేస్తున్నారు. రాజస్థాన్‌లో నవంబర్ 25న ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి.

# కెనెడియన్లకు ఇ-వీసా సేవల పునరుద్ధరణ




**న్యూఢిల్లీ,నవంబరు 22 :** కెనడా పౌరులకు ఇ-వీసా సేవలను భారత్ పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. దీంతో కెనెడియన్లకు అన్ని రకాల వీసా సేవలను అందుబాటులోకి తెచ్చినట్లైంది. ఖలిస్థానీ అంశంపై భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు కొనసాగుతున్న పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 2 నెలలుగా కెనడా పౌరులకు నిలిపివేసిన ఇ-వీసా సేవలను భారత్ బుధవారం పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. జీ 20 దేశాధినేతల వర్చువల్ సమావేశానికి ముందు ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. దౌత్యపరమైన ఉద్రిక్తల నేపథ్యంలో.. ఈ ఏడాది సెప్టెంబరు 21 నుంచి కెనెడియన్లకు వీసా సర్వీసులను భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆతర్వాత ఈ నిర్ణయాన్ని కొంత మార్చుకుంది. భద్రతాపరమైన పరిస్థితులను సమీక్షించిన అనంతరం అక్టోబర్ 26 నుంచి కెనడా పౌరులకు ఎంట్రీ వీసా, బిజినెస్ వీసా, మెడికల్ వీసా, కాన్ఫరెన్స్ వీసా కేటగిరిల్లో సేవలను పునరుద్ధరించారు. తాజాగా ఈ-వీసా, బిజినెస్, మెడికల్ అందుబాటులోకి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఇప్పుడు కెనడా పౌరులకు అన్ని రకాల వీసాలను భారత్ పునర్ధరించినట్లైంది.

భారత ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధవారం సాయంత్రం జీ20 దేశాధినేతల పర్చువల్ సదస్సు జరగనుంది. ఈ భేటీలో నెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో కూడా పాల్గొననున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల జరిగిన జీ20 దేశాల స్పీకర్ల సదస్సుకు కెనడా దూరంగా ఉంది. దీంతో తాజా సమావేశానికి ట్రూడో హాజరవుతారా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొనగా .. దానిపై ఒట్టావా స్పష్టతనిచ్చింది. అయితే, ఈ భేటీ జరగనున్న సమయంలో వీసా పునరుద్ధరణ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన కెనడా ప్రధాని.. అక్కడి మన దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు వేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రూడో వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత్.. మన దేశంలో కెనడా రాయబారిని కూడా బహిష్కరించింది. అంతేగాక, కెనడాలో హింసాత్మక ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రవాస భారతీయులు, కెనడా వెళ్లాలనుకునేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలంటూ ఓ అడ్వైజరీ కూడా జారీ చేసింది. అదే సమయంలో దౌత్య సిబ్బంది విషయంలో ఇరు దేశాల మధ్య సమస్థాయి ఉండాలని పేర్కొంటూ.. భారత్‌లో తమ దౌత్యవేత్త సంఖ్యను తగ్గించుకోవాలని ట్రూడో సర్కారుకు సూచించింది.

# అవసరమైతే 'డీప్‌ఫేక్'పై కొత్త చట్టం

## కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబరు 22 :** డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడికి అవసరమైతే తాము కొత్త చట్టం తీసుకొస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ఇందుకోసం ఫ్రేమ్‌వర్క్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే దిశగా కేంద్ర చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియా సంస్థలతో కేంద్రం త్వరలో సమావేశం జరపనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కీలకవ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధ (ఎ1)డీప్‌ఫేక్ వంటి సాంకేతిక సృష్టించే నకిలీ సమాచారం నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని ఓ జాతీయ మీడియా సంస్థకు వెల్లడించారు. 'సాధికారిత, వృద్ధి, సృజనాత్మకతకు ఏ బలమైన సాధనమే అయినప్పటికీ.. కొంతమంది దాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విషయాన్ని మర్చిపోవద్దు. టెక్నాలజీ సాయంతో వీరు నకిలీ, విద్వేష పూరిత సమాచారాన్ని వ్యాప్తి చేసి. సమాజంలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచారం ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి వాటిని అరికట్టేందుకు ఇప్పటికే మేం ఐటీ నిబంధనలు తీసుకొచ్చాం' అని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. వీటిని వ్యాప్తి అడ్డుకునేందుకు కొత్తగా ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. వీటిని వ్యాప్తిని అడ్డుకునేందుకు కొత్తగా ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. డీప్‌ఫేక్, నకిలీ సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు అవసరమైతే కొత్తచట్టం తీసుకొస్తామనని కేంద్ర మంత్రి తెలిపారు. డీప్‌ఫేక్, నకిలీ సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. ఈ అంశంపై సామాజిక మాధ్యమ సంస్థలో కేంద్ర సమావేశం కానున్న నేపథ్యంలో రాజీవ్ చంద్రశేఖర్ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల కొందరు సినీతారల డీప్‌ఫేక్ వీడియోలు కలకలం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మోడీ కూడా గతవారం స్పందిస్తూ.. డీప్‌ఫేక్ వీడియోలు ఆందోళనకరమన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే చర్యలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం.. నవంబరు 23,24న సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులతో భేటీ కానుంది.



## ఉత్తర కాశీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**డెహ్రాడూన్, నవంబరు 22:** ఉత్తర కాశీ టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులను కాపాడటానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 3 అంబులెన్స్‌లు ఇప్పటికే అక్కడికి చేరుకున్నాయి. మరో 5 అంబులెన్స్‌లు త్వరలో టన్నెల్ చెంతకు చేరుకోనున్నట్లు అధికారులు చెప్పారు. వారుతెలిపిన వివరాలప్రకారం సిల్క్యారా సొరంగం కుప్పకూలిన ప్రదేశంలో 10వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తర కాశీ జిల్లా సిల్క్యారా వద్ద నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిన ఘటనలో చిక్కుకున్న 41 మంది కూలీలు క్షేమంగా ఉన్నారన్న సమాచారం అధికారులకు, కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది. శిథిలాల నుంచి 53 మీటర్ల మేర చొప్పించిన 6 అంగుళాల పైప్‌లో వాకీటాకీలు జతచేసిన ఎండోస్కోపీ కెమెరాతో రికార్డు చేసిన వీడియోను అధికారులు నిన్న విడుదల చేశారు. ఈ వీడియోలో కూలీలు పసుపు, తెలుపు రంగులోని హెల్మెట్లు ధరించి, ఒకరికొకరు మాట్లాడుకుంటూ పైప్ నుంచి వచ్చిన ఆహారపదార్థాలను అందుకోవడం కనిపించింది. తామంతా క్షేమంగానే ఉన్నట్లు వాకీటాకీలో సమాచారం అందించారు. ప్రధాని మోడీ ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్ చేసి సహాయక చర్యలపురోగతిని తెలుసుకున్నారు. మరో వైపు అధికారులు సొరంగంపై నిలువునా డ్రిల్లింగ్ చేయడంపై దృష్టి సారించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు కొనసాగుతున్న మిషన్‌లో, వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ కార్మికులందరినీ వేగంగా తరలించడానికి కృషి చేస్తున్నామని పుష్కర్‌సింగ్ ధామి తెలిపారు. సిల్క్యారా టన్నెల్ సైట్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్క్‌లు, స్ట్రెచర్ నుంచి బిపి పరికరాల వరకు అన్ని మెడికల్ సపోర్ట్ మెషీన్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. మొత్తంగా 40కి పైగా అంబులెన్స్‌లు కావాలని రాష్ట్ర ఆరోగ్యశాఖకు సమాచారం అందించినట్లు వివరించారు.

## షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో కూలిన విమానం

### పైలట్ మృతి



**వాషింగ్టన్,నవంబరు 22 :** టెక్సాస్‌లోని ఓ షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో చిన్న విమానం కూలిపోవడంతో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందాడు. ఈ ఘటన టెక్సాస్‌లో మంగళవారం చోటు చేసుకొంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. టెక్సాస్ ప్లానోలోని ఒక షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో హఠాత్తుగా ఓ చిన్న విమానం (సింగిల్ ఇంజిన్ మూనీ ఎమ్20) కుప్పకూలింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, అధికారులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుడిని పైలట్‌గా గుర్తించారు. అంతేకాకుండా పార్కింగ్ స్థలంలో ఉన్న కొన్ని వాహనాలు దగ్ధమయ్యాయి. కాగా.. ఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే ఎయిర్‌పోర్టు ఉంది. అయితే, ఈ విమానం టెకాఫ్ లేదా ల్యాండింగ్ సమయంలో ఈ ప్రమాదం సంభవించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఫెడరల్ ఏవిషన్ అడ్మినిస్టేషన్(ఎఫ్ఏఏ), నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్(ఎన్‌టీఎస్‌బీ) దర్యాప్తు చేపట్టాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌లయ్యాయి.

ఇటీవల టెక్సాస్ రాష్ట్రంలోని మెక్‌కిన్నేలో కూడా ఓ బుల్లి లాన్సర్ ప్రాప్‌జెట్ విమానం రన్‌వేపైనుంచి అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న కారును ఢీకొన్న విషయం తెలిసిందే. అమెరికాలో గత కొన్నేళ్లుగా చిన్నవిమానాల ప్రమాదాల సంఖ్య భారీగానే ఉంటోంది.

## శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్‌పై దాడి కేసు

### పంజాబ్, హర్యానాల్లో ఎన్ఐఏ సోదాలు




**అమృత్‌సర్, నవంబరు 22:** అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలని భారత కాన్సులేట్ కార్యాలయంపై దాడి చేసిన ఘటనను ఎన్ఐఏ విచారిస్తోంది. ఈ మేరకు పంజాబ్, హర్యానాలోని 14 ప్రాంతాల్లో బుధవారం ఎన్ఐఏ సోదాలు చేసింది. పంజాబ్‌లోని మోగా, జలంధర్, లూథియానా, గురుదాస్‌పూర్, మొహాలీ, పాటియాలా, హర్యానాలోని కురుక్షేత్ర, యమునానగర్ జిల్లాల్లో ఈ దాడులు నిర్వహించినట్లు ఎన్ఐఏ అధికార ప్రతినిధి తెలిపారు. మార్చి 19, జులై 2న శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్‌పై జరిగిన దాడుల వెనుక కుట్రను ఛేధించడానికి పలు ప్రదేశాలలో రైడ్స్ చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. ఈ దాడిలో నేరపూరిత చొరబాటు, విధ్వంసం, ప్రజా ఆస్తులకు నష్టం, కాన్సులేట్ అధికారులను గాయపరచడం, భవనాలకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించినట్లు అధికారి ప్రతినిధి వెల్లడించారు. తాజాగా రెండు రాష్ట్రాల్లో 14 ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో విలువైన సమాచారంతో పాటు నేరారోపణ పత్రాలతో కూడిన డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఐఏ తెలిపింది.

దాడి చేసిన వారిని గుర్తించి, వారిని విచారించేందుకు సిద్ధమవుతున్నామని, భారత వ్యతిరేక శక్తులకు బలమైన సందేశం పంపడంలో భాగంగా ఈ కేసును ఎన్ఐఏ విచారిస్తోంది. మార్చి 18,19 మధ్య రాత్రి శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై కొన్ని ఖలిస్తాన్ అనుకూల శక్తులు దాడులు చేశాయి. ఈ దాడి తర్వాత జులై 2న కాన్సులేట్ భవనానికి నిప్పు పెట్టేందుకు ప్రయత్నించాయి. ఈ కేసును విచారించేందుకు ఎన్ఐఏ ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోను సందర్శించింది. ఈ దాడిలో పాల్గొన్న యూఎస్ సంస్థలు, వ్యక్తుల సమాచారాన్ని గుర్తించడానికి ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది.

## భగ్గుమన్న కొరియా ద్వీపకల్పం

### సైనిక డీల్‌ను సస్పెండ్ చేసిన సియోల్

**సియోల్,నవంబరు 22 :** కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తత్తలు భగ్గుమన్నాయి. ఉత్తర కొరియా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా దక్షిణ కొరియా ఓ సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించాలని నిర్ణయించింది. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా క్షక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఉద్రిక్తలను రాజేసింది. దీనికి ప్రతిగా 2018లో తాము ఉత్తర కొరియాతో చేసుకొన్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తామని దక్షిణ కొరియా ప్రకటించింది. ఈ అంశాన్ని దక్షిణ కొరియా ప్రధాని హాన్ డక్ సూ వెల్లడించారు. ఇక తమ దేశ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని ఇనోఫ్లై జోన్‌లోఎగురుతాయని ప్రకటించారు. ఉత్తర కొరియా ఐదేళ్ల మిలటరీ ప్లాన్‌లో నిఘా ఉపగ్రహ ప్రయోగం కీలకమైన అంశం. ఈ ప్లాన్‌ను 2021లోకిమ్ జోంగ్ ఉన్ ఆవిష్కరించారు. తాజాగా అందిన నిఘా టెక్నాలజీతో అమెరికా, దక్షిణ కొరియా, దేశాల మధ్య సైన్యం కదలికలపై ఉత్తరకొరియా నిఘా పెట్టే అవకాశాలున్నాయి. అంతేకాదు. ఉత్తరకొరియా అణ్వాయుధాలను కచ్చితత్వంతో ప్రయోగించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. దీనిపై ఆ దేశ స్పేస్ ఏజెన్సీ నేషన్ ఏరోస్పేస్ టెక్నాలజీ అడ్మినిస్టేషన్ సంస్థ స్పందిస్తూ.. ఈ ప్రయోగంతో దేశ అత్మరక్షణ సామర్థ్యం పెరిగిందని అభివర్ణించింది. తొలిసారిగా ఉత్తరకొరియా నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని దక్షిణ కొరియా, జపాన్ నిర్ణయించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఈ ఉపగ్రహం రూపకల్పనలో రష్యా నుంచి ఉత్తరకొరియా సాంకేతిక సహకారం తీసుకున్నట్లు సమాచారం. కొరియా ద్వీపకల్పనలో రష్యానుంచి ఉత్తరకొరియా సాంకేతిక సహకారం తీసుకున్నట్లు సమాచారం. కొరియా ద్వీపకల్పం. చైనా మధ్య ఉన్న సముద్రం మీదుగా ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిందని దక్షిణ కొరియా సైనికాధికారులు తెలిపారు. ఈ రాకెట్ శకలాలు ఆసియా భూభాగంలోనే పడే అవకాశాలున్నాయన్నారు. గతంలో రెండు సార్లు నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు కిమ్ ప్రభుత్వం విఫల యత్నం చేసింది. ఈ సారి రష్యా సహకారంతో ప్రయోగాన్ని విజయవంతం చేసింది.

23-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:22 AM Page 1



# టిడిపికి ప్రజాస్పందన ఓర్వలేకే వైఎస్సార్సీ విమర్శలు

## - జగన్‌రెడ్డి డైరెక్షన్‌లోనే ఐప్యాక్ దొంగ ఓట్ల నమోదుకు కుట్ర

## - మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' కి ప్రజల నుంచివస్తున్న స్పందన చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి ఆయన గుమస్తా 'సజ్జల' అవాకులు, చవాకులు పేలుతున్నారని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్‌రెడ్డి డైరెక్షన్‌లోనే ఐప్యాక్ దొంగ ఓట్ల నమోదు చేస్తున్నారన్నారు.. ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ ద్వారా వలంటీర్ల నుంచి ప్రజల వ్యక్తిగత వివరాలను చట్టవిరుద్ధంగా సేకరిస్తున్నారనానరు. ఈసమాచారం అంతా రామ్ ఇన్ఫోటెక్ కి పంపిస్తున్నారని పేర్కొన్నారు.. దీని కోసం రూ.270 కోట్లు ఖర్చుచేస్తున్నారని ధ్వజమెతానతరు.. ప్రజల డేటాను వైకాపా చోరీ చేస్తూ టిడిపిపై ఆరోపణలు చేయటం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు.. భవిష్యత్‌కు గ్యారెంటీ ..కార్యక్రమం ద్వారా టిడిపి-జనసేన ప్రభుత్వం



అధికారంలోకి వస్తే అందించే సంక్షేమం గురించి ప్రజలకుచెబుతుంటే జగన్‌రెడ్డి, సజ్జలకు భయమెందుకు ?అని ప్రశ్నించారు.. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాది రూ.20వేల ఆర్థికసాయం చేస్తామంటే మీకు వచ్చిన నొప్పేంటి? అని నిలదీశారు.. జగన్‌రెడ్డి రైతుభరోసా కింద ఏడాదికి రూ.13,500 ఇస్తామని చెప్పి కేవలం రూ.7,500 ఇస్తున్నారన్నారు... అది కౌలు రైతులకు వర్తింపజేయటం లేదన్నారు.. ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్లు నిండిన మహిళకు ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇస్తామంటే మీకు వచ్చిన బాదేంటి? అని నిలదీశారు.. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా ఒక్కొక్కరికి 'అమ్మఒడి' రూ.15వేలు అని జగన్‌రెడ్డి ఒక్కొరికే పరిమితం చేశారన్నారు.. అది కూడ రూ.14వేలు, రూ.13వేలే ఇస్తున్నారని తెలిపారు.. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్న ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామంటే మీకు బెదురెందుకు? అని నిలదీశారు.. వైకాపా పాలనలో విపరీతంగా నిత్యావసర ధరలు పెంచారని, గ్యాస్ ధర రూ.1200 పైనే ఉందన్నారు.'దీపం'పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 వంట గ్యాస్ సిలెండర్లు ఉమ్మడి ప్రభుత్వం రాగానే ఇస్తామన్నారు.



సహస్ర దీపాలంకరణ సేవలో వేదపండితులు

# నేటి నుండి భవానీ మండల దీక్షలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 22, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ భవానీ మండల దీక్షలు ఈ నెల 23 నుండి మరియు అర్ధమండల దీక్షలు డిసెంబర్ 13 నుండి ప్రారంభమై 2024 జనవరి 3 నుండి 7వరకు శత చండీయాగం, గిరి ప్రదక్షిణలు దీక్షావిరమణలు కొనసాగుతాయి. డిసెంబర్ 26 మార్గశిర పూర్ణిమలో కలశ జ్యోతి ఉత్సవం సాయంత్రం 6.30 గంటలకు శ్రీ శృంగేరి శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి ప్రారంభమై కలశ జ్యోతులు దుర్గమ్మవారిని చేరుకుంటాయని, 2024 జనవరి 7న ఉదయం 10 గంటలకు భవానీ దీక్షలు పూర్ణాహుతితో సమాప్తమవుతాయని జనవరి 3 నుండి 7 వరకు ఆలయంలో ప్రత్యక్ష మరియు పరోక్ష ఆర్జిత సేవలు నిలుపుదల చేయబడతాయని ఆలయ ఈవో కెవెస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్రకీలాద్రిపై అర్చక స్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చన నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పురుష సూక్త పఠనాలతో ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలం కృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116లు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు.

సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవలో దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

# విశాఖ కైలాసగిరి కొండ దిగువన తవ్వకాలపై ఎపి స్టేటస్ కో ఆదేశాలు

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ కైలాసగిరి కొండ దిగువన తవ్వకాలపై ఏపీ హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలు ఇచ్చింది. తెన్నేటి పార్క్, పార్కింగ్ కోసం కొండను తవ్వుతున్నట్టు దాఖలైన ఫిర్యాదుపైన ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. నిబందనలకు విరుద్ద ంగా కొండను తవ్వి పార్క్ కోసం నిర్మాణం చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు చేపడుతోందని పిటిషన్ తరపు న్యాయవాది కెఎస్ మూర్తి కోర్టుకు తెలిపారు.దీనిపై కౌంటరు దాఖలు చేయాలని విశాఖ మున్సిపల్ అధికారులకు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.అప్పటి వరకు యథాతథ స్దితిని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగువారాల పాటు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. ఏపీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు హైకోర్టు నోటీసులు వ్యవసాయ విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు కాంట్రాక్టులో అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తూ ఏపీ హైకోర్టు పబ్లిక్ లిటిగేషన్ కేసు దాఖలైంది.మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో అధికారులకు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.ఏపీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో పాటుగా ఏపీలో మూడు డిస్కం ఎండీలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.ఏపీలో అధిక ధరలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసారని కోర్టుకు పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు.స్మార్ట్ మీటర్లు ఏర్పాటు కోసం,కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించడం లేదని, మీటర్లు ఏర్పాటుపై స్టే విధించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదికి హైకోర్టు సూచించింది.తదుపరి విచారణను ఏపీ హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# జాబ్‌క్యాలండర్ మోసంతో 189మంది యువత ఆత్మహత్య

## -సిఎం జగన్‌పై తెలుగు యువత తిరుపతిలో ఫిర్యాదు

**తిరుపతి,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఏటా జాబ్‌క్యాలండర్ విడుదల చేస్తామని చెప్పి యువతను నమ్మించి, నాలుగన్నరేళ్లలో ఉద్యోగాలు భర్తీచేయకపోవడంతో 189మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు తెలిపారు. ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా భావించాలని, సిఎం జగన్‌పై కేసు నమోదు చేయాలని బుధవారం తిరుపతి అలిపిరి పోలీసుస్టేషన్‌లో రవినాయుడు, తెలుగుయువత నాయకులు ఫిర్యాదు చేశారు. నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేవనే అమానంతో ఆత్మహత్య చేసుకున్నారన్నారు.సిఎం జగన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలిపిరి పోలీసులకు వినతిపత్రంతో కూడిన ఫిర్యాదు అందజేశారు.

# పక్క రాష్ట్రాల మేనిఫెస్టోలోనూ మన పథకాలే

## ఒంగోలులో సామాజిక, సాధికార బస్సుయాత్ర - ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక ప్రజలు ఏపీలో కలవాలన్న ఆకాంక్ష : ఎంపి కృష్ణయ్య

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు అనూహ్యస్పందన లభిస్తుంది. ఒంగోలు జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సామాజిక బస్సు యాత్రకు ప్రజలు పోటెత్తారు. జై జగన్ అంటూ నినాదాలతో ఒంగోలు పట్టణం మార్మోగింది. వేలాది ప్రజల వ ధ్య సాగిన ఈ బస్సు యాత్ర జనసంద్రంగా మారింది. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఆద్యంతం ఇసుకేస్తే రాలనంత జనం మధ్య బస్సు యాత్ర విజయవంతమైంది. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి జగనన్నకు ఆశీస్సులు అందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలతో సాగిన ఈ బస్సు యాత్ర చరిత్రపుటంలోకి లికించబడింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యే ప్రసంగించారు. పేదప్రజలందరిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని స్పష్టం చేశారు. సామాజిక సాధికార అంటే పేదవాడి ఇంటికి కార్పొరేట్ వైద్యం అందించడమేనని, ప్రతి పథకం పేదవాని ముంగిటకు చేర్చుచూ దేశంలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో పేదవాడి బాగోగులు, పేద వాడి సంతోషమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్యులను పంపిస్తూ ఆరోగ్య పరీక్షలు చేయించి వ్యాధులను గుర్తించి తద్వారా వైద్యం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలిచి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు చంద్రబాబు అన్యాయం చేసి అసమానతలు, అఘాయిత్యాలు, దాడులు చేయించాడని, ఈ వర్గాలను జగనన్న తన గుండెల్లో పెట్టుకుని వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల్లో సామాజిక విప్లవానికి జగన్‌మోహన్‌రెడ్డి తెరతీశారని అన్నారు. పేదవారి పక్షాన జగనన్న నిలిచారని, గుడ్డకాచిముఖంపై వేయాలని చూస్తున్న చంద్రబాబు కూడా ఏ ఆసుపత్రి వెళ్లి వైద్యం చేయించుకున్న జగనన్న డబ్బులు ఇస్తున్నారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు 2.40లక్షల కోట్లు డీబీటీ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేసి అగ్రతాంబూలం వేశారని అన్నారు. నాలుగున్నర ఏళ్ల నుంచి ఒక నిజం పాలిస్తుంది. సామాజిక విప్లవం ఢమరిల్లుతోంది, మోసగాడు చంద్రబాబును నమ్మొద్దు అని హితవు పలికారు. రెండు దశాబ్దాల తరువాత ఏపీలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలు విదేశాలకు వెళ్లే విధంగా జగనన్న అనేక పథకాలు తీసుకువచ్చారని ఎంపీ కృష్ణయ్య కొనియాడారు. వెనుకబడిన వర్గాలు పైకి రావాలనే ఆకాంక్షలతోనే సీఎం జగన్ పేదలకు ఆస్తులు ఇస్తున్న ఏకైక నాయకుడిగా చరిత్రలో నిలిచారని అన్నారు. తాను వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నప్పుడు ఆ రాష్ట్ర ప్రజలు ఏపీలో అమలు చేస్తున్న పథకాలు విని ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

రాష్ట్ర విద్యావ్యవస్థ దేశానికి ఆదర్శమన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆపద్బాంధవుడిగా నిలిచారని రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు.

ఒకరికి కుటుంబంలో కుటుంబ పెద్దగా కుటుంబాన్ని బాగోగులు చూసుకునే పెద్దదిక్కుగా ఈనాడు నిలిచాడని అన్నారు.

# 100 కోట్లతో కోదాడ అభివృద్ధి

## రోడ్డు షోలో తెలంగాణ మంత్రి కెటిఆర్

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** కోదాడ నియోజకవర్గంలో మరొకసారి గులాబీ జెండా ఎగరాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరించాలి. డబ్బుల సంచులతో ఓటర్లను మభ్యపెట్టి లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్న నాయకులను అడ్డుకోవాలి. మల్లయ్యయాదవ్‌ను కోదాడలో గెలిపిస్తే బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ.100కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం కోదాడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. 24 గంటలు విద్యుత్ ఇవ్వడం లేదని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరారు. ఎక్కడ కరెంటు రావడం లేదో కాంగ్రెస్ నాయకులు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీ.చందర్‌రావులు తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో తమ వెంట వస్తే కరెంటు వచ్చేది .. రానిది చూపిస్తామని సవాల్ విసిరారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్ని అధికారంలోకి రాగానే ఒక్కటొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.400ల గ్యాస్ సిలిండర్‌ను రూ.1200లకు పెంచిందని, ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు. బీజేపీ ఒరగపెట్టింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కేసిఆర్‌తోనే సాధ్యపడుతుందన్నారు. కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ .. కోదాడలో పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాల, స్పోర్ట్స్ స్టేడియంను మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరగా అధికారంలోకి రాగానే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కేటీఆర్ కోరారు. అధికారంలోకి రాగానే హనుమంతరెడ్డి, శశిధర్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కోదాడలో బీసీ నాయకులను ఎదగకుండా అడ్డుకునేందుకు కొందరు బడా నాయకులు కుట్రలు పన్నుతున్నందున తిప్పికొట్టాలన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. రైతు భీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఢిల్లీ టూరిస్టులు చెప్తున్న మాటలు విని మోసపోవద్దన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. 24 గంటల కరెంటు కావాలా, 3 గంటల కరెంటు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే నాయకులు కావాలా, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే నాయకులు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. రోడ్ షోకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు హనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను దగా చేయటం తప్ప చేసిందేమిటి?

## - సొంతరాష్ట్రంలో బిసిలను గాలికొదిలేసిన ఆర్.కృష్ణయ్య

## - సిఎం జగన్‌కు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర లేఖ

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సొంత రాష్ట్రంలోని బిసిలను ఆర్.కృష్ణయ్య గాలికొదిలేశారని, ఆయనొక్కడి వ్యక్తిగత లబ్ధికోసం మీ కుట్రలోపావుగా మారిన ఎపి బిసిల్లో ఐక్యత చెడగొట్టేలాదిగ ఆయన జారారని పేర్కొంటూ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సిఎం జగన్‌కు రాసిన లేఖలోపేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో బిసిలకు అన్యాయం, దగా తప్పచేసిందేంటి? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిసిలు దిగువ ఇచ్చిన అంశాలకు ఆర్.కృష్ణయ్యగానీ, సిఎం జగన్‌రెడ్డిగానీ సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు.. కొల్ల రవీంద్ర తన లేఖలో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. రూ. 75,760 కోట్ల బిసి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించటం, ఆదరణ లాంటి 30కిపైగా బిసి సంక్షేమ పథకాలు రద్దు,రిజర్వేషన్లు 34శాతం నుంచి 24శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేయటం, 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల కబ్జా, అందులోఅత్యధిక భాగం బిసిలవే అని తెలిపారు.. 60వేలకు పైగా బిసి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయలేకపోవటం, 74 మంది బిసిలు హత్యగావించబడటం, వేల మందిపై తప్పుడు కేసులు పెట్టి, దాడులు చేసి వేధించటం, 13 బిసి భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేయటంపై సమాధానం చెప్పాలన్నారు.. అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దుకు సుప్రీం కోర్టుకు వెళ్లి చీవాట్లు తినటం,విదేశీ విద్య, పెళ్లికానుకలు, చంద్రబీమా వంటి పథకాలను రద్దుచేయటంపై సమాధానంచెప్పాలని కొల్లు రవీంద్ర తన లేఖలో డిమాండ్ చేశారు.. మద్యం ధరలు పెంచి నాసిరకమైన మద్యం పోసి 35లక్షల మంది ఆరోగ్యాన్ని పాడుచేసి, 30వేలమంది ప్రాణాలు తీసివారి భారనయల మంగళ్యాలు తెంచారన్నారు. మద్యం బాధితుల్లో అధికులు బిసీలేనని అన్నారు. ధరలు, చార్జీల బాదుడతో ఒక్కో కుటుంబంపై రూ.2.80 లక్షల భారం వేయటం, రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్స్



ఇవ్వకపోవటంతో కేంద్రం నిధులు రూ.16వేల కోట్లు పోయాయని, అదేవిధంగా 16 యూనివర్సిటీల్లో వీసీలుగా ఒక్కరే బిసి, మిగలిన వాటిలోసొంత సామాజిక వర్గంతో నింపటం, నామినేటెడ్ పదవుల్లో 90శాతం సొంత వర్గానికే ఇవ్వటం, సలహాదారుల్లో ఒక్క బిసి కూడ లేకుండా చేయటం, అమరావతిలో 10 ఎకరాల్లో జ్యోతిరావు పూలే విగ్రహం, మెమోరియల్ ఏర్పాటును రద్దుచేయటం, 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా, నిధులు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చటం, టిడిపికి చెందిన బిసి నేతలు అచ్చెన్నాయుడు, యనమల, చింతకాయల అయ్యన్న పాత్రుడు, కిమిడి కళావెంకట్రావు, కొల్లు రవీంద్ర, బీదా రవీంద్రయాదవ్, కాలవ శ్రీనివాసులు, బండారు సత్యనారాయణవర్తిలు ఉన్నారు.

# జనసేన కీలక నేతలు వైకాంగ్రెస్‌లో చేరిక

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనలో కీలక నేతలుగా వ్యవహరించిన ఆ పార్టీ కేంద్ర కార్యాలయ ఇంచార్జీ పసుపులేటి సందీప్, రాయలసీమ ప్రాంతీయ ఇంచార్జి పద్మావతిలు ఆ పార్టీని విడిచిపెట్టారు,బుధవారం వారు వైకాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సమక్షంవలో అధికార వైకాంగ్రెస్‌లో లాంఛనంగా చేరారు.వారికి పార్టీ కండువా సజ్జల కప్పారు.సాధారంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పవన్ ఒక స్వార్ధపరుడని,తన అవసరాల కోసం ఎందరినో బలిచేసారని ఆరోపించారు.హైదారాబాద్ భూకబ్జాలో కేసులలో ఏ1గా ఉన్న వ్యక్తిని జనసేన కమిటీలో పవన్ పెట్టారన్నారు.రాజకీయాల్లో మాట తప్పి,టీడీపీ కోసమే పని చేస్తున్నారన్నారు.టీడీపీ పంచన చేరి జనసేనను నమ్ముకున్న తమలాంటి వారిని ఆయన మోసం చేసారన్నారు.పార్టీలో రుక్మిణి అంటే పవన్‌కు భయం పవన్‌దన్నారు.నాదెండ్ల మనోహర్ ఎంత కుట్ర స్వాభావో,అతని పట్ల పవన్ వైఖరి అలా ఉంటుందన్నారు,ఆయన అసెంబ్లీకి వెళ్ళడం పవన్‌కు ఇష్టం లేదన్నారు.

# న్యాయవాద వృత్తికే కళంకం తెచ్చిన 'పొన్నవోలు' తీరు

## -టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శ

**అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పొన్నవోలు సుధాకర్ తీరు న్యాయవాద వృత్తికే కళంకం వచ్చేలా వ్యవహరిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు.అసలే కోతి, ఆపై కల్లుతాగి గంతులేస్తున్నట్టుగా ఆయన వ్యవహారం ఉందని రామయ్య వ్యాఖ్యానించారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పొన్నవోలు తన పరిధి దాటి మాట్లాడుతున్నారనానరు. ఏ అడ్వకేట్ జనరల్ కూడా బహిరంగంగా ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడం తాను చూడలేదన్నారు. అసలు ఏజీ వద్ద ఖాళీ పెట్టి ఉంటే దాని తాళం మాత్రం ఏఏజీ వద్ద ఉందన్నారు. అడ్వకేట్ జనరల్‌కు మన రాజ్యాంగంలో ఉన్నత స్థానాన్ని కల్పించారి, 175 మంది ఎమ్మెల్యేలు ఉంటే 176వ ఎమ్మెల్యేగా ఉంటారన్నారు. ప్రభుత్వానికి న్యాయపరమైన వ్యవహారాలను శాసన సభలో కూర్చొని తెలియజేసే అత్యున్నత అవకాశాన్ని రాజ్యాంగం కల్పిస్తే, ఈయన బహిరంగంగా ప్రెస్‌మీట్‌లుపెట్టి కరడుగట్టిన వైకాపా కార్యకర్తలా మాట్లాడుతున్నారన్నారు.. ఏఏజీ ప్రెస్‌మీట్ పెట్టాటానికి నిందితుడికి శిక్ష పెట్టటానికి ఏం సంబంధం ఉందని నిలదీశారు.. సంజయ్‌కు గైడ్‌లైన్స్ ఇవ్వాల్సింది పోయి ప్రెస్‌మీట్‌లు



పెడుతున్నారని అన్నారు. ఏజీ శ్రీరామ్‌కు పదవిని అలంకరణగా ఇచ్చి తన కాళ్ల దగ్గర కూర్చునే, తన జేబులో వ్యక్తి అయిన పొన్నవోలుకి ఏఏజీ పదవిని జగన్ కట్టబెట్టారని పేర్కొన్నారు. ప్రజలు జీతం ఇస్తుంటే, జగన్‌కు, వైకాపా పార్టీకి సేవ చేయటం, హైదరాబాద్, ఢిల్లీకి వెళ్లి ప్రెస్‌మీట్‌లు పెట్టటానికి ఏ అధికారం ఉంది? అంటూ వర్ల రామయ్య ప్రశ్నించారు. ఎంతో మంది మహానుభావులు అడ్వకేట్ జనరల్‌గా చేశారని, కానీ ఇంత దిగజారుడుతనంగా వ్యవహరించలేదనానరు. 'పొన్నవోలు' ప్రతి నాట్యానికి ఖరీదు కడుతున్నామని, ఆయన తప్పుడు కేసుల్లో కొట్టేసిందంతా కక్కిస్తామని ఇది గుర్తుంచుకోవాలని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దిక్కుతోచని స్థితిలో వైఎస్సార్సీ

## - రోజూ స్వచ్ఛందంగా లక్షలాదిమంది భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు

## - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతి నిధి: తెలుగుదేశం పార్టీ చేపట్టిన' భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమానికి వస్తున్న ప్రజాదరణ, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకుంటుంటే బులుగు మందకు నిద్ర కరువైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. మొన్నటి వరకు గడపగడపూ వెళ్లిన వైకాపా నేతల్ని ప్రజలు ప్రశ్నలు, నిలదీతలతో ఉక్కపోత పుట్టించారన్నారు.. కానీ టిడిపి నేతల వద్దకు స్వచ్ఛదంగా వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవటంతో అసహనంతో పిచ్చిపట్టినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక ఏ కుటుంబానికి ఏయే పథకాల ద్వారా ఎంత లబ్ది చేకూరుస్తామో చెబుతున్నామన్నారు..' మహాశకినత' పథకంలో భాగంగా ఆడబిడ్డ నిధిగా మహిళలకు నెలకు రూ.1500, 'తల్లికి వందనం'తో ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ ఏటా రూ.15వేలు,దీపం' పథకంతో ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, యువగళం కింద నిరుద్యోగ భృతితోపాటు 20లక్షల ఉద్యోగాలు, రైతులకు అన్నదాత పథకం కింద ఏటా రూ.20వేలు, ఇంటింటికీ మంచినీటి కుళాయి, బిసిలకు రక్షణ చట్టంపై అవగాహన కల్పిస్తుంటే వైకాపా ముఠాకు ఎందుకంత కోపం? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.. ప్రజలకు చేసే మేలు గురించి చెబుతుంటే ఎందుకు జగన్‌రెడ్డికి ఇంత అక్కసు? అని ప్రశ్నించారు.. ఇంకెన్నాళ్లు ఇలాంటి తప్పుడు ప్రచారాతో కాలం నెట్టుకొస్తారని నిలదీశారు.. తెలుగుదేశం పార్టీ నేతలు పార్టీ మేనిఫెస్టోని వివరిస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారే తప్ప, ఎక్కడా ప్రజలవ్యక్తిగత సమాచారం సేకరించటం లేదన్నారు. కానీ జగన్‌రెడ్డి ముఠా వలంటీర్ల ద్వారా కుటుంబంలోని ప్రతిఒక్కరి వ్యక్తిగత విషయాలు సైతం సేకరిస్తున్నారన్నారు.. వారి కుటుంబంలో వివాహేతర సంబంధాలు ఏమైనా ఉన్నాయా? అని తెలుసుకుంటూ వారిని బ్లాక్‌మెయిల్ చేసేయత్నం చేస్తున్నారన్నారు.. ఈ సమాచారం మొత్తాన్ని పీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ ద్వారా రామ్ ఇన్ఫోటెక్ కంపెనీకి రూ.270 కోట్ల ప్రజల సొమ్ము దోచిపెట్టి మరీ తరలిస్తున్నారని అన్నారు.. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. 'బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ'కి ప్రజల్లో ఆదరణ పెరుగుతుండటంతో జగన్‌రెడ్డి ముఠా వెన్నులో వణుకు మొదలైందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసే తప్పుడు పార్టీని 2024 ఎన్నికల తర్వాత బంగాళాఖాతంలో కలిపేయటం తథ్యం అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ రైల్వే డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్ళు రద్దయ్యాయి.నవంబర్27నుంచి డిసెంబర్4వ తేది వరకు రైళ్ళను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు ప్రకటించారు.నవంబర్27 నుంచి డిసెంబర్ 3 వరకు రద్దయిన రైళ్ళు ఇవే, గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్(17243),గుంటూరు- విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్(172239),మచిలీపట్టణం- విశాఖ ఎక్స్‌ప్రెస్(17219),. కాకినాడ- విశాఖ మెమూ స్పెషల్(17267),నవంబర్ 28 నుంచి డిసెంబర్ 4 వరకు రద్దైన రైళ్ళు ఇవే, రాయగడ- గుంటూరు ఎక్స్‌ప్రెస్(17244),. విశాఖ- గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్(17240) విశాఖ- మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్(17220),లు ఉన్నాయి.నవంబరు 27,28,29 డిసెంబర్1,2 తేదిల్లో వరో రెండు రైళ్ళను విజయవాడ రైల్వే డివిజన్ రద్దు చేసింది.విజయవాడ- విశాఖ(22702),విశాఖ-




విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్(22701) వాటిలో ఉన్నాయని డివిజన్ మేనేజర్ తెలిపారు. విజయవాడ డివిజన్ పరిధిలో భద్రత,మరమ్మత్తుల పనులు, ట్రాక్ విస్తరణ పనులు ముమ్మరం చేసారు.

# కృష్ణా జిలాల పంపిణీ నూతన విధి విధానాలపై వాయిదా

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిలాల పంపిణీ నూతన విధి విధానాలు అంశంపై విచారణను ట్రిబ్యునల్ రెండు నెలలు వాయిదా వేసింది,బుధ,గురువారాల్లో విచారణ జరగాల్సిఉంది. అయితే స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ ఫైల్ చేయాలని ఆదేశిస్తూ ట్రిబ్యునల్ ఆంధ్రా,తెలంగాణా రాష్ట్రాలను బుధవారం ఆదేశించింది.ఈ కేసు విచారణను వచ్చే ఏడాది జనవరి 22వ తేదికి వాయిదా వేసింది, తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పనుఃపంపిణీపై ట్రైబ్యునల్ విచాంణ చేయాల్సి ఉంది.అక్టోబరు 6వ తేదదిన కేంద్రం జారీ చేసిన విధి,విధానాలపై ఇరువర్గాల వాదనలు వింటూ విచారణ జరపాల్సిఉంది,ఈ క్రమంలో కేంద్రం జారీ చేసిన గెజిట్‌పై ఏఫీ ప్రభుత్వం బారత సర్వోన్నత న్యాయస్ధానాన్ని ఆశ్రయించింది.అయితే సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడంత కృష్ణా ట్రైబున్యల్‌ను ఆశ్రయించింది,ఈ అంశంపై సుప్రీం కోర్టు ఈ నెల29న ఆంధ్రప్రభుత్వం వేసిన పిటిషన్‌పై విచారణకు రానుంది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 23 నవంబర్, 2023 7



## బాబు బెయిల్ రద్దు చేయాలని
# లేఖ రాయొచ్చుగా చిన్నమ్మా!

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

ఎవరికీ బెయిల్ వచ్చినా పురంధేశ్వరి సంతోషిస్తా రని, కొందరికీ మాత్రమే బెయిల్ రద్దు చేయాలని కోరుకుంటారని, లేఖలు రాస్తుంటారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వ్యాఖ్యానిం చారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. దోచుకున్న దాంట్లో తనకు వాటా ఇచ్చే చంద్రబాబుకు బెయిల్ వచ్చిందన్న ఆనందంలో పుంరధేశ్వరి తేలిపోతున్నారన్నారు. అలాంటిది ఏమీ లేదంటే చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయగలరా అని పురంధేశ్వరిని ప్రశ్నించారు. చంద్రబాబు బెయిల్‌కే ష్యూరిటీ లేదని మరి ఆయన ప్రజల భవిష్యత్తుకు ఎలా గ్యారెంటీ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. బాబు వస్తే ఇంటింటికీ లక్షలు వచ్చి పడతాయని పచ్చ వర్గం ప్రజలకు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, మిగతా 11లో

బాబుకే లేదు ష్యూరిటీ మరి ప్రజల భవిష్యత్తుకు ఆయనెలా గ్యారెంటీ? మత్స్యకారులకు అండగా జగన్ ప్రభుత్వం : ఎంపీ విజయసాయి రెడ్డి



సంగం శరత్ థియేటర్ సమీపంలో జరిగిన ప్రమాదంలో గాయపడి సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను శాసన సభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గండి బాబ్జి పరామర్శించారు వారికి అందుతున్న వైద్యం ప్రమాద వివరాలను డాక్టర్లను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# క్రికెట్ ఫ్యాన్స్ ఆశలు గల్లంతు..



టి-20 మ్యాచ్‌కు సర్వం సిద్ధం 11లో

బ్లాక్ టిక్కెట్ల విక్రయాలు -భారత్ -ఆసీస్ టీ-20 మ్యాచ్ అమ్మకాల్లో అవకతవకలు...! -ఆఫ్‌లైన్ అమ్మకాల్లోనూ బ్లాక్ జరిగిందని విమర్శలు -ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తీరు దారుణం ... కలెక్టర్ పీఏదే కీలక పాత్ర? -ఐఏఎస్, ఐపిఎస్ స్వయంగా చెప్పినా మారని తీరు 11లో

# విశాఖలో స్కూల్ ఆటో ప్రమాదాలు



బడికి వెళ్తుండగా ఘోరం -సంగం శరత్ థియేటర్ వద్ద ఆటోను ఢీ కొట్టిన లారీ -ఎనిమిది మందికి గాయాలు... ఒకరి పరిస్థితి విషమం -ఆటో డ్రైవర్ తప్పిదమే ప్రమాదానికి కారణం -మధురవాడ-నగరంపాలెం రోడ్డులో బోల్తా పడిన స్కూల్ ఆటో -డ్రైవర్‌తో పాటు ఏడుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు -పంది అడ్డురావడంతో ఘటన -బడి ఆటో ప్రమాదాలపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు



11లో

## స్కూల్ ఆటో ప్రమాదంలో తప్పు ఎవరిదీ ?

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

స్కూల్ ఆటో ప్రమాదంపై నగరం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. బుధవారం ఉదయం 8 గంటలకు స్కూల్ ఆటో ప్రమాదానికి గురైందని వార్త నగరంలో ప్రతీ ఒక్కరినీ టెన్షన్ గురిచేసింది. స్కూల్ ఆటో , లారీని ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై నగర ప్రజానీకాం నుంచి పలు ప్రశ్నలు వెల్లుఎత్తుతున్నాయి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి అతి వేగంగా డ్రైవ్ చేసిన ఆటో డ్రైవర్ దా? మద్యం మత్తులో లారీ నడిపిన లారీ క్లీనర్ దా? ఉదయం 8 గంటల తర్వాత నగరంలోకి పెద్దలారీలను అనుమతించిన ట్రాఫిక్ పోలీసులదా? విద్యార్థుల రక్షణ పట్టించుకోని పాఠశాల యాజమాన్యందా?, ప్రైవేటు స్కూల్ బస్సులను ఆటోలను తనిఖీ చేయని రవాణాశాఖ అధికారులదా?. 15 మంది విద్యార్థులను ఒకే ఆటోలో పంపిస్తున్న తల్లిదండ్రులదా?. ఇప్పటికైనా సంబంధిత అధికార్లు కళ్ల తెరుస్తారా? అభం, శుభం తెలియని చిన్నారులు ప్రాణాలకు రక్షణేది? నడిరోడ్డుపై రక్తపు మడుగులో పడి ఆర్తనాదాలు చేసిన చిన్నారులు. దీనికి బాధ్యులెవరు?

# జగన్ ఒక నిజం... చంద్రబాబు ఓ అబద్ధం...



సామాజిక సాధికారత అనే మాట చెప్పడానికి జగన్‌కు తప్ప దేశంలో మరే నేతకు అర్హత లేదు : మంత్రి చెల్లుబోయిన -అభివృద్ధికి నిర్వచనం చెప్పే దమ్ము ఎవ్వరికి ఉంది.. సవాల్ : స్పీకర్ తమ్మినేని -ఉత్తరాంధ్రను అవమానించేలా చంద్రబాబు మాట్లాడితే సహించేది లేదు : మంత్రి సీదిరి -రాజ్యసభ సీట్లను చంద్రబాబు అమ్ముకుంటే, జగన్ తనని నమ్ముకున్న వారికి ఇచ్చారు : ఎంపీ మోపిదేవీ 11లో

## ప్రతి పక్షాల నుంచి రక్షణకే సాధికార యాత్ర
### -బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలరావు



విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రతిపక్షాల నుంచి ప్రజలను రక్షించుకునేందుకు మాత్రమే సామాజిక సాదికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని రాష్ట్ర బీసీ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలరావు పేర్కొన్నారు. దక్షిణ నియోజకవర్గంలో సామాజిక సాధికార యాత్రలో భాగంగా డైమండ్ పార్క్ మిగతా 11లో

# విశాఖ నగరం పచ్చని పర్యావరణం
## ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి అతీష్‌చంద్ర

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

విశాఖ నగరాన్ని పర్యావరణంతో కూడిన పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా ఎకో వైజాగ్ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని విశాఖ నగరం ఒక పచ్చని పర్యావరణమని విశాఖ అందాలకు చెట్లు ఆభరణం లాంటివని ప్రధానమంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన గ్రీన్ మై స్ట్రీట్ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 2వ జోన్ పరిధిలోని హనుమంతువాక జంక్షన్ వద్ద నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఏపీ యుఎఫ్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ జి లక్ష్మీ షా, జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత వర్మతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరంగా విశాఖ ఎంతో అనుకూలమైనదని సువిశాలమైన విశాఖ నగరానికి తీరప్రాంతం ఒక మణిహారమని విహారయాత్రికలు సందర్శకులు పర్యాటకులు విశాఖ నగరానికి ఎంతో మంది విచ్చేస్తూ ఉంటారని వాందరికీ మంచి పర్యావరణంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు జీవీఎంసీ చేస్తున్న ఈకో వైజాగ్ కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణ మొదలైన వాటికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విశాఖ అందాలు పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దడం ఇక్కడ పాలకులు మిగతా 11లో



## మావోయిస్టుల భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్న
# ఒడిశా రాష్ట్రం పోలీసు బలగాలు



8లో




8లో

## శిఖండి రాజకీయాలు మానండి... చంద్రబాబూ !
### ఎల్లో మీడియాకు వరుదు కళ్యాణి సవాల్

## విశాఖ కైలాసగిరి తవ్వకాలపై
# హైకోర్టు స్టేటస్కో
11లో

## సాయం కోసం ఎదురుచూపు ..
# తీరానికి చేరని ప్రభుత్వ వాగ్దానం
11లో

# దళారీ వ్యవస్థ లేని పాలనకు శ్రీకారం చుట్టిన నాయకుడు జగనన్న
### మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



11లో



## ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా టి-20 క్రికెట్ మ్యాచ్ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

### పటిష్ట బందోబస్తు ఏర్పాటు -మీడియా సమావేశంలో డీసీపీ-1 శ్రీనివాసరావు

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో గురువారం నిర్వహించనున్న ఇండియా, ఆస్ట్రేలియా టీ-20 అంతర్జాతీయ మ్యాచ్ నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు అలాగే ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్టు లా అండ్ ఆర్డర్ డీసీపీ-1 శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మాందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రాఫిక్ ఆంక్షల వివరాలను వెల్లడించారు. స్టేడియం కెపాసిటీ 28 వేల కావున మధురవాడ క్రికెట్ స్టేడియం కు 28 వేల మంది వస్తారనీ, అలాగే వారి వాహనాలు కూడా వేల సంఖ్యలో ఉంటాయని తెలిపారు. కాబట్టి మ్యాచ్‌తో సంబంధంలేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయాణించకుండా వేరే మార్గాలలో ప్రయాణించమని తెలియజేసారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే బస్సులు, ఇతర కమర్షియల్ వాహనాలు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం చేరి కుడివైపు తిరిగి బీచ్ రోడ్డు మీదుగా ప్రయాణించి ఋషికొండ, సాగర్ నగర్, జోడిగుడ్లపాలెం మీదుగా వెళ్ళవలెనని పేర్కొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే కారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొదలైనవి కార్ షెడ్ ముందు గల పెప్సీ కట్టింగ్ మీదుగా మిధులాపురి కాలనీ మీదుగా ఎంవివి సిటీ వెనుకగా వెళ్లిలా కాలేజీ రోడ్డు మీదగా ఎన్ హెచ్ -16 చేరుకుని నగరంలోకి వెళ్లాలనీ, లా కాలేజ్ రోడ్డు నుండి పనోరమ హిల్స్ మీదుగా ఋషికొండ మీదుగా నగరంలోకి వెళ్ళవచ్చునని పేర్కొన్నారు. నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు బస్సులు ఇతర కమర్షియల్ వాహనములు హనుమంతవాక నుండి ఎడమవైపు తిరిగి ఆరిలోవ బీఆర్టీఎస్ రోడ్డులో వెళ్లి అడవివరం వద్ద కుడివైపు తిరిగి ఆనందపురం మీదుగా వెళ్లాలని తెలిపారు. అలాగే. నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు మొదలైనవి హనుమంతవాక జంక్షన్ నుండి ఎడమవైపు తిరిగి అడవివరం మీదుగా ఆనందపురం వెళ్ళవచ్చు లేదా హనుమంతవాక జంక్షన్ లేదా విశాఖ వ్యాలీ జంక్షన్ లేదా ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి బీచ్ రోడ్ గుండా తిమ్మాపురం వద్ద ఎడమవైపు తిరిగి మారికవలస వద్ద ఎన్ హెచ్ -16 చేరుకోవచ్చున్నారు.

### క్రికెట్ మ్యాచ్ చూడడానికి వచ్చు వాహనదారులకు సూచనలు...

విశాఖ నగరం నుండి స్టేడియం వైపుకు వచ్చు వివిఐపి, విఐపి వాహనదారులు ఎన్‌హెచ్ -16 స్టేడియం వరకు ప్రయాణించి ఏ గ్రౌండ్, బి గ్రౌండ్, వి కన్వెన్షన్ గ్రౌండ్లలో వారి వారి పాసు ప్రకారం చేరుకోవాలని పేర్కొన్నారు. విశాఖ వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చు ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్‌హెచ్-16లో ప్రయాణించి స్టేడియం వద్ద గల హోల్డ్‌ఏజ్ హోం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చువారు కార్ షెడ్ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ చేరవలెను లేదా కార్ షెడ్ జంక్షన్ ముందు గల పెప్సీ కట్టింగ్ నుండి ఎడమవైపు తిరిగి మిధులాపురి కాలనీ మీదుగా వచ్చి ఎంవివి సిటీ డబల్ రోడ్డు, పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. నగరం నుండి లేదా భీమిలివైపు నుండి బీచ్ రోడ్డు మీదగా స్టేడియంకు వచ్చు వారు ఐటి సెజ్ మీదుగా వచ్చి ఎంవివి సిటీ డబల్ రోడ్డు చేరి పార్కింగ్ చేసుకోవాలన్నారు. నగరం నుండి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు ఎన్‌హెచ్-16లో రాకుండా బీచ్ రోడ్ లో వచ్చి ఐటి సెజ్ మీదుగా లా కాలేజీ రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి జురాంగ్ జంక్షన్ వద్ద కుడివైపుకు తిరిగి లా కాలేజ్ వద్దకు చేరుకుని పార్కింగ్ చేసుకోవాలన్నారు. పత్రికా విలేకరులు తమ వాహనాలను తమకు కేటాయించిన గేట్ నెంబర్ 10, 11 (శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద) పార్కింగ్ స్థలమునకు కార్ షెడ్ మీదుగా చేరుకొని పార్కింగ్ చేసుకోవాలన్నారు. మ్యాచ్ అనంతరం సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకున్న వాహనదారులు తిరిగి వెళ్ళేటప్పుడు విజేత సూపర్ మార్కెట్, కార్ షెడ్ మీదుగా ప్రయాణించాలని సూచించారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

### ఆరుగురు జూదరులు అరెస్ట్ -రూ.3,63,270లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్, ఎస్పి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు, ఎన్ఏడి, శాంతినగర్, ఎంఈఎస్ కాంట్రాక్ట్ ఆఫీస్ వద్ద పేకాట అడుతున్నారన్న సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథ్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది సదరు ప్రదేశంలో రైడ్ చేసి ఆరుగురిని అదుపులోనికి తీసుకున్నారు. ఈ మేరకు వారి నుండి రూ.3,63,270లు, 6 సెల్ ఫోన్స్, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనపరచుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం వారిని ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

## శిఖండి రాజకీయాలు మానండి చంద్రబాబూ..!

**భువనేశ్వరి, పురంధేశ్వరిలను ముందు పెట్టి బాబు నీచ రాజకీయాలు -ఎన్టీఆర్ వెన్నుపోటులో బాబుకు కత్తి ఇచ్చింది భువనేశ్వరి కాదా? -దమ్ము, ధైర్యం ఉంటే జగన్‌తో పోరాడండి -టీడీపీ అధినేతపై శ్రీమతి వరుదు కళ్యాణి ఫైర్ -ఇంట్లో ఆడవాళ్ల గురించి ఎందుకు మాట్లాడుతున్నారు? -భారతమ్మ కాలిగోటితో సరిపోని వ్యక్తులు ఆమెను విమర్శించడమా? -సూటిగా ప్రశ్నించిన వరుదు కళ్యాణి ఫైర్ -నాణేనికి రెండో వైపు చూపుతున్నది సాక్షి మాత్రమే -దమ్ముగా వైఎస్సార్ ఫోటో పెట్టుకుని నడుపుతున్నారు -దమ్ముంటే పచ్చ మీడియా బాబు బొమ్మ పెట్టుకుని రావాలి -అది మానేసి న్యూట్రల్ మీడియా అంటూ బిల్డప్పులెందుకు? -ముసుగు తొలగించండి.. నిజాయితీగా యుద్ధం చేయండి -ఎల్లో మీడియాకు వరుదు కళ్యాణి సవాల్ -ఇన్నర్ రింగ్ రోడ్డు స్కాంలో భువనేశ్వరికి మేలు చేయలేదా? -అయినా మేం ఏనాడూ దిగజారి మాట్లాడలేదు -ప్రెస్‌మీట్‌లో గుర్తు చేసిన వరుదు కళ్యాణి**

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మీడియాతో ఏం మాట్లాడారంటే శిఖండి రాజకీయాలు మానండి చంద్రబాబు.. ఈ రాష్ట్రానికి జగన్ శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉంటారని తెలిసి పనికి మాలిన వాళ్లు జగనన్న ఇంట్లో ఆడవాళ్ల గురించి మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. వైఎస్సార్సీపీ అధ్యక్షులు జగన్.. మీకు దమ్ముంటే ఆయనపై మాట్లాడండని రాజకీయ పోరాటం చేస్తున్నది జగన్ మీకు దమ్ము ధైర్యం ఉంటే ఆయనపై పోరాటం చేయండని మీకు నిజంగా దమ్ముంటే మీ భువనేశ్వరికూడా రాజకీయాల్లోకి వచ్చారు కదా.. ఆమెతో మాట్లాడించండని లేదంటే బ్రాహ్మణితో మాట్లాడించండని మేం ఏం సమాధానం చెప్తామో చూడండని భారతమ్మ కాలిగోటితో కూడా సరిపోని వ్యక్తులు ఈరోజు మాట్లాడుతున్నారని ఆకాశం లాంటి భారతమ్మ పై బురద జల్లాలంటే అగ్గికి ఆహుతి కావడం ఖాయం. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి చంపిన నాటి నుంచి చంద్రబాబుకు ఆడవాళ్లను అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేయడం అలవాటు. ఒక శిఖండిలా వెనకుండి ఆడవాళ్లను అడ్డుపెట్టి చంద్రబాబు బాణాలు వేస్తూ ఉంటాడని దానిలో భువనేశ్వరి, బ్రాహ్మణి, పురంధేశ్వరి లాంటి వాళ్లను వాడుకుంటున్నారని దమ్ముంటే చంద్రబాబు బొమ్మ పెట్టుకుని రండని జగన్ సాక్షి పత్రిక, ఛానల్ తనది కాదు అనలేదని వాటిని స్థాపించిందే జగన్ అని నాణేనికి ఆయన వైపు చూపించడానికే ఆయన వీటిని పెట్టారని దమ్ముగా వైఎస్సార్ బొమ్మ పెట్టుకుని వాటిని నడుపుతున్నారని ప్రస్తుతం సాక్షి పత్రికను జగన్ నడపడం లేదని ఆయన ప్రతిపక్ష నాయకుడు అయిన తర్వాత తన భార్యకు ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పజెప్పారని ఏబీఎన్, ఈనాడు, టీవీ5 మాత్రం ముసుగేసుకుని బాబుకు అనుకూలంగా నడుపుతున్నారని మీకు దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబు ఫోటో పెట్టుకుని నడపండని అది మానేసి న్యూట్రల్ మీడియా అంటూ బిల్డప్పులెందుకు..? చంద్రబాబు స్కాం గురించి, దోపిడీ గురించి ఆ మీడియా ఏనాడన్నా రాసిందా? పచ్చ మీడియాతో తనకు సంబంధం లేదని చంద్రబాబు, టీడీపీ నాయకులు ఎవరైనా చెప్పగలరా? ముసుగు తొలగించండి.. నిజాయితీగా యుద్ధం చేయండి. ఇలాంటి శిఖండి రాజకీయాలు మానండని ఎన్టీఆర్‌ను వెన్నుపోటులో కత్తి అందించిందే భువనేశ్వరే అని ఆమె ఆరోపించారు. ఇలాంటి అడ్డగోలు ఆరోపణలు భారతమ్మపై చేయడం సమంజసం కాదని చంద్రబాబు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిస్తే ఆ వెన్నుపోటుకు కత్తి అందించింది భువనేశ్వరిని ఇన్నర్ రింగ్ రోడ్ స్కాంలో భువనేశ్వరికి హెరిటేజ్ లబ్ది చేకూర్చలేదా? హెరిటేజ్ అధినేతగా భువనేశ్వరిగారే కదా ఉన్నది.. ఆమె కోసమే ఆ స్కాం చేశారా? ఇలాంటి అక్రమాలు ఎన్నో ఉన్నా మేం ఏనాడూ దిగజారి మాట్లాడలేదన్నారు.

## మహాశక్తి పథకం అమలు కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

### మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు

మునగపాక నవంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో మహశక్తి పథకం అమలు కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో మూలపేట పంచాయితీ గంగాదేవి పేట గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొడ్డి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా రూపొందించిన మేనిఫెస్టోను ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర అభివృద్ధికి నవరత్నాలు సమకూర్చేటట్లు అనుభవం కలిగిన వ్యక్తి చంద్రబాబు అని ఆయన సీఎం అయితే రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆదారి జగ్గారావు నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉల్లంగిల గోవింద్, మండల బీటీడీపీ ఇంచార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ పి.రాజు నాయుడు, రాపేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన అధికారంలోకి రావడం ఖాయం

### - ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి

రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి అన్నారు. బుధవారం అల్లూరి సీతా రామ రాజు జిల్లా రాజవొమ్మంగి మండలం ఎబికాలనీ గ్రామంలో బాబు ష్యూరిటీ..భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి జెండాను నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి ఎగురవేసారు. మండల జనసేన అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన జనసేన జెండాను సుంకర కృష్ణవేణి ఎగురవేసారు. కృష్ణవేణి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. ప్రజల ఆస్తిపత్రాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫొటో ఉండటం ఏమిటన్నారు. రాష్ట్ర రాజధానిపై నేటికీ స్పష్టత లేదని కృష్ణవేణి ఆరోపించారు. రాష్ట్ర టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు గొర్లె సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షురాలు కారం పోశమ్మ మాట్లాడుతూ ఈప్రభుత్వంలో పూర్తి కాని భవనాలు రాబోయే టిడిపి ప్రభుత్వంలో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి టిడిపి అధికా రంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల బ్రోచర్లని ఇచ్చి వంతల రాజేశ్వరి వివరించారు. కార్యక్రమంలో సుంకర కృష్ణవేణి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గొర్లె సునీత, నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షురాలు కారం పోశమ్మ, టిడిపి నియోజకవర్గ యువజన అధ్య క్షులు మఠం విజయ్‌భాస్కర్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, కొప్పిలి శ్రీనివాస్‌రెడ్డి, బారంగి అనుదీప్, ముప్పన సావిత్రి, జెట్టి మధు, యంపిటిసిలు మీనవల్లి సుబ్బారావు, నల్లా సత్యనా రాయణ, జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, బిజెపి జిల్లా సెక్రటరీ ఈరోజు స్వప్నకుమారి, నియోజకవర్గ జనసేన టిడిపి సమన్వయకర్త కుర్ల రాజశేఖర్‌రెడ్డి, కాకి స్వామి, కొచ్చా లోకేష్, టిడిపి, జనసేన శ్రేణులు సుంకర వీరభద్రరావు, గోవింద లక్ష్మి, కోటిలింగ వీరబాబు, కొచ్చా రాంబాబు, పెదిరెడ్ల సత్తిబాబు, మరిచర్ల శ్రీను, రెడ్డి రమణ, కాకర శంకురయమ్మ, కోసూరి బాబూరావు, జనుమూరి రాజబాబు, మొండెం రాజు, గట్టు మాణిక్యం, పాపోలు శ్రీను, దుర్గాప్రసాద్, కుంజం సిద్ధు, శారపు వెంకట్రాయుడు, జయరాం భారీ ఎత్తున ఇరుపార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై సైసై..అధికారుల తీరుపై నైనై!

### నిర్లక్ష్య అధికారుల తీరుమారాలి : సర్వసభ్యసమావేశంలో ఎంపిపి

కొయ్యూరు, నవంబర్22, ప్రభాతవార్త



ప్రజాసమస్యల పరిష్కారానికై రాజీపడబోమని, నిర్లక్ష్య అధికారుల తీరుమార్చుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని ఎంపిపి బడుగు రమేష్ హెచ్చరించారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో మండలసర్వసభ్యసమావేశం హాట్‌హాట్‌గా సాగింది. ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమానికి సైతం కొంతమంది అధికారులు డుమ్మాకొట్టడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేసారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేస్తేనే ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు ప్రజలకు చెంతకు చేరుతాయన్నారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నా రన్నారు. దీనివలన ప్రభుత్వ కార్యక్రమాలు విఫలమవుతున్నాయన్నారు.గడపగడపకు, సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులవివరాలను జిల్లాకలెక్టర్‌కు నివేదించనున్నట్టు ఎంపిపి తెలిపారు. సిడిపిఓ విజయకుమారి ప్రతీ కార్యక్రమానికి గైర్హాజరవడంపై వైస్ ఎంపిపి అప్పన్న వెంకటరమణ, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు విస్మయం వ్యక్తంచేసారు. పిహెచ్‌సిల వైద్యాధికారులు తీరు మెరుగుపడాలన్నారు. ఆసుపత్రులకు వచ్చిన రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆశావర్కర్లు, సిహెచ్‌డబ్ల్యులతో నైట్‌డ్యూటి పేరుతో వెట్టిచాకిరి చేయించరాదని ఎంపిపి హుకుం జారీ చేసారు.ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉంచాలని, అంబులెన్సులు రోగులకు అందుబాటులోనికి తేవాలన్నారు. ముఖ్యంగా అధికారులు సాకులు చెప్పడం మానుకోవాలన్నారు. అధికారులు సొంతనిర్ణయాలు తీసుకోవద్దని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ కొంతమంది అధికారుల తీరును తప్పుబట్టారు. ప్రజాసమస్యల పరిష్కారానికి సహకరించాలని హితవు పలికారు. పాతపాడిలో తాగునీటిలో నాణ్యత సమస్యకారణంగా కిడ్నీరోగాలబారిన గ్రామస్థులు పడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకుజెడ్పీటిసి వారానూకరాజు ఆదేశించారు. రావణాపల్లిలో వీధిరోడ్డుమధ్యలో విద్యుత్‌స్థంభాలు ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సరిచేయాలని వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ కోరారు. అలాగే వివిధశాఖల మండలస్థాయి అధికారులు తమశాఖల పరిధిలోని పనుల వివరాలను తెలిపారు. ఎస్ఎంఐఈఇ రామకృష్ణ ప్రోటోకాల్ పాటిం చలేదంటూ శరభన్నపాలెం ఎంపిటిసి సోమగాంధీ లేవనెత్తిన సంధర్భంగా సభలో ఇరువురుమధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. కాగా స్థానిక సమస్యలపై చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, బకులూరుసర్పంచ్ పొట్టికశ్రీను తదితరులు ప్రశ్నలు సంధించారు.


**సూపర్ సర్పంచులకు ఎంపిపి రమేష్ చురక :**

కాగా సర్వసభ్యసమావేశంలోనికి నిబంధనల మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పా ఇతరులెవరూ రారాదని, అటువంటిది కొంతమంది సూపర్ ప్రజాప్రతినిధులు సమావేశంలోనికి వస్తున్నప్పటికీ స్థానికసమస్యలను మాత్రం ప్రజాప్రతినిధులతోనే అడిగించాలని, సూపర్‌లు అడగడం సర్వసబ్యసమావేశ నిబంధనలకు విరుద్ధమన్నారు. మొత్తంమీద గత సమావేశాలకు భిన్నంగా ఈసారి ప్రజాప్రతినిధులు అందరూ అధికారులతీరుపై విరుచుకుపడటం కనిపించింది. కార్యక్రమంలో వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, చింతపల్లిఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, ఎంపిడిఓ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు, ఎంఇఓ రాంబాబు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ, ఎస్ఎంఐజెఇ రామకృష్ణ, విద్యుత్‌శాఖ ఎఇ నాగేశ్వరరావు, హౌసింగు ఎఇ పాపాయమ్మ, ఎపిఓ రాజు, ఎపిఎం గాంధీ, వెటర్నరీడాక్టర్ రాజేష్, డౌనూరు,రాజేంద్రపాలెం,కంఠారం పిహెచ్‌సిల వైద్యాధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయకార్యదర్శులు పాల్గొన్నారు.

## తప్పని డోలీమోతలు..తీరని'వెతలు'..!

### - గర్భిణీని నాలుగుకిలోమీటర్లు మోసిన కొత్తపల్లి గిరిజనులు

కొయ్యూరు, నవంబర్22, ప్రభాతవార్త



ఎన్నాళ్లు వేచిచూసినా, ఎన్నేళ్లు ఎదురుచూసినా తమకు రహదారి కష్టాలుమాత్రం తీరడంలేదని మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ గిరిజనులు వాపోతున్నారు. గర్భిణీలను ప్రసవాలకు తరలించడానికి డోలీమోతల వెతలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. బుధవారం మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, కొత్తపల్లి గ్రామానికి చెందిన నిండుగర్భినీ కొర్రాత్రిష ప్రసవవేదనతో బాధపడుతుండగా, కుటుంబీకులు , గ్రామస్థులు చేసేదిలేక ఆమెను డోలీమోతతో నాలుగుకిలోమీటర్లు దూరంమేర మోయక తప్పలేదు. తమగ్రామానికి రోడ్డుసదుపాయం ఉంటే ఇటువంటి కష్టంఉండేదికాదని గ్రామస్థులు కొర్రాత్రినాథ్, కొర్రాసుందర్రావు, కె.సత్తిబాబు, జి.శ్రీను, ఎం.నగేష్, కె.శ్రీను, బి.సింహాచలం, తదితరులు ఆవేదన వ్యక్తంచేసారు.



## వీధిరోడ్డుపై 'విద్యుత్‌స్థంభం'..!

### - రావణాపల్లి గ్రామస్థుల నెత్తిన కరంటు గండం

కొయ్యూరు, నవంబర్22, ప్రభాతవార్త

వీధిరోడ్డు మధ్యలో విద్యుత్‌స్థంభం ఉండటంతోపాటు విద్యుత్‌వైర్లు వేలాడుతుండటంతో తమకు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందోనంటూ? మండలంలోని రావణాపల్లి గ్రామస్థులు భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. వీధిరోడ్డుమధ్యలో స్థంభం ఉండటంవలన రాకపోకలకు ఇబ్బంది కలగడం ఒక ఎత్తైతే, విద్యుత్‌వైర్లు అస్థవ్యస్థంగా ఉండటంతో గ్రామస్థులకు విత్యుత్‌ఘాత ప్రమాదం పొంచి ఉన్నట్టుందని భయపడుతున్నారు. దీనిపై విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి సరిచేయాలని ప్రజలు కోరుతుండగా, ఈ విషయాన్ని బుధవారం సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపిపి అప్పనవెంకట రమణ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాగా సరిచేస్తామని విద్యుత్‌శాఖ ఎఇ నాగేశ్వర్రావు హామీ ఇచ్చారు.

## వివేకానంద సంస్థలో సత్తియ్య జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు

జగదాంబ, నవంబర్ 22, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడఅప్పారావు తండ్రి సూరాడ సత్తియ్య జ్ఞాపకార్థం సంస్థ వద్ద పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్, కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి.రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సదర్భంగా శ్రీఅద్వైరాట్ అప్పలాచార్య బృందం, కూటమి సభ్యులు సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మా తండ్రి కీర్తిశేషులు సూరాడ సత్తయ్య జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. రావన్న గారి కూటమి సభ్యులకు భోజనాలు, వస్త్రదానం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అప్పారావు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

పాడేరు,నవంబర్22,ప్రభాతవార్త:

ఆంధ్రా-ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను ఒడిశా రాష్ట్ర పోలీసు బలగాలు బుధవారం స్వాధీనం చేసుకున్నారు.ఆంధ్రా-ఒడిశా మత్తిలి పోలీస్ స్టేషన్ కిరిమితి, తులిసీ అటవీ ప్రాంతాల్లో ఈ డంప్ బయటపడినట్టు తెలుస్తోంది.పోలీసు బలగాలు స్వాధీనం చేసుకున్న ఈ డంప్‌లో భారీ పేలుడు సామగ్రి లభ్యం కావడంతో పోలీస్ బలగాలు ఆశ్చర్యం వ్యక్తంచేసారు.ఈ డంప్‌లో దేశవాళీ తుపాకీ,150 జిల్టన్ స్టిక్,13 మందు పాతర్లు, వైర్లు లభ్యమయ్యాయి. మావోయిస్టులు భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుకుని ఈ డంప్‌ను భద్రపరిచినట్టు తెలుస్తోంది.

## పథకాల అమలు ప్రదర్శన బోర్డు ఆవిష్కరణ



పాడేరు,నవంబర్22,ప్రభాతవార్త:

చింతలవీధి సచివాలయంలో సంక్షేమం,అభివృద్ధి పథకాల అమలు ప్రదర్శన బోర్డును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు మండల శాఖ అధ్యక్షులు సీదరి రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, ఎఎంసి చైర్మన్ తూటంగి సూరిబాబు, స్థానిక సర్పంచ్ సీతమ్మ, ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి, తదితరుల చేతులమీదుగా ఆవిష్కరించారు. సచివాలయం సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఫారెస్టుశాఖ దాడులు-అక్రమ కలప పట్టివేత

కొయ్యూరు, నవంబర్22, ప్రభాతవార్త



చింతవానిపాలెంశివారులో కొయ్యూరు ఫారెస్టుసెక్షన్ అధికారులు బుధవారం దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల్లో స్మగ్లర్లు తరలించడానికి సిద్దంగా రహస్యంగా దాచిన 9బండారు కలపదుంగలు ఫారెస్టుఅధికారులకు పట్టుబడగా, వాటిని కాకరపాడు ఫారెస్టు కార్యాలయానికి తరలించారు. ఈ సంధర్భంగా కొయ్యూరు ఫారెస్టుసెక్షన్ అధికారి సింహాద్రి మాట్లాడుతూ-అక్రమంగా కలప తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు ఫారెస్టుసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యు.చీడిపాలెంలో 'వై నీడ్స్ ఎపి జగన్'

కొయ్యూరు, నవంబర్22, ప్రభాతవార్త



మండలంలోని యు.చీడిపాలెంలో వైసిపి నేతలు 'వై నీడ్స్ ఎపి జగన్' కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఎంపిపి బడుగురమేష్, పార్టీఅధ్యక్షుడు జల్లిబాబులు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, వైసిపినేతలు గాడిసత్యనారాయణ, స్థానిక సర్పంచ్ దడాలరమేష్, పాటిశేఖర్, తదితర నేతలు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మరలా రాష్టానికి జగనే సిఎంగా ఎందుకుకావాలో? వివరించారు. ప్రస్తుతం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపథకాలను ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు.

## అయ్యప్పల మహా సంగమానికి పక్కా ఏర్పాట్లు

జగదాంబ, నవంబర్ 22,ప్రభాతవార్త



శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేవాట్రస్టు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ పర్యవేక్షణలో ఈనెల 24 నుండి 26వ తేఈ వరకుజరగనున్న అయ్యప్ప మహా సంగమం కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అయ్యప్ప మహా సంగమం పూజాకోర్ కమిటీ చైర్మన్ ఎం.కిష్టయ్య తెలిపారు. శంకరమఠంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయు గ్రౌండ్‌లో ఈనెల 24 వవ తేదీన స్థల శుద్ధి, గోపూజ కార్యక్రమం, 25న ఉదయం 5.30 గంటలకు గణపతి హోమంతో ప్రతేయక పూజలు ప్రారంభం అవుతాయన్నారు. సాయంత్రం 6 గంటలకు విలక్ పూజా మహోత్సవం జరుగుతుందన్నారు. 26 తెల్లవారుజాము వరకు కేరళ నుంచి వచ్చిన మే శాంతిలు, తంత్రిలు మలాళంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. 26న తెల్లవారుజామున గణపతి హోమంతో పూజలు ప్రారంభమవుతాయన్నారు. అయ్యప్పస్వాములకు , భక్లుకు ఎటువటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. మహిళలకు, వృద్ధులకు, విఐపిలకు ప్రత్యేకంగా క్యాలైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ట్రస్టు చైర్మన్ డా.పైలా ఆదిమోహన్ రెడ్డ మాట్లాడుతూ మూడురోజులపాటు అత్యద్భుతంగా జరిగే ఈ మహాసంగమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యఆదాలు తెలిపారు. శంకరమఠంలో అయ్యప్ప భక్తులకు రపతిరోజు అందచేసే నిత్యాన్నప్రసాద వితరణ 25,26 తేదీల్లో జరగదని వివరించారు. ఎయు గౌండోల 25,26 తేదీల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నాం భోజనం, రాత్రి అల్పాహారం భక్తులకోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రస్టు అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాసంగమానికి హాజరయ్యేభక్తులకు, స్వాములకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రస్టు కార్యవర్గం, స్వాములు పాల్గొన్నారు.

## క్షతగాత్ర విద్యార్థులను పరామర్శించిన సీతారాం

జగదాంబ, నవంబర్ 22, ప్రభాతవార్త



నగరంలోని సంగం-శరత్ జంక్షన్లో బుధ వారం ఉయం బేతని స్కూల్‌కి ఆటోలో వెళ్తున్న విద్యార్థులు ఆటో ప్రమాదంలో తీవ్రగాయాలతో క్షతగాత్రులైన ఎ.హాసిని ప్రయ,డిజి గాయత్రి, బిలక్ష్య, తదితర విద్యార్థులను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండుసీతారాం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యం అందిస్తున్న వైద్యులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వారి ఆరోగ్య విషయంపై అడిగి తెల్సుకున్నారు. డా.సీతారాం మాట్లాడుతూ దేవుని ఆశీర్వాదాలతో పెద్దప్రమాదం తప్పిందన్నారు. క్షతగాత్రులైన పిల్లలు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. పట్టణప్రంతాల్లో ఆటోలు, భారీ వాహనాలు పరిమితిని మించి స్పీడ్‌తో వాహనాలు నడపడం ప్రాణాంతకంగా మారుతున్యాన్నారు. వాటినిరోధానికి ట్రాఫిక్ పోలీసులు, జిల్ల రవాణాశా ఖాధికారులు సమన్వయంతో విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్టు తెలిపారు. క్షతగాత్ర విద్యార్థులను పరామర్శించి వారిలో మహారాణి పేట మండల విద్యాశాఖాధికారి పైడపు నాయుడు, జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి ఎ.ఆనంద్ పాల్గొన్నారు.

## మండలంలో 53 విఓలకు ఆడిట్ పూర్తి : జేమ్స్



రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య పరిధిలో గల 59 విఓల రికార్డుల ఆడిట్‌లో భాగంగా బుధవారం 53 విఓల ఆడిట్ పూర్తి అయ్యిందని ఏపియం జేమ్స్ తెలిపారు. ఇంకా ఆరు విఓలకు రికార్డులను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబరు 30 తేదీ వరకూ విఓల పరిధిలో జరిగిన నగదు లావాదీవీలు, జమాఖర్చులు, జనరల్ లెగ్జర్, లోన్‌లెగ్జర్, తీర్మాన పుస్తకం, రశీదులు, ఓచర్లు అన్నీ ఆడిట్ చేసారు. ఏపియం జేమ్స్, ఎల్.సిలు శాంతిరాజు, యస్.రామాంజనేయులు ఆడిట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, సిసిలు పూర్ణిమ, కాసులమ్మ, నానిబాబు, సూర్యనారాయణ, సిబ్బంది రాజశేఖర్ 53 విఓలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఉపాధ్యాయులకు శిక్షణ

రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త



మండల విద్యాశాఖ కార్యాలయ మీటింగు హాలులో బుధవారం లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రామ్ (ఎల్.ఏ.పి) పై శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ బొడారపు కృష్ణ వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఏవిధంగా బోదన చేయాలనే అంశాలపై ఉపాధ్యాయులకు వివరించారు. రిసోర్స్ పర్సన్ కె.ఆర్.వినయ మాట్లాడుతూ విద్యార్థులకు ఒక రోజు పాఠ్యాంశాల బోధన, రెండో రోజు చదివించడం, రాయించడం వంటి అంశాలను వివరించారు. 6,7,8 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు తెలుగు, ఆంగ్లంపై ఎల్,ఏపి కార్యక్రమం పూర్తయ్యింది. 23, 24 తేదీల్లో లెక్కలు, గణితం, ఫిజికల్ సైన్స్, సోషల్‌పై శిక్షణ ఉంటుందని యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి అన్నారు. యంఇఓ.2 సూరయ్యరెడ్డి, రిసోర్స్ పర్సన్లు బొడారపు కృష్ణ, కె.ఆర్.వినయ, జె.డి.యస్. విజయ కుమారి, కె.భవాని, సిఆర్పీ నీలాద్రి విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సమగ్రశిక్ష ఉద్యోగుల ఆందోళన

**కశింకోట, నవంబరు 22 ప్రభాతవార్త**



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బయ్యవరం వద్ద సెయింట్ జాన్స్ పాఠశాల వద్ద మోకాళ్ళపై వినూత్న ఆందోళన చేపట్టారు. యూనియన్ నాయుకులు పి.వెంకటరావు, జి.సంతోష్ కుమార్, జి.నాగేశ్వరరావు,మహమ్మద్ అక్బర్‌ఖాదర్, ఆర్.రవి,సిహెచ్ విజయ,డి.జాన్సి,తట్టా కృష్ణ తదితరులు ఉమ్మడి జిల్లాలో 2700 మంది సర్వశిక్ష సిబ్బంది సనిచేస్తున్నారని వారి సమస్యలు పరిస్కారం ఇచ్చిన హామీలలో ప్రభుత్వం విఫలమయిందని ఆవేదన వ్యక్తం చేసారు.గత మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని ఉద్యోగ భద్రత హామీ అమలు చేయలేదని ఇతర సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన చేపట్టారు.తమ సమస్యలు పరిస్కారం కోరుతూ ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది అదే సమయంలో అక్కడికి వచ్చిన అనకాపల్లి విద్యాశాఖ అడిషనల్ డైరక్టరు రవికుమార్ కారులో వస్తుండగా ఆయనకు తమ సమస్యలు మొరపెట్టుకునేందుకు ప్రయత్నం చేసారు.అయితే ఎడిషనల్ డైరక్టరు రవికుమార్ కారు ఆపకపోవడమే కాకుండా దౌర్జన్యంగా కారును పోనీయమని డ్రైవరును ఆదేశించమని కారు ముందుకు వెళ్ళడంతో ఎంఐఎస్ కోఆర్డినేటర్ జాన్సీ కాలుపై వెళ్ళడంతో కారు చక్రం ఎక్కడంతో గాయపడింది. అయినప్పటికీ కారు ఆపకుండా ముందుకు వెళ్ళిపోగా తిరిగి వచ్చినప్పుడు ఎడి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేసారు. నిరసనకారులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏడి పైన కారుతో ప్రమాదానికి కారకుడైన డ్రైవరుపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఆందోళన తెలుసుకున్న కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి పిదప ఆందోళనకారులు ఫిర్యాదు చేస్తే ఎడిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అపోలోలో అధునాతన రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్

**అల్లిపురం, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఆరోగ్య సంరక్షణలో మరో కొత్త శకానికి నాంది పలుకుతూ అపోలో క్యాన్సర్ సెంటర్ చెన్నా దక్షిణాసియాలో మొట్టమొదటి సైబర్‌నైఫ్ ఎస్ 7 ఎఫ్రెం రోబోటిక రేడియో సర్జరీ సిస్టమ్ ని పరిచయం చేసింది ఇందులో భాగంగా క్యాన స్ర్ కాన్యర్ కాని కణితలకు ఖచ్చితమైన చికిత్సా విధానాన్ని అందిస్తోందని సీనియర్ కన్సల్టెంట్ రేడియోషన్ ఆంకాలజీ డాక్టర్ మహదేవ్ పోతరాజు చెప్పారు. సైబర్‌నైఫ్ సిస్టమ్ ప్రవేశం కా న్యర్ సంరక్షణ టెక్నాలజీలో ఒక గొప ్ప క్షణాన్ని సూచిస్తుందని దక్షిణాసియాలో ఈ అద్భుతమైన టెక్నాలజీని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ అపోలో క్యాన్సర్ సెంటర అవడం ద్వారా ఇది కొత్త మైలురాయిని చేరుకుందన్నారు సైబర్‌నైఫ్ ఎస్ 7ఎప్ఐఎం సిస్టమ్ అనేది క్యాన్సర్ కాని కణితలకు రేడియోషన్ ధెరపీని సూచించే ఇతర పరిస్థితులకు నాన్ ఇన్వాసివ్ చికిత్స ఇది మొదడు ఊపరితిత్తులు వెన్నెముక ప్రోస్టేట్ పొత్తికడుపు క్యాన్సర్‌లతో సహా శరీరం అంతటా ఉన్న పరిస్థితుకు చికిత్స చేయడానికి ఉపయోగించబడుతుందన్నారు. శాస్త్రచికిత్స చేయలేని లేదా శాస్త్ర _చికిత్స ద్వారా సంక్లిష్టమైన కణితులు ఉన్న రోగులకు శస్త్రచికిత్స కు ప్రత్నామ్నాయంగా ఉండవచ్చునని చెప్పారు. గతంలో రేడియోషన్‌తో చికిత్స పొందిన రోగులు మెటాస్టాటిక్ గాయాలు లేదా పునరావృత్త క్యాన్యర్‌లు ఉన్నవారు కూడా సైబర్‌నైఫ్ చికిత్సను పొందవచ్చునని వివరించారు.

## ఉపాధి వేతనదారుల సంఖ్యను పెంచాలి : ఏపిఓ

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ క్షేత్రస్థాయి సిబ్బంది సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏపిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలన్నారు. బ్యాంకు లింకేజీ సమస్యలను పరిష్కరించాలన్నారు. హార్టీకల్చర్ సర్వేవల్ పూర్తి చేయాలన్నారు. గత ఉపాధిహామీ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలుసుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, లక్ష్మమ్మ, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఎంఎంల్ బాల్స్ విడుదల

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**



దోమలను లార్వా దశలోనే నివారించేందుకు రూపొందించిన యం.యల్.ఆయిల్ బాల్స్‌ను దూసరపాము చెర్వులో బుధవారం సర్పంచ్ చీడి శివ, ఏయంఒ ఎస్.వెంకటేశ్వరరావు వదలటం జరిగింది. నీటి నిల్వ ఉండే ప్రాంతాల్లో గంబూజియా చేపలకు బదులుగా ఈ బాల్స్‌తో కొత్త కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని వెంకటేశ్వరరావు అన్నారు. సర్పంచ్ చీడి శివ, ఏయంఒ ఎస్.వెం కటేశ్వరరావు, రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యులు డా.కె.ఉషశ్రీ, డా.సుష్మ, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, యంటియస్ పల్లాల సోమరాజురెడ్డి, హెల్త్‌అసిస్టెంట్లు సాగిన లక్ష్మయ్య, చింతల నానిబాబు, యం.యల్.హెచ్.పి రామారావు, ఏఎన్ఎంలు సుజాత, కృష్ణవేణి, వలంటీర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## సమాజ్‌వాది పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జిగా డా.జాలాది విజయ

**- నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు**

**జగదాంబ, నవంబర్ 22, ప్రభాతవార్త**



సమాజ్‌వాదీ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జిగా డాక్టర్ జాలాది విజయను నియమించినట్టు సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఉదయం ద్వారకా నగర్ పౌరగ్రంధాలయంలో జరిగిన సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్‌యాదవ్ 84వ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా నియమామక పత్రంను డా.జాలాది విజయకు అందచేసారు. ఆయన మాట్లాడుతూరామ్‌మనోహార్ లోహియా సిద్ధాంతాలు,స్ఫూర్తితో దేశంలో ఏర్పాటైన తొలి పార్టీ ఇదే అన్నారు. ఉత్తరప్రదేశ్ 82 స్థానాలు వున్న పెద్ద రాష్టమన్నారు. తాను రాష్ట్ర అధ్యక్షుడిగా రెండు నెలలుగా వ్యవహరిస్తున్నానన్నారు. రాష్ట్రంలో అన్ని అసెంబీ స్థానాల్లో ఆర్టీ నిర్మాణం చేస్తామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు.ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జిగా నియమితమైన డా.జాలాదివిజయ మాట్లాడుతూ 600 ఎమ్మెల్యే స్థానాలను నియమించడానికి తనకు ఈ పదవిని ఇచ్చిన అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లుకి ధన్యవాదాలు తెలిపారు. శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ లోకేష్, వర్మ, నారాయణరావు, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో త్రినాథరావు చేరిక

**జగదాంబ, నవంబర్ 22,ప్రభాతవార్త**



ప్రధాని మోదీ పాలన నచ్చి బిజెపిలో ఆలిండియా సంచార జాతుల వైస్‌ప్రెసిడెంట్, స్వేర్ మార్షల్ ఆర్ట్స్ స్టేట్ వైస్-ప్రెసిడెంట్ కొత్తవలస మండలం దాసరవాని పాలెంకు చెందిన ఎం.త్రినాథరావు బుధవారం శృంగవరపుకోట నియెజకవర్గం కో -కన్వీనర్ చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో బిజెపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు మేడపాటి వీంద్రరెడ్డి, విశాఖ ఇన్‌చార్జి పుట్టాగంగయ్య సమక్షంలో బిజెపిలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుద్ద లక్ష్మీనారాయణ, శాఖ బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేష్, ఎలమంచిలి ప్రసాద్, టి.రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## 2న ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఆఫర్

**జగదాంబ, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ (కంపెనీ) బుధవారం తన ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్లు ప్రారంభించింది. ప్రతి ఒక్కటి రూ5,930,00 మిలియన్లు రూ.593 కోట్లు వరకు ముఖ విలువ కలిగిన 5 ఈక్విటీ షేర్ల ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఆఫర్లో 90 మిలియన్ల రూ.292కోట్లు (తాజా ఇష్యూ) వరకు క్విటీ షేర్ల తాజా ఇష్యూ , 3,01,000 మిలియన్ల వరకు మ్మకానికి ఆఫర్ ఉంటుంది.ఈ ఆఫర్ బుధవారం తెరవబడి 24 వ తేదీతో ముగుస్తుంది. ఆఫర్ ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేర్‌కురూ.288 ఉండి రూ.304గా నిర్ణయించబడింది.

## 24 నుండి 26 వరకు అమేజాన్ 3వ ఎడిషన్ 'ద బ్యూటీసేల్'

**జగదాంబ, నవంబర్ 22, ప్రభాతవార్త**

అమేజాన్ బ్యూటీసేల్‌లో రియల్ ప్రొఫెషనల్‌సహకారంతో మేబిలైన్ ద్వారా అందించబడుతుందని ఇది ఈనెల 24 నుండి 26 వరకు అమేజాన్ బ్యూటీపై అమేజాన్ డి బ్యూటీ సేల్ రియల్ ప్రొఫెసనల్ సహకారంతో మేబిలైన్ ద్వారా అందించబడుతుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. లగ్జరీ బ్యూటీపై 50 శాతంవరకు తగ్గింపుతో మీకు ఇష్టమైన బ్యూటీ ఉత ్పత్తులపై 60 శాతం వరకు తగ్గింపును మీకు ఇష్టమైన బ్యూటీ ఉత్పత్తులపై 60 శాం వరకు తగ్గింపును పొందవచ్చన్నారు. ఈ సంవత్సరం అమెజాన్ నుంచి 'ది బ్యూటీ సేల్' అందాన్ని ప్రేమించే వారి విభిన్న అవసరాలు, ప్రాధాన్యతలను తీర్చడానికి రూపొందించబడిందన్నారు. తాజా సౌందర్య పరికరాల నుండి ఎంచుకోవచ్చునని, శీతాకాలం సమీపిస్తు, వాహల జీజన్‌కూఆ వస్తున్న సందర్భంలో మిమ్మల్ని మైమరిపించే విధంగా , ఫోటోకు సిద్ధంగా ఉంచే ందానికి అవసరమైన వస్తువులను స్టాక్ చేసుకోవడానికిది సరైన సమయంగా తెలిపారు.

# గుర్నాథరావు ఆశయాలను కొనసాగించాలి

**- వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి వెల్లడి**

**విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త**



మాజీమంత్రి గుడివాడ గుర్నాథరావు ఆశయాలను కొనసాగించే శక్తి,సామర్థ్యాలు మంత్రి అమర్నాథ్‌కి ఉన్నాయని వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. గురునాధరావు 22వ వర్ధంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న గురునాధరావు విగ్రహానికి సుబ్బారెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుర్నాధరావు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎంపీగా ఈ ప్రాంతానికి ఎపనలేని సేవలు అందించారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎక్కడికి వెళ్లినా గురునాధరావు చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలు చెప్పుకుంటూ ఉంటారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు గుర్నాధరావు అండగా నిలబడి వారి జీవితాల్లో వెలుగులు నింపారని గుడివాడ కుటుంబాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సుబ్బారెడ్డి అన్నారు. గురునాధరావు ఆశయాలను జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో మంత్రి అమర్నాథ్ కొనసాగిస్తారని ఆయన చెప్పారు. ప్రజల హృదయాలలో గుడివాడ కుటుంబం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఆ కుటుంబానికి ప్రజల అండదండలు ఎప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గురునాధరావు విగ్రహం వద్ద నివాళులర్పించిన వారిలోమేయర్ హరివెంకటకుమారి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పీలా ఉమారాణి, పార్టీ కార్యాలయంలో పుర ్యవేక్షకులు జి రవిరెడ్డి, పార్టీ కోశాధికారి బోదిలపాటి ఉమామహేశ్వరరావు డిప్యూటీ మేయర్లు జియాని శ్రీధర్, కట్టుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, పార్టీ నాయకులు కే కె రాజు, సీతం రాజు సుధాకర్, నడింపల్లి కృష్ణంరాజు, అల్లంపల్లి రాజబాబు, యువశ్రీ విశాఖ జిల్లా ఎస్సీ సెల్ అధ్య క్షుడు శివరామకృష్ణ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాథం, తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా మిందిలోని హైస్కూల్ వద్ద ఉన్న గుడివాడ గురునాధరావు విగ్రహానికి మంత్రి అమర్నాథ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే స్కూలు ఆవరణలో ఉన్న గురునాధరావు విగ్రహానికి కూడా అమర్నాథ్ నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రజలకు గురునాధరావు అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు గుడివాడ రామ్మూర్తి 68వ వార్డు ఇంచార్జి గుడివాడ లతీష్, ఈటి శ్యామలరావు, తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల నవరాత్రి మహోత్సవాలు



**విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త**

శ్రీ గౌరీ పరమేశ్వరుల నవరాత్రి మహో త్సవములు బుధవారం ఘనంగా ప్రారంబించారు.బుధవారం శ్రీ గౌరీ పరమేశ్వరుల నవరాత్రి మహోత్సవాలు 6వ వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలు బుధవారం 22వ తారీఖు నుంచి డిసెంబర్ 2 శనివారం వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. బుధవారం రాట మహోత్సవంతో ప్రారం భించి గురువారం ఇంటి నుంచి వరి దుబ్బును సాయంత్రం సన్నాయి మేళ తాళాలతో ఊరేగింపు తదుపరి అమ్మవారి దగ్గర వరి దుబ్బు ప్రతిష్టాపన జరుగును అదే రోజు సాయంత్రం సూరిశెట్టి అప్పలనర్సమ్మ కుమార్డు ఉమావెంకటబాబు శ్రీదేవి కుటుంబ సభ్యులచే విగ్రహ ప్రతిష్ట జరుగునని తెలిపారు. 24వ తారీఖు నుంచి ప్రతి రోజు సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును. డిసెంబర్ 2వ తారీఖు నుంచి సన్నాయి మేళ తాళాలు కోలాట సంబరాలతో అనుపు నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు వివరించారు.

## వైసీపీ బస్సు యాత్ర మోసమే : గండిబాబ్జీ

**విశాఖసిటీ,నవంబర్ 22, ప్రభాతవార్త**



వైసీపీ బస్సు యాత్ర మోసమే అని శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకర్గం ఇన్చార్చ్ గండి బాబ్జి అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబ్జి మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న బస్సు యాత్రలు తుస్సుమంటున్నాయి సభలలో కాళీ కుర్చీలు తప్పప్రజలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చి ఆ హామీలను తుంగలోకి తొక్కి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డి మరొక సారి సాధికార బస్సు యాత్ర అని మరొక మోసం చేయడానికి సిద్ధపడ్డారని అన్నారు. ఆ బస్సు యాత్ర వలన ప్రజలకి ఒరిగిందేమి లేదని అదీ బస్సు యాత్రకాదు మోసాల యాత్ర అని అన్నారు. వైసీపీ సామాజిక సాధికార యాత్రలో బస్సులు ఆగిపోతున్నాయి వైసీపీ ప్రభుత్వం పథకాలను పూర్తిగా నీరుగార్చింది జగన్ రెడ్డి నవరత్నాలు పేరుతో నవమోసాలు చేసాడని అన్నారు. దళితులకు గతంలో ఇచ్చిన అనేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చితరువాత దళితులు పై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకున్ని హత్య చేసి డోర్ డెలివరీ చేశారని రాష్ట్రంలో ఎస్సీ,బీసీ,ఎస్టీ లకు జగన్ తీవ్ర అన్యాయం చేస్తున్నారుఅని అన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో దగ్ధమైన బోట్ల కు 80 యాత్రకి నిరసనగా పార్టీ కార్యాలయం దగ్గర నల్ల బుడుగలను గాలిలోకి వదిలి నిరసన తెలియజేశారు.

## సీఎంపై కేసులు నమోదు చేయాలి : బీవీ రామ్

**విశాఖసిటీ,నవంబర్ 22, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన రాబోయే జన్మదినం అంటే డిసెంబర్ 21వ తేదీ జైలులో జరుపుకుంటారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.విరామ్ వ్యాఖ్యానించారు. ఎందుకుంటే రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా వాలంటీర్ల సాయంతో తొలగిం చిన ముఖ్యమంత్రి ప్రధాన నిందితుడని రామ్ ఆరోపించారు. ఇదే విషయమైన ఆయన గాజువాకలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికలలో ఓడిపోతానని భయం పట్టుకుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎవరైతే పార్టీకి వ్యతిరేరకంగా ఉన్నారో వారిని వాలంటీర్లు సాయంతో గుర్తించి వారి ఓట్లను తొలగించాలన్నారు. ఈ దుస్థితి ఒక్క విశాఖపట్నం లోనే లేదని రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జరిగాయని రామ్ తెలిపారు. జిల్లా ఎలక్ట్రోల్ అధికారులు. బూత్ లెవల్ అధికారులు కూడా ఓట్ల తొలగింపు అక్రమాలకు సంబంధించి తన వద్ద సాక్షాదారాలు ఉన్నాయని వాటిని రాష్ట్రపతికి మాత్రమే అందజేస్తానన్నారు.

**సజ్జల రామకృష్ణారెడ్డి జగన్‌కు తొత్తు**

సజ్జల రామకృష్ణారెడ్డి జగన్‌కు తొత్తులా వ్యవహరిస్తున్నారని బి.విరామ్ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ అభియోగాలకు సంబంధించి హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో న్యాయ వ్యవస్థ పైనే ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్రముఖ్య సలహాలదారుగా ఉన్న సంగతి తెలిసిందే

**స్కూల్ ఆటో ప్రమాద బాధితులకు పరామర్శ**

సంగం శరత్ కూడలిలో బుధవారం ఉదయం స్కూల్ ఆటో లారీ ఢీకొన్న ఘటనలో గాయపడిన విద్యార్థులను బి.వి.రామ్ పరామర్శించారు. సెవెన్‌హిల్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్

**విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త**

గ్లోబల్ ఇంజనీరింగ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ డిజిటల్ సర్వీసెస్ కంపెనీ, టాటా టెక్నాజీస్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ను 60,850,278 వరకు ఈక్విటీ షేర్ల వరకూ తెలరవాలని ప్రతిపాదించింది. బుధవారంన ఈ ఐ పి ఓ తెరువబుతుంది. బిడ్/ఆఫర్ ప్రారంభ తేదీకి ముందు ఒక పని దినం అంటే నవంబర్ 21,మంగళవారం న తెరుస్తారు. ఆఫర్ ప్రెస్ బ్యాండ్ ప్రతి ఈక్విటీ షేరుకు రూ 475నుంచి 500మధ్య నిర్ణయించబడింది. కనీసం 30ఈక్విటీ షేర్లు 30 ఈక్విటీ షేర్ల గుణిజాలకు బిడ్డు వేయవచ్చు కంపెనీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో నగదు కోసం ఈక్విటీ షేర్ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది ఆఫర్‌లో టాటా మోటార్స్ లిమిటెడ్ ద్వారా 46,,275,000వరకు ఈక్విటి షేర్లు రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించే ఈక్విటీ షేర్లు బిఎస ఈ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రెండింటిలోనూ జాబితా చేయాలని ప్రతిపాదించబడ్డాయి.

## మన రాష్ట్రానికి జగనన్న సేవలు అవసరం

**- ఏపీకి 'జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం'లో జగ్గుపల్లి**

**ఆరిలోవ, నవంబర్ 22, ప్రభాతవార్త**



ప్రజా సంక్షేమ పధకాలకు పెద్దపీట వేసిన రధసారధి ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి మన రాష్ట్రానికి మరో సారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆయన సేవలు మన రాష్ట్రానికి ఎంతో అవసరమని మాజీ కార్పొరేటర్, వైఎస్సాఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగుపిల్ల అప్పలరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 10వ వార్డు సుందర్‌నగర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండా, బెనిఫిషియర్ డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి చేసిన మంచిని గుర్తు చేసి మళ్లీ జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలో వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బోండా శ్రీను, కె. ఆర్. పాత్రుడు, కంట్రెడ్డి కన్నబాబు, స్రవంతి, ఇట్లా వరలక్ష్మి, కె.ఎస్ చలం, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్‌పై టిడిపి మహిళల సంబరాలు



**అగనంపూడి, నవంబర్ 22, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి సోమవారం హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో 79వ వార్డు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవానీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకు న్నారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లా డుతూ సీఎం జగన్ ఎన్ని కుట్రలు చేసిన చివరకు న్యాయమే గెలిచిందని పేర్కొన్నారు. స్థానిక మహిళలు జయ నాగలక్ష్మి, విజయ, దేవి, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## 27న ఆంజనేయస్వామి మన్యుసూక్త హోమం

**విశాఖపట్నం , నవంబర్ 22, ప్రభాతవార్త**



ఈనెల 27వ తారీఖున సోమవారం పూర్ణామార్కెట్ దరి విశాఖ మెయిన్‌రోడ్డు రనందు వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మన్యసూక్తం హోమం నిర్వహించబడునని రుసుము రూ. 516/-సదురు హోమం ప్రతినెల పౌర్ణమి తిది నాడు జరుగునని, ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణభాద , గ్రహగోషా నివారణ కార్యాసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు.


**వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I, VADDE MEHAR PRADEEP** S/o Vaddi Mallikharjuna Rao R/o 8-1-113/1, FF-1, Srinivasa Apts., Pedawaltair, Vizag changing my name from Vadde Mehar Pradeep to Vaddi Meher Pradeep S/o Vaddi Mallikharjuna Rao henceforth being called as **VADDI MEHER PRADEEP** for all purposes.

(Ro.No.36742)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం**

సూచిక: 1. ఆమోదించిన రహదారి అభివృద్ధి ప్రణాళిక ఆర్.డి.పి. నెం.6/2022/ఎసిపి-2/జివిఎమ్‌సి, తేది.03.05.2022
2. గవర్నమెంట్ మేమో నెం.250050/ఎమ్2/2023, తేది.30.10.2023)

ఇ-ఆఫీస్ నెం.304234, తేది.20-11-2023

**పబ్లిక్ నోటీసు**

కమీషనర్, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు ఎన్‌హెచ్-5 నుండి బక్కన్నపాలెం గ్రామమునకు సాయి ప్రియా లే అవుట్ మీదుగా గ్రామం 100 అడుగులు వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆర్‌డిపి నెం.6/2022/ఎసిపి-2, తేది.03.05.2022 ఆమోదించియున్నారు. ఇప్పటికే ఉన్న భవనాల నమూనాకు సంబంధించి భూమిపై స్వల్ప మార్పులు అవసరమవుతాయి, తదనుగుణంగా, సవరించిన ఆర్‌డిపి తాత్కాలిక 100'-0" అడుగుల వెడల్పు గల రహదారి రీ-అలైన్‌మెంట్ ప్రతిపాదిత 30.00 మీటర్లు (100 అడుగులు) రహదారి అభివృద్ధికి జి.ఓ.ఎం.యస్.నెం.223, తేది.09.07.223 ప్రకారం ఆమోదం కోసం ఎన్‌హెచ్-16 (చంద్రంపాలెం) నుండి సాయి ప్రియా లే అవుట్ మీదుగా బక్కన్నపాలెం గ్రామానికి కనెక్ట్ అయ్యే వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రోడ్డు. బక్కన్నపాలెం గ్రామంలోని సర్వే నెం.40, 56, 57, 28, 61, 62, 64, 65, 66, 69, 70, 71, 72, 73, 74 మరియు మధురవాడ గ్రామానికి చెందిన సర్వే నెం.217, 224, 232, 233, 234, 237, 240, 241 సిద్ధం చేయబడింది.

ప్రభుత్వము వారు నూతనముగా సడలించిన నిబంధన ప్రకారము ఎన్‌హెచ్-5 నుండి బక్కన్నపాలెం గ్రామంలో సాయి ప్రియా లే అవుట్ వెడల్పు మీదుగా బక్కన్నపాలెం గ్రామం వరకు రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులు టి.డి.ఆర్. ఇచ్చు విషయమై ఏవైనా అభ్యంతరములు / సూచనలు ఉన్న యెడల జి.వి.ఎం.సి ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి 15 రోజులలోపు జి.వి.ఎం.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు/ సూచనలు మొదలుగునవి లేని యెడల పైన తెలిపిన సవరించిన ఆర్‌డిపి ని నిబంధనల ప్రకారము ఆమోదము తెలుపబడునని తెలియజేయడమైనది.

Sd/- కమీషనర్, జి.వి.ఎమ్.సి



**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్**

**మాధవధార బ్రాంచ్**
హెచ్ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

**బంగారు నగల వేలము నోటీసు**

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు తాలూక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు **ది.30-11-2023, గురువారం సాయంత్రం గం॥ 4-00 లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.30-11-2023 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నిలువు తూకం మొత్తం గ్రాములలో |
| --- | --- | --- | --- |
| 1. | JL 7016983334 | మొదలవలస నరసింహమూర్తి, డి.నెం.6-77, వార్డు నెం.70, వసంత గార్డెన్, లక్ష్మీపురం, వేపగుంట, విశాఖపట్నం-47. | 26.8 |

ప్రదేశం : మాధవధార
తేది : 22-11-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ

## మాట నిలబెట్టుకున్న నాగవరం : ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు

### నిరుపేద యువతి పెళ్లికి 25,000 ఆర్థిక సహాయం :నగదు అందుచేస్తున్న ఎంపీటీసీ శ్రీనివాసరావు



మునగపాక, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలో నాగవరం గ్రామానికి చెందిన గిన్నె ప్రవీణ్ భార్య అనారోగ్య కారణాల వల్ల చనిపోయారు.అప్పటి నుండి వీళ్ళ కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో మునిగిపోయారు. ఈ విషయాన్నీ గమనించిన స్థానిక ఎంపీటీసీ సభ్యులు పాలిపిని శ్రీనివాసరావు గిన్నె ప్రవీణ్ భార్య చనిపోయిన్నప్పుడు ఆ కుటుంబానికి అండగా ఉంటానన్న ఆయన ఆమె కూతురు పెళ్లికి 25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ విషయంలో స్థానిక నాగవరం ప్రజలు శ్రీనివాసరావు చేసిన మంచి పనికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగవరం గ్రామ పెద్దలు, నాగవరం జనసేన నాయకులు,కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## సీతం కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు జన్మదిన వేడుకలు



మాధవధార, నవంబర్ 22, ప్రభాతవార్త

దశమి, 22 నవంబరు 2023 నాడు, శుభ ముహూర్తంలో సీతం కళాశాల డైరెక్టరు మజ్జి శశిభూషణ రావు జన్మదిన వేడుకలను సీతం కళాశాలలోనూ, అనేక చోట్ల ఆనంద సందోహాలతో జరిపించారు. పలువురు పుర ప్రముఖులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది శుభాకాంక్షలతో, పుష్ప గుచ్ఛాలతో, కానుకలతో, ఆశీస్సుల తో, శుభాకాంక్షలుతో ఆయన ను ముంచెత్తారు. పలుచోట్ల ఎన్. సి.సి, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్.సి.సి ఆఫీసర్స్ మజ్జి వరలక్ష్మి, సత్యవేణి, ప్రశాంత్ 500 మందికి పైగా అన్నార్తులకు క్షుద్బాధ నివారణగా విజయనగరంలో పాతబస్టాండు వద్ద నున్న కనకమహాలక్ష్మి ఆలయ సమీపంలో భోజనం సరఫరా చేసారు. ఇంత మంది ప్రేమాదరణలు లభించడం తల్లితండ్రుల ఆశీస్సులు,పూర్వ జన్మ సుకృతమని శశిభూషణరావు ఆనందం వ్యక్తం చేశారు. ఇంత మంది సహాయ సహకారాలు లభిస్తూ ఉండడం వలన సీతం తప్పక అత్యున్నత విజయశిఖరాలు అధిరోహించ గలదని ఆయన తన భరోసా తెలియచేసారు.

## గాయపడ్డ విద్యార్థులకు వైవి సుబ్బారెడ్డి పరామర్శ





విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఆటోలో వెళ్తున్న స్కూల్ విద్యార్థులు ప్రమాదంలో గాయపడ్డారు. గాయపడ్డ విద్యార్థులను విశాఖపట్నంలోని స్థానిక సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో పరామర్శించి, పిల్లల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, పిల్లల హాస్పిటల్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని హాస్పిటల్ యాజమాన్యానికి మాజీ టీటీడీ చైర్మన్, వైఎస్సార్సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ డా.వైవి సుబ్బారెడ్డి చెప్పారు. సుబ్బారెడ్డితో పాటు మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యం

### వరికి 46 కొనుగోలు కేంద్రాలు రూ.2183 మద్దతు ధర -రాగులకు 25 కొనుగోలు కేంద్రాలు -రూ.3846 మద్దతు ధర : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడి



పాడేరు, నవంబర్22,ప్రభాతవార్త

ఖరీఫ్ కాలంలో జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి లక్ష్యంగా నిర్దేశించామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ వ్యవసాయాధికారులతో భౌతికం గాను, రంపచోడవం, చింతూరు డివిజన్ల పరిధిలోని అధికారులతో వర్చువల్ గాను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 46 వరి కొనుగోలు కేంద్రాలు, 25 రాగుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. వరికి క్వింటాకు రూ.2183 లు, రాగులకు రూ.3846లు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 30 వేల మెట్రిక్ టన్నులు వరి, 5 వేల మెట్రిక్ టన్నుల రాగులు కొనుగోలు చేయడానికి లక్ష్యం నిర్దేశించామని చెప్పారు. వ్యవసాయాధికారులు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. లక్ష సాధనలో మండల వ్యవసాయాధికారులు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. ధాన్యం సేకరించిన తరువాత సకాలంలో ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని స్పష్టం చేసారు. తేమ పన్నెండు శాతం ఉన్న ఆరుదల ధాన్యాన్ని సేకరించాలని అన్నారు. జిల్లాలో వరి, రాగులు ఎన్ని టన్నులు ఉత్పత్తి జరుగుతున్నది అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈనెల 27వ తేదీ నుండి రాగులు కొనుగోలు చేయాలని స్పష్టం చేసారు. వరి కోతలు అనంతరం వరి సేకరణ చేయాలన్నారు. వరి, రాగులు కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలో నూరు శాతం ఇ క్రాప్ బుకింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు లబ్ధి చేకూర్చడానికి అధికారులు కృషి చేయాలని చెప్పారు. ధాన్యం సేకరణకు గోనెలు, రవాణా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వర్చువల్ విధానంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, రంపచోడవరం పిఓ సూరజ్ గనోరే, ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ డి.ఎం. బి.గణేష్, డివిజనల్ శ్యామ్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, పాడేరు, చింతపల్లి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, నేచర్ సంస్థ గౌరీ శంకర్, సంజీవని దేవుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్‌కి మరల జగనే ఎందుకు కావాలి



పాడేరు,నవంబర్22, ప్రభాతవార్త

పాడేరు మండలం చింతలవీధి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి మరల జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా చింతలవీధి గ్రామంలో వైఎస్ఆర్సీపీ జెండాను మండల పార్టీ బృంద సభ్యులు ఆవిష్కరించారు. సందర్భంగా పాడేరు మండలంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు,స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు వంతాల సీతమ్మ, గిడ్డి విజయలక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్గన్నదొర, పిఎసిఎస్ చైర్మన్ తమర్ల వెంకటలక్ష్మి ఎంపీటీసీలు దూసురి సన్యాసిరావు, సర్పంచులు గొల్లోరి నీలకంఠం, కుర్సుబోయిన సన్నిబాబు, బోయిన చిట్టిబాబు, కన్వీనర్లు వంతాల నరేష్, పలాసి రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు




అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాకలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వెంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కుల వరప్రసాదాచార్యులు చెప్పారు. అనంతరం కొండపైన దిగువున గల ఆలయాలలోనూ రాత్రి ఏడున్నర గంటల వరకు భక్తులు అందరికి దర్శన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానం : జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి


### జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 91 అర్జీలు



అనకాపల్లి (యలమంచిలి), నవంబర్ 22, ప్రభాతవార్త

అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. బుధవారం యలమంచిలిలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీలను నియమిత సమయంలో పరిష్కరించాలన్నారు. ఆమెతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.స్వరణ్ రాజ్, ఆర్డీవో ఏ.చిన్నికృష్ణ, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈరోజు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి 91 అర్జీలు దాఖలయ్యాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్ శాఖలకు వచ్చాయి.

## ఉత్తమ పర్యాటక గ్రామం దరఖాస్తులు ఆహ్వానం : జిల్లా పర్యాటక అధికారి డా.ఏ.మహేష్



అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

జిల్లాలో పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక గ్రామాలు-2024 ఎంపికకు పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి డా.ఏ.మహేష్ తెలిపారు. వ్యవసాయ, బాధ్యతాయుత, కళాత్మక భంగాల, కమ్యూనిటీ ఆధారిత, ఆరోగ్య రంగాలకు సంబంధించిన విశిష్టతలు కలిగిన గ్రామాలు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులను డబ్ల్యుడబ్ల్యు. రూరల్ టూరిజం. జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉత్తమ పర్యాటక గ్రామ కేటగిరీలు ఎంపికైన గ్రామాలకు జాతీయ స్థాయిలో పురస్కారాలు అందించబడతాయని చెప్పారు. మరిన్ని వివరాలకు 8009414743, 8985754583 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

## స్కూల్ ఆటోలపై స్పెషల్ డ్రయివ్



ఎస్.రాయవరం, నవంబర్ 23, ప్రభాతవార్త

విశాఖలో జరిగిన స్కూలు పిల్లల ఆటోల దుర్ఘటన నేపధ్యంలో జిల్లా వ్యాప్తంగా అధిక లోడుతో వెళ్ళే స్కూలు ఆటోలపై ప్రత్యేక డ్రయివ్ నిర్వహించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా ఎస్.రాయ వరం మండల పరిధిలోని స్థానిక యస్ఐ పి ప్రసాదరావు నేతృత్వంలో సిబ్బంది అడ్డురోడ్డు యస్ రాయవరం తదితర ప్రాంతాలలో స్కూలు పిల్లలను తీసుకు వెళుతున్న ఆటోలపై నిఘా సారించారు. ఎక్కువ మొత్తంలో పిల్లలను తీసుకువెళుతున్న ఆటోలపై కొరడా ఝుళిపించారు. రేవుపోలవరం రూటులో మూడు, గెడ్డపాలెం తదితర ప్రాంతాలకు వెళ్ళే ఐదు ఆటోలను పట్టుకున్నారు. వీటిని మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టరుకు పంపడంతో ఒక్కొక్క ఆటోకు రెండువేల రూపాయలు అపరాధరుసుమును విధించారు. ఆటో యజమానులచే అపరాధ రుసుమును కట్టించి ఆటోలను విడుదల చేశారు. రేపటి నుండి ఆటోలో పరిమితికి మించితే ఆటోలను సీజ్ చేయనున్నట్లు ఎస్ ఐ పి ప్రసాదరావు తెలిపారు.

## రేషన్ సరుకులు పంపిణీ విషయంలో నిర్లక్ష్యంగా ఉండకండి : తహశీల్దార్ అంబేద్కర్



నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రతి నెల రేషన్ సరుకులు పంపిణీ విషయంలో ఎంటియు ఆపరేటర్లు నిర్లక్ష్యం వహించవద్దని బాధ్యతగా వ్యవహరించాలని తహశీల్దార్ అంబేద్కర్ సూచించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆపరేటర్లతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ప్రతినెల ఒకటో తేదీ నుంచి 17వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి వాహనానికి జిపిఎస్ అమర్చడం జరుగుతుందని సరుకులు పంపిణీ చేసినప్పుడు వాలంటీర్లు వీఆర్వోలు ఫోటో తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. వాహనం ప్రదేశాలలో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశానికి వచ్చేటట్లు చూసుకోవాలని చెప్పారు ఈ సమావేశంలో సివిల్ సప్లై డిటి యాదవ్ ఉన్నారు.

## ఓట్ల నమోదుకు కొత్తవారిపై దృష్టి కేంద్రీకరించాలి : డిఆర్ఓ బి.దయానిధి



అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

కొత్తగా ఓటు హక్కు వచ్చిన 18, 19 సం.ల యువ ఓటర్లు తప్పక నమోదయ్యేలా బిఎల్ఓలు, బిఎల్ఏలు దృష్టి పెట్టేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పేదలు, నిరక్షరాస్యులు ఉన్న ప్రాంతాలలో వారి కుటుంబంలో కొత్తగా ఓటు హక్కు వయసు వచ్చిన పిల్లలను గుర్తించి వారి ఓటు నమోదయ్యేలా చూడాలన్నారు. జంక్ క్యారెక్టర్లు ఉన్న గృహాలలో ఓటర్ల పరిశీలన దాదాపు పూర్తయిందని చెప్పారు. మాడుగుల, ఎలమంచిలి నియోజకవర్గాలలో మాత్రమే 21 జంక్ క్యారెక్టర్లు ఉన్నాయని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఫారం 6,7,8ల ద్వారా 8,814 క్లైములు స్వీకరించినట్లు చెప్పారు. 21వ తేదీ వరకు క్లైములు అబ్జెక్షన్స్ 36,521 పెండింగ్ ఉన్నాయన్నారు. ఓట్ల దిద్దుబాటుకు 11, 098 ఫారంలు సేకరించి ఈఆర్వో నెట్‌లో 9,807 ఓట్లను చేర్చడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పి.రామకృష్ణ (వైసిపి) బి.శ్రీనివాసరావు (టిడిపి) పి.నాగేశ్వరరావు (బిజెపి) కే.హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ) డి.సంతోష్ (కాంగ్రెస్) ఎస్.వి.వి. రామచంద్రరావు (బిఎస్పి) పి.శంకరరావు (సిపిఎం), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవి కుమార్, ఎస్.ఏ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని శుభ్రం చేసిన సాయి భక్తులు..



నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

సత్యసాయిబాబా జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కేంద్రమైన నక్కపల్లిలో శివాలయంతో పాటు పలు దేవాలయాల్లో నాలుగో రోజు బుధవారం మహిళా కన్వీనర్ సుహాసిని కక్కిరాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గుడివాడ గురునాథరావుకు ఘన నివాళులు..



నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

మాజీ మంత్రి దివంగత నేత గుడివాడ గురునాధరావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న గురునాథరావు విగ్రహానికి రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు.

## వార్డ్ వాలంటీర్లకు దరఖాస్తు ఆహ్వానం..

నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని పలు సచివాలయం పరిధిలో ఖాళీగా ఉన్న వార్డు వాలంటీర్లు నియామకానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎండిఓ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులకు నోటిఫికేషన్ విడుదల చేసామని, మండలంలోని నక్కపల్లి, ఇరువురు (జనరల్ కేటగిరి) చిన్నదొడ్డుగల్లు ఒకటి (జనరల్ క్యాటగిరి), దేవవరం ఒకటి (బీసీ జనరల్) ఒకటి, పెద్ద తీనార్ల (బీసీ జనరల్) లకు కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ నెల 24 నుంచి 25 వరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నామని ఎంపికైన వారిని 29న ప్రకటిస్తామని 18 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే అర్హులని వారు చెప్పారు.

## రమణయ్యపేటలో టిడిపి ప్రచారం..



నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని రమణయ్యపేటలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం లీగల్ సెల్ కన్వీనర్ కర్రీ ఆంజనేయులు బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇదిలా ఉండగా మండలంలోని అమలాపురం తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఎరుపల్లి అప్పలరాజు, మూలపర్ర బాబ్జి, సురకాసుల పెద్ద గోవిందు తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.


## రామాలయంలో ప్రత్యేక పూజలు



నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్ళ పాలెంలో ఉన్న రామాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో సర్పంచ్ వెంకటరమణ మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావులో పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కుబడులు చెల్లించారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు : మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి



నర్సీపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

సీఎం జగన్ పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 27వ వార్డులో పై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన నన్ను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, వార్డు నాయకులు కొణతాల వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో భాగంగా సామాజిక సాధికార యాత్ర కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గంలో జరిగిన బస్సు యాత్రలో పాల్గొన్న ఆ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఉన్న దృశ్యం... (నక్కపల్లి- ప్రభాతవార్త)

## యువకుడు ఆత్మహత్య...

నక్కపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

మనస్థాపానికి గురైన ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది ఎస్సై ఏ.వి.భూషణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి మైలుపల్లి అమ్మోరయ్య (30), తన కుటుంబ పరిస్థితులు రీత్యా భార్యతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం గమనించిన భార్య చుట్టుపక్కల వాళ్ళకి సమాచారం అందజేసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు సోదరుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## హెచ్ఐవి గురించి అవగాహన కార్యక్రమం : డా.పూర్ణేంద్రబాబు



నర్సీపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో, విశాఖపట్నం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగము అధికారి డా.పూర్ణేంద్రబాబు, అదనపు డిఎం అండ్ హెచ్‌ఓ ఆదేశాల మేరకు నేచర్ మా నేస్తం మొబైల్ ఐసిటిసి చైల్డ్‌ఫ్రర్ ఇండియా లింక్ వర్కర్ పథకం ద్వారా హెచ్ఐవి గురించి తెలుసుకుందాం, ఆరోగ్యంగా జీవిద్దాం అనే నినాదంతో హెచ్ఐవి, ఎయిడ్స్ సంబంధించిన కరపత్రాలు ఐఈసి అందరికీ పంచారు. హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన పోస్టర్‌తో గ్రామాలో సమీక్ష నిర్వహించారు. హెచ్ఐవి పరీక్ష అవసరం ఉన్నవారు తప్పానిసరి హెచ్ఐవి పరీక్షలు చెయించుకోవలసిన అవశ్యకత గురించి అందరికి తెలిపారు. హెఐవి ఉన్నవారు ఆర్ట్ మందులు తప్పక వాడాలని, వాటి వలన జీవిత కాలం పెరుగుతుం దని ప్రభుత్వ ఉచిత ఆరోగ్య సేవలు, వాటి అందుబాటలో ఎక్కడ ఉన్నావియని అందరికి వివరముగా తెలియజేసారు. ఎయిడ్స్ అనేది ఇప్పుడు ప్రాథమికంగా ఆర్థిక, సామాజిక పరిణామాలతో దీర్ఘకాలిక చికిత్స చేయదగిన వ్యాధి, సోకిన వ్యక్తులు, వారి కుటుంబాల సంఘాలపై, హెచ్ఐవి ఆరోగ్య సంరక్షణ, దీర్ఘకాలిక ఆర్థిక ప్రభావాన్ని పరిశీలించడం కూడా చాలా కీలకం. వనరుల-పరిమిత సెట్టింగ్‌లలో, అనారోగ్యం రోగులు, వారి కుటుంబాలపై పెద్ద భారాన్ని మోపవచ్చు. హెచ్ఐవి మందులు, పర్యవేక్షణ, వైద్య సంరక్షణ ముక్యం అని, హెచ్ఐవి- సోకిన వ్యక్తులతో పాటు సంరక్షణను అందించే వారి కుటుంబ సభ్యుల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురుంచి వివరించారు. మెడికల్ ఆఫీసర్సస్, ఎస్.రామకృష్ణ కౌన్సిలర్ నేచర్ ఎంఐసిటిసి ఎల్.టి.శ్రీను, అసిస్టెంట్ మహేష్ చైల్డ్ ఫౌండ్ ఇండియా లింక్ వర్కర్ షీమ్, సూపర్‌వైజర్ చందు, లింక్ వర్కర్ గణేష్ పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రజాసంక్షేమమే ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్ను ఆశీర్వదించి సిఎం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, పట్టణ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 27,28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి



మునగపాక నవంబర్ 22 ప్రభాతవార్త

ఈనెల 27,28 తేదీలలో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక మెయిన్ రోడ్‌లో గల ప్రజా సంఘాల కార్యాలయం ఆవరణలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు, మోడీ ప్రభుత్వం ఆదానీ, అంబానీల సేవలో మునిగి తేలుతోందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలోని ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని, నూతన విద్యుత్తు చట్టం వలన కరెంటు చార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, తదితర డిమాండ్లతో ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నా కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్. బ్రహ్మాజీ,కో కన్వీనర్ అంజలి,టెక్కలి జగ్గా అప్పారావు,పద్మ, లక్ష్మి, కామేశ్వరి,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పరితపించే ఏకైక నాయకుడు జగన్

### అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ




మునగపాక నవంబర్ 22 ప్రభాతవార్త

నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక సచివాలయం-2 వద్ద ఏర్పాటు చేసిన ఆంధ్రకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఏ ప్రభుత్వ ఏర్పాటు చేయని విధంగా ప్రజా సంక్షేమం కోసం నవరత్న పథకాలను ఏర్పాటు చేసి ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పేద మధ్య తరగతి వర్గాలకు చదువు భారం కాకూడదని ఉద్దేశంతో వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా అమ్మఒడి,వసతి దీవెన,విదేశీ ఉన్నత చదువులు వంటి పథకాలను అమలు చేసి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం నింపారని అన్నారు. వృద్ధాప్యం కుటుంబ సభ్యులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ఏ రాష్ట్రం అమ్మలు చేయని విధంగా వృద్ధులకు 3000 రూ ఇస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇటువంటి ప్రజా సంక్షేమం కోసం నవరత్నాలు ఏర్పాటు చేసిన నాయకుడిని మరల సీఎంగా గెలిపించుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆంధ్ర ఏ విధంగా వెనకపోయిందో అందరూ గమనిస్తున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నవరత్నాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను తొలగించి జన్మభూమి వంటి దోచుకునే కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు అమల్లోకి తీసుకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి ,జడ్పిటిసి పెంటకోట సోముసత్యనారాయణ, మండల జెసిఎస్ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు, గ్రామ శాఖ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ మహేష్, ఎంపీటీసీ సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, సచివాలయ కన్వీనర్లు టెక్కలి వీరకొండలరావు, బిశెట్టి ధన శ్రీను,బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి అనురాధ, మండల మహిళా పార్టీ అధ్యక్షురాలు సీరా రవణమ్మ, మండల యువజన విభాగం అధ్యక్షులు మొల్లేటి వినోద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా రాము ,మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి కనక లక్ష్మీ అప్పారావు, పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ కోనపల్లి రామ మోహన్ రావు, మూలపేట సర్పంచ్ బీశెట్టి గంగప్ప నాయుడు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆడారి కాశి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

### గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు



మనోపాక నవంబర్ 22 ప్రభాతవార్త

ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు కోసం గ్రామ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ పెతకంశెట్టి రామ జోగినాయుడు,మళ్ల జోగారావు, వార్డు నెంబర్లు, వాలంటరీలు, ఆశవర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కన్నబాబురాజు చొరవతో పూడికతీత పనులు



మునగపాక నవంబర్ 22 ప్రభాతవార్త

మునగపాక మండలంలో నాగులపల్లి గ్రామంలో దీర్ఘకాలం నుండి ఊరకాలువ పూడికతీత పనులు నిలిచిపోయాయి. గ్రామస్తులు, రైతుల విజ్ఞప్తి మేరకు బుధవారం ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్,వైస్ ఎంపీపీ చింతాడ దేవి,జామీ శివ అప్పలరాజు, బొడ్డేడ బుజ్జి చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగులాపల్లి గ్రామస్తులు, రైతులు శాసనసభ్యులు కన్నబాబురాజుకి ధన్యవాదాలు తెలిపారు.

## మిజోరం గవర్నర్ డా.కంపాటి హరిబాబును కలిసిన బిజెపి ఎస్టీ మోర్చా జోనల్ ఇన్చార్జి లకే భాస్కర్



పాడేరు,నవంబర్22, ప్రభాతవార్త

మిజోరం గవర్నర్ డాక్టర్ కంపాటి హరిబాబును విశాఖపట్నంలో మర్యాద పూర్వంగా కలిసినట్టు ఆంధ్ర యూనివర్సిటీ బోటనీ డీన్ ప్రొఫెసర్ డా.ఎస్ బి.పడాల్, భారతీయ జనతా పార్టీ, ఎస్టీ మోర్చా జోనల్ ఇన్చార్జి లకే భాస్కర్ పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం ఏజెన్సీలో జరుగుతున్న కొన్ని సమస్యలపై 4ని.పాటు గవర్నర్‌తో చర్చించినట్టు భాస్కర్ తెలిపారు.

## బాబు బెయిల్ రద్దు చేయాలని ...

7వ పేజీ తరువాయి..

మరి 14 ఏళ్ల సీఎంగా ఉండి ఆయన ప్రజలకు చేసిందేంటని ప్రశ్నించారు. ప్రజలు చెందాల్సిన దాన్ని తాను దోచుకున్నాడో తన వాళ్లకు దోచిపెట్టాడో చెప్పాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ ఉంటుందని అన్నారు. ఓఎన్‌జీసీ పైప్ లైను తో నష్టపోతున్న మత్స్యకారులకు ఇప్పటికే మూడు విడతల్లో 323.72 కోట్ల ఇవ్వగా నాలుగవ విడతగా 161.86 కోట్ల ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, విశాఖ హార్బర్ ఘటనలో ప్రభుత్వం స్పందించిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే సంకల్పం తో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల్లో గుండె చికిత్సకు సంబంధించి అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో గుండె చికిత్స కొరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు. కాకినాడ, కర్నూలు జీజీహెచ్‌లో క్యాథ్ ల్యాబ్స్ అందుబాటు లోకి తెస్తామన్నారు. ఒక్కో ఆసుపత్రిలో ఆరు కోట్లతో అత్యాధునిక యూనిట్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా సీఎం జగన్ ప్రభుత్వం ఆసుపత్రుల్లో వైద్య సేవల అభివృద్ధి చేస్తున్నారని విజయసాయి రెడ్డి తెలిపారు.

## క్రికెట్ ఫ్యాన్స్ ఆశలు గల్లంతు..

విశాఖసిటీ, నవంబర్ 22, ప్రభాతవార్త

క్రికెట్ అభిమానుల ఆశలపై యంత్రాంగం నీళ్లు జల్లింది. విశాఖపట్నంలో జాతీయ స్థాయిలో జరిగే క్రికెట్ చూసేందుకు పోటీ పడతారు. అందులో వరల్డ్‌కప్ జరిగిన తరువాత ఈ మ్యాచ్‌పై మరింత ఆశక్తి పెరిగింది. ఆస్ట్రేలియా –ఇండియా క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించాలని ఆకాంక్షించే వారిలో ఎక్కువ శాతం మందికి కనీసం టికెట్లు దొరకపోవటంతో నిరాశకు గురయ్యారు. క్రికెట్ అభిమానులకు టికెట్ల విక్రయాలలో ఎప్పటిలాగే అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రతి సారి టికెట్స్ అమ్మకాలు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ గోపీనాథ్‌రెడ్డి కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. అయితే ఆయనకు సహాయంగా విశాఖజిల్లా కలెక్టర్ పిఎ అభయహస్తం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు ఎక్కడ ప్రధాన కార్యక్రమాలు జరిగినా ప్రతీ ఈవెంట్‌లో ఆయన హస్తం ఉండాల్సిందే. కలెక్టర్ పిఏ కావడంతో అధికారులు ఎంత ఇబ్బంది పడినా బయటపడలేక తమ సమీపితుల వద్ద వాపోతుంటారని అనుకుంటున్నారు. దీంతో అభిమానులకు టికెట్లు అందించడంలో పూర్తిగా విఫలమైయ్యారు. క్రికెట్ మ్యాచ్ సమాయత్తం ఐనప్పటి నుంచి అటు మీడియా, అభిమానులకు కూడా అధికారులకు తెలియజేస్తూనే ఉన్నారు. అయితే గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకుంటామని ఏఏస్, ఐఏఎస్‌లు చెప్పినా గోపీనాథ్‌రెడ్డి తీరు మాత్రం మారలేదు. ఆయన ఏది చెయ్యాలని అనుకున్నాడో అదే చేశారు. ఈ మ్యాచ్ కోసం ఈ నెల 15,16 తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి పేటీఎం లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో టిక్కెట్లను విక్రయిస్తున్నామని ప్రకటించారు. దీంతో ప్రతీ అభిమాని కూడా కంప్యూటర్‌కే పరిమితం అయ్యారు. అయితే వారు ఇచ్చిన లింక్ లు ఓపెన్‌కాకపోవడంతో వారి తిప్పలను సోషల్ మీడియాలో కూడా తిప్పారు. మీడియాలో కూడా ప్రకటించినప్పటికీ లాభం లేకుండా పోయింది. తరువాత ఈ నెల 17,18 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి విశాఖపట్నం పీఎం పాలెంలో ఉన్న ఏసీఏ, వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో బి గ్రౌండ్ , వన్‌టౌన్‌లో ఉన్న ఇందిర ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, గాజువాక రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు విక్రయిస్తామని ప్రకటించారు. అయితే అభిమానులు మాత్రం ముందు రోజు రాత్రే లైన్ వద్దకు చేరుకొని లైన్‌లో ఉన్నారు. అక్కడ లైన్‌లలో పురుషులతో పాటు మహిళలు కూడా ఉన్నారు. కనీసం వారికి మంచినీరు ఏర్పాట్లు గానీ, లైన్‌లో ఉన్నవారికి ఎండబారిన పడకుండా షెల్టర్లు కూడా వేయ్యాలేదు. ఎంత తీవ్రత ఎక్కువగా ఉండటం, మహిళల్లో టికెట్లు దొరకపోవడంతో నిరాశకు గురయ్యారు. మరికొంత మంది ఎంత తీవ్రతతో స్పృహ తప్పి పడిపోయారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికోసం ప్రత్యేక కౌంటర్లు పెడతామని ప్రకటించినప్పటికీ ఆ జాడే ఎక్కడా కనిపించలేదు. వేరే ఊరు నుంచి గానీ ,రాష్ట్రాల నుంచి వచ్చేవారికి టికెట్లు దొరకపోవడంతో వారు కూడా వెనుదిరగాల్సి వచ్చింది.

### అసలు టికెట్లు ఎక్కడికి వెళ్ళిపోయాయి....

అభిమానులు ఈ టికెట్లు దొరకడం లేదు, లైన్‌లో ఎక్కువ టికెట్లు కూడా అమ్ముకుండా తూతూమంత్రంగా కొన్ని టికెట్లు మాత్రం అమ్మి చేతులు దులుపుకున్నారని అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది గోపీనాథ్ రెడ్డిని వెనుక ఉన్న బడా బ్యాచ్‌ను ప్రశ్నించగా అధికారులకు, అధికార పార్టీ నాయకులకు , కార్యకర్తలకి కావలసిన వారి కోసం ఉంచామని చెప్పినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏదిఏమైనా క్రికెట్ అభిమానులు నిరాశకు గురికావాల్సి వచ్చింది.

## విశాఖలో స్కూల్ ఆటో ప్రమాదాలు

విశాఖ క్రైం- ప్రభాతవార్త

ఉదయం దాదాపు రోడ్లన్నీ బడులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సంబంధించిన ఆటోలు, బస్సుల రాకపోకలతో హడావిడిగా ఉన్నాయి. సరిగ్గా ఉదయం 7.25 ని. సమయంలో ఓ స్కూల్ ఆటోను లారీ ఢీకొట్టింది. దీంతో స్కూల్ ఆటో పల్టీలు కొట్టింది. ఆటోలో ఉన్న విద్యార్థులు రోడ్డుపై పడిపోయారు. ఆటో నుజ్జు నుజ్జు అయిపోయింది. ప్రమాద దృశ్యాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయి. పిల్లలు బోరున ఏడుస్తూ రక్తం కారుతున్న గాయాలతో రోడ్డుపై పడి ఉండడం చూసిన వారి హృదయాలు ద్రవించిపోయాయి. ఈ ఘటన విశాఖ నగరంలో సంగం శరత్ థియేటర్ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే విశాఖలోని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సంగం శరత్ థియేటర్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బేతని స్కూల్ విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా ఓ లారీ వచ్చి స్కూల్ ఆటోను ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు తక్షణ సాయం తో స్థానికులు హుటాహుటిన పిల్లలను స్థానిక సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారయ్యాడు. స్థానికులు క్లీనర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ప్రమాదంలో విద్యార్థులు హాసిని ప్రియా, గాయత్రీ వాణి జయ రమ్య, భవేష్, లక్ష్య, ధ్రువ్, కుశాల్ కేజీ, కెయాష్, తీవ్రంగా గాయపడ్డారు. కాగా వీరిలో పదో తరగతి విద్యార్థిని హాసిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పరుగుపరుగున ఆసుపత్రికి చేరుకున్నారు. రక్తపు గాయాలతో పడి ఉన్న తమ చిన్నారులను చూసుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆటో డ్రైవర్ తప్పిదం వలనే ప్రమాదం జరిగిందని నేను స్పష్టంగా సీసీ టీవీ ఫుటేజ్‌లో కనిపించిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థాని కులు చెబుతున్నారు. రెడ్ సిగ్నల్ పడినప్పటికీ ఫాస్ట్‌గానే లారీ దూసుకువచ్చి ఆటోను ఢీకొన్నట్లు పేర్కొం టున్నారు. హెవీ వెహికల్స్‌కి నిషేధం ఉన్న టైమ్‌లో సిటీలోకి లారీ రావడం చర్చనీయాంశంగా మారింది.

### మధురవాడలో మరో స్కూల్ ఆటో బోల్తా...

పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్ ఆటో ప్రమాదం జరిగింది. మధురవాడ, నగరంపాలెం రోడ్డు పై వెళ్తున్న స్కూల్ ఆటోకి కుక్క అడ్డువచ్చి అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు విద్యార్థులతో పాటుగా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అప్రమత్తమై పిల్లలను చికిత్స నిమిత్తం గాయత్రి ఆసుపత్రికి తరలించారు.

## విశాఖ నగరం పచ్చని పర్యావరణం

7వ పేజీ తరువాయి..

అధికారులు పాత్ర ఎంతో వుందన్నారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా ఎకో క్లీన్ ఎకో గ్రీన్ ఎకో బ్లూ ఎకో జీరో ప్లాస్టిక్ ఎకో జీరో పొల్యూషన్ అనే ఐదు అంశాలతో కూడిన ఎకో అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి ఎకో క్లీన్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ మై స్ట్రీట్ అనే నినాదంతో నగర ప్రజలందరూ విధిగా ఇంటిలో, మొక్కలను నాటి పచ్చని పర్యావరణాన్ని పెంపొందించాలని ఆమె అన్నారు. తదుపరి జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు దాదాపు పదివేల మొక్కలను నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని 6, 9, 12, 13 వ వార్డులోని పలు ప్రాంతాలలో వేయి ఔషధ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఈరోజు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమం లో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్ కట్టమూరి సతీస్ జీవిఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు ఎస్ఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు డిడిహెచ్ దామోదరావు, ప్రధాన వైదా ్యధికారి డాక్టర నరేష్‌కుమార్, ప్రాజెక్ట డైరెక్టర్ పాపునాయుడు, జోనల్ కమిషనర్, కనకమహాలక్ష్మి, కార్పొరేటర్లు కోరుకొండ స్వాతి దాస్ అక్రమాని రోహిణి, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థ లేని పాలనకు శ్రీకారం చుట్టిన నాయకుడు జగనన్న

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం లోగల ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయితీ లో మొదటిరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పర్యటలనో భాగంగా గొట్టిపల్లి పంచాయితీ లో మొదటి రోజు 483 ఇళుల గడపగడపకు వెళ్ళి ప్రజలు కు ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనపై ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రజలను అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వం అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. ప్రజలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నాలుగు ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగు మీకు సంక్షేమ పథకాలు అందించిన వైసీపీ ప్రభుత్వ పాలన మీకు నచ్చి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కావాలి అనుకుంటే ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు. గొట్టిపల్లి పంచాయితీలో గల యస్సి కోలనీ బిసి కోలనీ యాత పేట గొట్టిపల్లి కళ్ళాలు లలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగుగా ముత్తంశెట్టి దృష్టిలో పెట్టిన సమస్యలు తెలిపారు. జగనన్న కోలనీ ఇళ్ళు మంజూరు చేపట్టాలని, 500లీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని కోరారు. త్రాగునీరు పైపులు పగళ్లు వలన నీరు సరిగ్గా అందడం లేదు మరమ్మత్తులు చేసి త్రాగునీరు అందేలా చూడాలని అన్నారు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని, సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కు ముత్తంశెట్టి ఆదేవాలు జారీ చేశారు. సమస్యలు విని సమస్యలు పరిష్కారం కి శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి స్థానికులు సంతోషం ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఒక నిజం... చంద్రబాబు ఓ అబద్ధం...

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఉవ్వెత్తున ఎగిసి ఉత్సాహంగా సాగింది. విశాఖ నగరంలోని డైమండ్ పార్కు నుంచి డాబాగార్డెన్స్, జగదాంబ, పూర్ణామార్కెట్ మీదుగా టౌన్ కొత్తరోడ్డుకు జనసందోహం మధ్య బైక్ ర్యాలీ స్వాగత యాత్రతో సామాజిక సాధికార బస్సు చేరుకుంది. అంతకు ముందు నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించి, అభివృద్ధి, పనులను పరిశీలించారు. అనంతరం టౌన్ కొత్త రోడ్డులో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ జగన్ ఒక నిజం... చంద్రబాబు ఓ అబద్ధం... బాల కార్మిక వ్యవస్థను రూపుమాపిన దివ్య ఔషధం జగనన్న అమ్మఒడి అని అన్నారు. సామాజిక సాధికారత అనే మాట చెప్పడానికి జగన్‌కు తప్ప దేశంలో మరే నేతకు అర్హత లేదన్నారు. అణగారిన వర్గాలకు ఆలోచన చేసే శక్తి లేదన్నది చంద్రబాబు భావన అని మండిపడ్డారు. మోసానికి ఒక రూపం, అబద్ధానికి ఒక రూపం చంద్రబాబు అని విమర్శించారు. అనుభవం కలిగిన నేతనంటూ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తాడని, బీసీ అప్పులు తీర్చేస్తానని, ఇంటికో ఉద్యోగం, మహిళలను డ్వాక్రా రుణాలు కట్టిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేసిన నాయకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. నిజం అంటే జగన్, అబద్ధం అంటే చంద్రబాబు అని నినదించారు. మత్స్యకారులకు కష్టం వస్తే గంటలో చెక్కులు పంపిణీ చేయించిన నేత జగన్ నిజమైన నేత అయితే మోసాలతో కాలం వెళ్లబుచ్చే అబద్ధం చంద్రబాబు అన్నారు. అబద్ధం 14 ఏళ్లు ప్రజలని పట్టి పీడిస్తే, నిజం రూపంలో కలలను సాకారం చేస్తున్న జగన్ మనకు ముద్దు అని పేర్కొన్నారు. పేదరికం నిర్మూలించడానికి వచ్చిన అవతార రూపమే జగన్ అని అభివర్ణించారు. అమ్మఒడి అనే ఔషధం వేసి బాల కార్మిక వ్యవస్థను రూపు మాపిన స్ఫూర్తి దాయక నేత జగన్ అన్నారు. మరోసారి సీఎంగా జగన్ గెలుపు ఉత్తరాంధ్ర నుంచే ఆరంభం కావాలన్నారు. చతికిల పడ్డ విద్యా వ్యవస్థను పునరుద్ధీకరించడం అభివృద్ధి కాదా...? గత పాలకుల హయంలో విద్యా ఎంత దయనీయ పరిస్థితలో ఉండేదో వివరిస్తూ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని పిల్లలకి నాణ్యమైన విద్య అందిస్తూ తల్లి మొహంలో కనిపించే ఆనందం అభివృద్ధి ఎందుకు కాదో చెప్పాలని ప్రశ్నించారు. స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లుగా రాజ్యాంగం ప్రకారం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి జరగాల్సి ఉన్నా సాధ్యం కాలేని పరిస్థితిలో రాజ్యాంగానికి గౌరవం లేని దుస్థితిలో, తన నాలుగున్నరేళ్ల పాలనలో అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసి సామాజిక సాధికారతకు చోదక శక్తిగా జగన్ నిలిచారన్నారు. కాలువలు, రోడ్లు ,భవనాలు నిర్మిస్తే క అభివృద్ధా, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం అభివృద్ధా అన్నది చెప్పాలని కోరారు. ప్రజల డబ్బును చంద్రబాబు తమ ఖాతాల్లో వేసుకున్నారని, జగన్ బడుగు, బలహీన వర్గాల చేయూతనిచ్చేలా వారిఖాతాల్లో వేస్తున్నారన్నారు. పేదరికం దేనికి అడ్డంకి కారాదన్నాది సీఎం జగన్ అభిమతమని స్పీకర్ తమ్మినేని ఉద్ఘాటించారు. వెనుకబడిన వర్గాల ఆత్మ గౌరవమే ఈ సామాజిక సాధికార యాత్రని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఎన్నో పార్టీలు పాలించినా సరే ఇంత జవాబుదారీతనం, పారదర్శకత ఎన్నడూ లేదని సీఎం గా జగన్ హయాంలో ఎటువంటి మధ్యవర్తులు, అవినీతి లేకుండా నేరుగా అర్హులకు లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. చంద్రబాబు ఎవరిని అడిగి రాజధానిగా అమరావతిని కట్టారా, తాను రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి, తన కుటుంబీలకులకు, కుల వర్గాలకు లబ్ధి చేయడానికి అమరావతిని రాజధానికగా అర్ధరాత్రి ప్రకటించారని విమర్శించారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చిన గౌరవం నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. మరోసారి సీఎం జగన్ గెలుపు ఉత్తరాంధ్ర నుంచే ఆరంభం కావాలన్నారు. మత్స్యశాఖ మంత్రి సీదరి అప్పలరాజు మాట్లాడుతూ, అభివృద్ధిలో వెనుకబడిపోయిన ఉత్తరాంధ్ర ప్రజలు ఇకనైనా మేల్కొనాలని పిలుపు నిచ్చారు. ఉత్తరాంధ్ర నుంచి ఉపాధి కోసం వలస పోకుండా విశాఖలో ఓడ రేవును నిర్మాణం చేపడుతు న్నారని వివరించారు. అమరావతి రైతులు తమస్వార్థం కోసం ఉద్యమాలు చేస్తున్నారని, రాజధాని ఉంటే తమ భూములకు రేట్లు పెరుగుతాయని, వ్యాపారాలు వస్తాయని పోరాటాలు చేస్తున్నారని, ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి కోసం జగన్ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటిస్తే చంద్రబాబు ఇక్కడ మాఫియాలు పెరిగిపోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిని రాజధాని చేస్తే అక్కడ మాఫియాలు, అన్యాయాలు,అ క్రమాలు జరగవా అని నిలదీశారు. ఉత్తరాంధ్రను అవమా నించేలా చంద్రబాబు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రోజులు దగ్గర పడ్డాయి కాబట్టి చంద్రబాబు నోట ఇలాంటి మాటలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తూ ఉత్తరా ంధ్రకు జగన్ గొప్పవరం ఇచ్చారని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవా ల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. ఒక మత్స్యకారుడిని పార్లమెంట్‌కు పంపి ఆత్మగౌరవాన్ని జగన్ చాటి చెప్పారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ఓడించేది కూడా ఓ మత్స్యకారుడైన కుప్పం నాయకుడు భరత్ కావడం ఖాయమన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో బోటు అగ్ని ప్రమాదం జరిగితే సీఎం జగన్ అండగా నిలిచి తక్షణ సాయాన్ని ప్రకటించారన్నారు. ప్రమాద ఘటన దగ్గరకు టీడీపీ జనసేన వంటి పార్టీలు అన్యాయంగా ఆందోళన చేస్తాయని ప్రభుత్వం ఉదారంగా చేయూతనిచ్చినా రాజకీయాలు చేయడం సబబు కాదని సీదరి అప్పలరాజు వ్యాఖ్యానించారు. మత్స్యకారులకు డబ్బు సాయం చేస్తానన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సినిమాల ద్వారా వచ్చిన డబ్బు కాకుండా టీడీపీ నుంచి తీసుకున్న ప్యాకేజీ డబ్బు ఇస్తారని మత్స్యకారులు ఎవరూ తీసుకోవద్దని పిలుపునిచ్చారు. మత్స్యకారులపై పవన్‌కు అంత అభిమానం ఉంటే, గతంలోచంద్రబాబు అవమానించినప్పుడు ఆయన్ను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సీఎం జగన్ పాలనలో మత్స్యకారులు ఆత్మగౌరవంతో జీవనం సాగిస్తున్నారని, పవన్ నేతల వద్ద చేయి చాచాల్సిన ఖర్మ పట్టలేదని ఎద్దేవా చేశారు.

### రాజ్యసభ సీట్లను చంద్రబాబు అమ్ముకుంటే, జగన్ తనని నమ్ముకున్న వారికి ఇచ్చారు...

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ, ప్రజలందరిని సరి సమానంగా చూడాలని పరితపించే సీఎం జగన్ సామాజిక సాధికారతను ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. ప్రతీ పేదవాడిని ఆర్థికంగా బలంగా నిలబెట్టేందుకు దమ్ముతో ధైర్యంగా రాజకీయంగా తలెత్తుకుని తిరిగేలా నిర్ణయం తీసుకున్న ఎకైక ముఖ్యమంత్రిజగన్ మాత్రమేనని ఉద్ఘాటించారు. పేదల జీవన స్థితిగతులను మార్చేందుకు సంక్షేమం చేపట్టి భారతదేశానికి నాంది పలికిన ఘనత జగన్‌దేనన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన ఏకైక ప్రజా నాయకుడు జగన్ అని, శాసనసభ, మండలి, రాజ్యసభ, కేబినెట్‌లో కూడా అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గత పాలకులు రాజ్యసభ సీట్లు అమ్ముకుంటే సీఎం జగన్ తనను నమ్ముకున్న వర్గాలకు కేటాయించారని, 9 రాజ్యసభ స్థానాల్లో 4 బీసీలకు కేటాయించిన చరిత్ర జగన్‌దని గుర్తు చేశారు. మానవ తప్పిదంగా ఫిషింగ్ హార్బర్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంటే జగన్ హుటా హుటిన స్పందించి బాధితులకు నూటికి 80 శ్శాతం సాయం చేస్తామని ప్రకటన చేసి తానున్నాననే అభయమిచ్చారన్నారు. హుదూద్ బాధితులకు ఇప్పటికీ పరిహారాన్ని టీడీపీ అందించలేకపోయిందని, మత్స్యకారులకు ప్రమాదం జరిగితే వెంటనే సాయమందించేలా చర్యలను జగన్ చేపట్టారన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చంద్రబాబు చేస్తే, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందడుగు జగన్ వేస్తున్నారన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, మత్స్యకారుడునైన నన్ను సీఎం మూడోసారి ముఖ్యమంత్రి చేడానికి సంకల్పించారని, ముఖ్యమంత్రి పిలుపు మేరకు వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. సామాజిక సాధికారతను తన భుజస్కందాలపై జగన్ వేసుకుని అమలు చేస్తున్నారన్నారు. గత పాలకులు కులాలను విభజించి బానిసలుగా చేసుకుని స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటే, సీఎం జగన్ మాత్రం అన్ని జాతులకు సమ ప్రాధాన్యతనిస్తూ అగ్ర వర్ణాలకు ధీటుగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సుల మేరకు నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా సరే తక్షణమే పరిష్కరించే బాధ్యత తనదేనంటూ ప్రజల సమక్షంలో ప్రమాణం చేశారు. వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఖాదర్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఏమైనా సరే ఫర్వాలేదు తనవాళ్లు బాగుంటే చాలు అనుకునే వ్యక్తి చంద్రబాబు అయితే అందరూ బాగుండాలి అందులో తానూండాలి అనుకునేవ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచన చేసేది వైసీపీ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 4 శాతం రిజర్వేషన్లతో అనేక రంగాల్లో అభివృద్ధి సాధించగలిగామని, సీఎం జగన్ మైనార్టీలకు డిప్యూటీ సీఎం కూడా కేటాయించారని వివరించారు. ముస్లింలకు షాదీ తోఫా అప్పట్లో కేవలం రూ.50 వేలు ఇస్తే, జగన్ లక్ష రూపాయలు చేశారని, ఇమామ్‌లకు రూ.5 నుంచి 10 వేలు చేశారని, వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నందుకు జగన్‌నే తమ నమ్మకమని ఉద్ఘాటించారు. హజ్ యాత్రకు కూడా విశేషంగా ఆర్థిక సాయం చేస్తూ చేయూతనిస్తున్నారని కొనియాడారు.

## సాయం కోసం ఎదురుచూపు ..

విశాఖసిటీ,నవంబర్ 22, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం జరిగి మూడురోజులు గడిచాయి. అయినా ఎటువంటి సహాయం అందకపోవడంతో బోటు కార్మికులు ఎదురుచూస్తున్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి నాయకులు వస్తున్నారు. ఫోటోలు తీసుకుంటున్నారు, ప్రభుత్వం అన్నివిధాలుగా ఆధుకుంటుందని చెప్పి వెళ తున్నారని కానీ ఇప్పటికి ఎటువంటి సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్థాకలితోనే ఉంటున్నామని నేతలు వచ్చి కనీసం బచ్చేం అయినా ఇస్తారని ఎదురుచూస్తూన్నామని అంటున్నారు. బోటు ప్రమాదంలో కాలిపోయిన బోటుకి ప్రభుత్వం 80 శాతం అందిస్తామని చెప్పుతున్నారని ప్రతీ బోటుపైనా ప్రత్యేక్షంగా, పరోక్షంగా సుమారు 30 మంది బతుకుతున్నారని వారికి రోజు కూలీ రాక ఆకలితోనే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని కన్నీటి పర్యాంతమఅవుతున్నారు. కాలినశకలాలు చూస్తూంటే తమ జీవితం ఏవిధంగా ఈదాలో, కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో అని తలలు పట్టుకుంటున్నారు.

## టి-20 మ్యాచ్‌కు సర్వం సిద్ధం

### 3వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు - ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

విశాఖలో ఈనెల 23న జరగనున్న ఇండియా ఆస్ట్రేలియా టీ–20 క్రికెట్ మ్యాచ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి ఏసీఏ వీడీసీఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మ్యాచ్‌కు సంబందించిన జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేపట్టింది. సుమారు 3వేల మంది సిబ్బందితో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అయ్యన్నార్ ఏసీఏ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాథ్‌రెడ్డి తదితరులు గ్రౌండ్‌ను పరిశీలించి ఏర్పాట్లుపైన సమీక్షించారు. ట్రాఫిక్ ఆకాంక్షలు కూడా మొదలు రానున్నాయి. అంతర్జాతీయ మ్యాచ్‌ను దృష్టిలో ఉంచుకొని ఆర్గనైజింగ్ కమిటీ కూడా ఆఖరి ఆఖరి సమావేశం ముగించింది. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగుల సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నాట్లు కలెక్టర్ ప్రకటించారు. ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకుని వాహనాలన్ని దారి మళ్లీస్తామని ఇందుకోసం ప్రత్యేకంగా డీఎస్పీ స్థాయి అధికారుల్ని నియమించామని సీపీ రవిశంకర్ స్పష్టం చేశారు.

## ప్రతి పక్షాల నుంచి రక్షణకే సాధికార యాత్ర

7వ పేజీ తరువాయి..

ఫార్చ్యూన్ ఇన్ హోటల్‌లో బుధవారం మధ్యాహ్నం వైసీపీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో సొంత సామాజిక వర్గానికి కీలక పదవులు ఉద్యోగ బాధ్యతలు కల్పించారని ఆరోపించారు. సొంత సామాజిక వర్గం బాగుండాలని ఆలోచన కలిగిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. సామాజిక సాధికారత అంటే..ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల అభివృద్ధిని చాటి చెప్పిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్ని సమాజిక వర్గాలను ఆదరించి ఉన్నత పదవులు కట్టబెట్టారని కొనియాడారు. పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్య విద్యా కానుక, గోరుముద్ద, నాడు–నేడు వంటి సంక్షేమ పథకాలు పేదకులకు అందిస్తున్నరని తెలిపారు. ఒక్క బటన్ నొక్కి నేరుగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనానరు. ప్రజల్లో వెనుకబాటు తనం పోవాలని కుల గణనకు శ్రీకారం చుట్టారన్నారు. రాజ్యసభకు నలుగురు బీసీ మంత్రులను ముఖ్యమంత్రి ఇచ్చారన్నారు. చంద్రబాబు పాలనలో మంచి పదవులు ఇచ్చింది లేదని విమర్శించారు. సామాజిక సాధికార యాత్రకు చూసి టీడీపీకి భయం పుట్టుకొచ్చిందన్నారు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరా ్ధ్ మాట్లా డుతూ గత నెలరోజులుగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో సాధికార యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసిన పనులు చెప్పడానికి చేస్తున్న యాత్ర ఇది అన్నారు. ఫిషింగ్ హార్బర్ ఘటనపై ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇవ్వడానికి ముందుకు వచ్చిం దని తెలిపారు. ప్రజలకు తమదన్నారు. బస్సుయాత్రను విజయవంతం చేయాలని దక్షిణ నియో జకవర్గం ప్రజలను కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షత జరిగిన సమా వేశంలో వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి మేయర్ గొలగాని హరివెం కటకుమారి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి జిల్లా వైసీపీ అధ్యక్షులు కోలా గురువులు మైనార్టీ వక్త బోర్డు ఛైర్మన్ ఖాదర్ భాషా, బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, దక్షిణ నియోజకవర్గం పరిశీలకులు వీసం రామకృష్ణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవగాంధీ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ జాన్ వెస్లీ మత్యకార కార్పొరేషన్ ఛైర్మన్ పేర్ల విజయ్‌చంద్రర్ ద్రోణంరాజు శ్రీవాత్సవ పాల్గొన్నారు.

## బీసీలను నడ్డి విరుస్తున్న జగన్‌రెడ్డి : బుద్ధ



అగనంపూడి, నవంబర్ 22, ప్రభాతవార్త

రూ.75వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్‌రెడ్డి అని స్థానిక సంస్థలు ఎన్నికలలో ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు హాయాంలో 44శాతాం బీసీలు ఉన్నవారికి 34శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేస్తే జగన్‌రెడ్డి 24 శాతానికి కుదించి 16,800వేల రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేసి బీసీల గొంతు కోస్తున్న పెత్తందారు జగన్‌రెడ్డినని బుధవారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన జిల్లా బీసీ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో కార్పొరేషన్లు కుల సంఘాల ఫెడరేషన్ ల ద్వారా 4లోల మందికి 3700కోట్లు సబ్సిడీ రుణాలు ఇస్తే 56కార్పొరేషన్ పెట్టిన జగన్ రెడ్డి రూపాయి కూడా బీసీలకు ఖర్చు చేయలేదని చంద్రబాబు బీసీలకు భూములు కొనుగోలు చేసి అందిస్తే జగన్ బీసీల నుంచి 8వేలు అసైన్ భూముల్ని బలవంతంగా లాక్కున్నారని ఇది ముమ్మాటికి జగన్‌రెడ్డి పెత్తందారీ వ్యవస్థగా వ్యవహరించారని అన్నారు. బుధవారం జరిగిన సమావేశానికి అధ్యక్షతన వహించిన బీసీ పార్లమెంట్ అధ్యక్షులు గిరిజాల లక్ష్మణరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు బీసీలకు 5వేల మందికి విదేశీ విద్య 1,50,000స్టడీ సర్కిల్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 2,13,000మందికి విదేశి శిక్షణ ఇప్పించి 76000 మందికి ఉద్యోగాలు ఇప్పించగా బెస్ట అవైలబుల్ స్కూల్ ను వంటి పథకాలను రద్దుచేసి వారికి తీరన ఆన్యాయం చేశారని లక్ష్మణరావు మండిపడ్డారు. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీల బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రబుత్వంలో బీసీలపై రోజువారిగా దాడలు చేస్తూ 74మంది బీసీల హత్య చేయించి 800మంది పై తప్పుడు కేసులు అన్యాయంగా పెట్టించి మరో 3వేల మందిపై దాడులకు పాల్పడ్గారని ఇది జగన్‌రెడ్డి ప్రభుత్వం పెత్తందారి వ్యవస్థకు నిలువుటద్దంగా నిలుస్తుందని నీలబాబు అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 13బీసీ భవనాలు, 1187కమ్యూనిటీ హాల్‌లో నిర్మాణాలు తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో మంజూరైన వాటిని రద్దు చేసిన జగన్‌రెడ్డి ముమ్మాటికి బీసీల ద్రోహి అని శ్రీనివాసరావు అన్నారు. బీసీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు మాట్లాడుతూ ఏపీఐఐసీ టీటీడీ, ఆర్టీసీ వంటి రాష్ట్ర స్థాయిలో ప్రముఖ సంస్థలకు ఛైర్మన్లుగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనర్టీలు ఉంటే ఇప్పుడు అన్నింటి పదవుల్లో తమ రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి పెత్తందారీ పదవిని పొందారని నూకరాజు అన్నారు జిల్లా నోబుల్ టీచర్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ మట్లాడతూ చంద్రబాబు నాయుడు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తే ఎయిడెడ్ స్కూల్స్ ప్రొత్సహిస్తే ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు కల్పిస్తే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అవి అన్ని కూడా నిర్వీర్యం చేశారని సత్యనారాయణ ఆవేదన వ్యక్త పరిచారు ఈసమావేశంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, రేసుపూడి రమణ, అడ్డు శంకర్రావు మల్ల లోవ కృష్ణ కొత్తూరు గడప విల్లూరి రమణబాబు కోన శ్రీను, వేగి వెంకటరావు బర్ల నాగరాజు పెంటకోట ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రూ. ఆరు కోట్ల రుణ లక్ష్యం : క్లస్టర్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్

రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల క్లష్టర్ నాలుగు మండలాలు పరిధిలో రూ.6కోట్లు స్త్రీనిధి రుణ లక్ష్యమని మేనేజర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో జరిగిన ఆడిట్‌కు వచ్చిన ప్రవీణ్‌కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ రూ.6కోట్లు రుణాలను 1,200 మంది మహిళలకు ఇవ్వాల్సి ఉండగా 563 మందికి రూ.3.48 కోట్లు రుణాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. రాజవొమ్మంగి మండలంలో రూ.2.58కోట్లు, అడ్డతీగల మండలంలో 0.98 లక్షలు ఇచ్చామన్నారు. గంగవరం, వై.రామవరం మండలాల్లో గత మూడేళ్ళుగా రుణ బకాయిలు వసూలు పూర్తి కాలేదన్నారు. గంగవరం మండలంలో 700 మంది రూ.26 లక్షలు, వై.రామవరం మండలంలో 400 మంది రూ.21 లక్షలు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మండల సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, సిసిలు పూర్ణిమ, నానిబాబు, సూర్యనారాయణ, కాసులమ్మ, సిబ్బంది రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల విభజనతో రేంజ్‌లో కలిసిన 6193 హెక్టార్ల అటవీ ప్రాంతం



రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో జిల్లాల విభజన వలన ఇప్పటివరకూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల ఏలేశ్వరం రేంజ్‌లో కొనసాగిన రాజవొమ్మంగి మండల వాతంగి, లోదొడ్డి టేకు, అటవీ ప్రాంత మంతా రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోకి వచ్చిందని రేంజర్ మడకం అబ్బాయిదొర తెలిపారు. బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాజవొమ్మంగి రేంజ్‌లో 6193.44 హెక్టార్లు అటవీప్రాంతం కలిసిందని అన్నారు. షెడ్యూల్ ఏరియా లేదన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో 35,803.54 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉండగా వాటిలో 1,669.75 హెక్టార్లలో టేకు ప్లాంటేషన్ ఉందన్నారు. వంచంగి, కొండలింగంపర్తి, ప్రాంతాలన్నీ రాజవొ మ్మంగి రేంజ్ పరిధిలోకి వచ్చాయన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో 13 బీట్‌లు ఉన్నాయని వెల్లడించారు. బడదనాంపల్లి, జెడ్డంగి, లోదొడ్డి, కిమ్మలగడ్డ అటవీ ప్రాంతాల్లో ఉన్న బేస్‌క్యాంపుల్లో 20 మంది పనిచేస్తున్నారన్నారు. 36 మంది అటవీ సిబ్బందికి 17 మంది కొరత ఉందన్నారు. ముగ్గురు బీట్‌ఆఫీసర్లు, 12 మంది అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, ఇద్దరు సెక్షన్ ఆఫీసర్ల ఖాళీలు భర్తీ కావాల్సి ఉందని రేంజర్ అబ్బాయిదొర వివరించారు.

## కైలాసగిరి తవ్వకాలపై హైకోర్టు స్టేటస్కో

విశాఖసిటీ,నవంబర్ 22, ప్రభాతవార్త

కైలాసగిరి కొండ దిగువన తవ్వకాలపై ఏపీ హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలు ఇచ్చింది. తేన్నేటి పార్క్ పార్కింగ్ కోసం కొండను తవ్వుతున్నట్టు దాఖలైన పిటీషన్ ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణలో కొండను నిబంధనలకు విరుద్ధంగా తవ్విపార్క్ కోసం నిర్మాణం చేపట్టారని హైకోర్టులో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు చేపడుతోందని కోర్టుకు తెలిపిన పిటీషనర్ న్యాయవాది కెయస్ మూర్తి కౌంటర్ ధాఖాలు చేయాలని విశాఖ మున్సిపల్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటి వరకు యధాతదస్థితిని కొనసాగించాలని తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా వేశారు.

## భూపట్టాల పంపిణీ కార్యక్రమం



పెదబయలు, నవంబర్ 22, ప్రభాతవార్త

వైస్ జగనన్న శాశ్వత భూపట్టాలు పంపిణీ చేస్తున్న అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జగనన్న శాశ్వత భూపట్టాల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ సిహెచ్ కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ హజరయ్యారు. రెవెన్యూ ఉద్యోగులు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణకు పూలగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగనన్న రైతుల జీవనపరిస్థితులు గూర్చి క్షుణంగా తెలుసు న్నారు. నవరాత్నల్లో భాగంగా మన ముఖ్యమంత్రి గిరిజన పేదరైతులకు శాశ్వతం భూ హక్కు పట్టాలు పంపిణి జరుగుతుందని భూ పట్టా ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు అరెమెరా గ్రామంలో 50 కుతంగిపుట్టు 70 తోరంగుల 33 పెదవంచరంగి 45 బూరుగువీధి 31 జాముదాల 96 పులుసు మామిడి 49 ఎస్ఐ మెంట్ పట్టాలు 59 పట్టాల పంపిణి జరగడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ఇంకనూ 64 నుండి 72 వరకు గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. గతంలో 72 గ్రామాల్లో భూ సర్వే జరిగిందన్నారు. మండలం మొతంగా ఇంకా 200 గ్రామాల్లో సర్వే జరగవలసిన వి పెండింగ్‌లో ఉన్నావన్నారు. అనంతరం గిరిజన సహకార సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత గ్యాస్ కనెక్షన్స్ జిసిసి బ్రాంచి మేనేజర్ గాసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఫాల్గుణ పంపిణి చేశారు. రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ ఎంపీడీఓ, ఎల్. పూర్ణయ్య బ్రాంచి మేనేజరు, ఒలెసు గాసి, డిటి రంగారావు, ఎంపీపీ, బోండ, వరహాలమ్మా జడ్పీటీసీ కె.బొంజు బాబు వైస్ ఎంపీపీ కొర్ర రాజుబాబు వైఎస్సార్సీపీ మండల కన్వినర్ కొర్రా కనకరాజు ఆర్ఐ రిమెలి సింహాచలం పి కిరణ్ కుమార్ విఆర్ఓ కె సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 22, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం లో బుధవారం జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఆ అర్జీలను వెంటనే పరిష్కరించే విధముగా చర్యలు చేపట్టారు. ఏ సమస్యపై వచ్చిన వెంటనే అధికారులు పిలిచి సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మండలంలోని మునిసిపాలిటీ పరిధిలో గాని ఎటువంటి సమస్యకైనా ఈ కార్యక్రమంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ జాహ్నవి అన్నారు. ప్రజల వద్ద నుండి 91 గ్రీవెన్స్ సమర్పించాలని వీటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 56 దరఖాస్తులు వచ్చాయని 35 రెవెన్యూ అర్జీలు వచ్చాయని స్థానిక తహశీల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, అనకాపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి చిన్ని కృష్ణ, డిఎల్డి ఓ మంజుల వాణి, అన్ని శాఖలకు సంబంధించిన ఉన్నత అధికారులు అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో మండల స్థాయి స్పందన కార్యక్రమం



యలమంచిలి, నవంబర్ 22, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎర్రయ్య దొర యలమంచిలి మున్సిపాలిటీ నందు కలిసిపోయిన ఎనిమిది గ్రామాల ప్రజలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. యలమంచిలి మండలం నందు కట్టుపాలెం కొకరాపల్లి పెద్దపల్లి రామారాయుడుపాలెం తేరువు పల్లి యలమంచిలి ఎర్రవరం గ్రామాలు అన్నియు కూడా వ్యవసాయ ఆధారిత గ్రామాలు ఉపాధి హామీ చట్టం ప్రకారం 100 రోజులు పని కల్పించడం ఉపాధి హామీ పథకం ద్వారా 2950మంది జాబ్ కార్డులు కలిగి ఉన్నారని గ్రామాలన్నీ మున్సిపాలిటీ నందు కలిసిపోయి ఉండమని ప్రభుత్వం మున్సిపాలిటీ నందు ఉన్న గ్రామాలకు ఉపాధి హామీ పనులు చేయుటకు అవకాశం లేదని ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామాలు చాలామంది ఎస్సీ ఎస్టీ కుటుంబాలు పేద నిరుపేద కుటుంబాలు చాలా ఉన్నాయని వారందరూ కూలి పనులపై ఆధారపడి ఉన్నారని ప్రస్తుతం గ్రామాలలో సరియైన కూలి పనులు లేకపోవడం వలన ఆ పేద కుటుంబాలన్నీ ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నాయని ఈ గ్రామాలు సుమారు 2600 ఎకరాలు వరకు పంట భూమి ఉన్నదని ఈ పంట భూమికి నిరంధించే కాలువలకు ఉడక తీయకపోవడం వలన సన్నా చిన్న కారు రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని చాలామంది రైతులు మెట్ట భూములు కలిగి ఉన్నారని వీరందరూ పండ్లు తోటలు మొక్కలు పెంపకం కొరకు మిక్కిలి ఆసక్తి కలిగి ఉన్నారని ఈ గ్రామాలు చెరువు కాలవలు కొండ ప్రాంతాలు విస్తారంగా ఉన్నాయని దీనివలన వీరందరికీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించేటట్టుగా చర్యలు చేపట్టాలని కోరారు. యలమంచిలి మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ కౌన్సిలర్ వెంకట్ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి తక్షణ సహాయం క్రింద రూ.10వేలు అందజేత

వి.ఆర్.పురం, నవంబర్ 22, ప్రభాతవార్త



ఇటీవల వి.ఆర్.పురంలో గుండెపోటుతో మరణించిన ఆటో కార్మికుడు ముత్యాల గంగరాజు కుటుంబానికి వై.ఎస్.ఆర్ బీమా క్రింద రూ.లక్ష రూపాయలు మంజూరు కాగా, అట్టి నగదు నుండి తక్షణ సహాయం క్రింద రూ.10వేలను స్థానిక సర్పంచ్ సోడి నర్సమ్మ, వైఎస్ ఎంపిపి ముత్యాల భవానీల చేతుల మీదుగా, బాధిత కుటుంబానికి అందజేశారు. బుధవారం సర్పంచ్ నర్సమ్మ, వైఎస్ ఎంపిపి భవాని, వైసిపి నాయకుల బృందం సభ్యులు గంగరాజు నివాస గృహాన్ని సందర్శించారు. మృతుడి భార్య నర్సమ్మ, వారి పిల్లలను పరామర్శించారు. మిగతా బీమా డబ్బులు రెండు మూడు రోజుల్లో బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని, వారు నర్సమ్మ తెలిపారు. కార్యక్రమంలో జె.సి.ఎస్ మండల ఇంఛార్జ్ బొడ్డు సత్యనారాయణ, వైసిపి నాయకులు ముత్యాల గౌతమ్, ముత్యాల సుమన్, వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, సచివాలయం మహిళ పోలీస్ బెతి సాయి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కమిటీల ద్వారా నాడు-నేడు నిర్మాణ పనులు నిర్వహించాలి

### మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి



హుకుంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలో మంజూరైన అంగన్వాడీ కేంద్రాల్లో రెండో దశలో మంజూరైన అంగన్వాడి కేంద్రాల నాడు-నేడు నిర్మాణ పనులు అంగన్వాడీ కమిటీల ద్వారా నిర్వహించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గల స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నాడు నేడు పనులపై అంగన్వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అంగన్వాడీ కేంద్రాలకు నాడు - నేడు నిర్మాణ పనుల ద్వారా రూపురేఖలు మారలున్నాయన్నారు. మండలంలో 67 భవనాలకు మరమ్మత్తుల గాను, విద్యుత్ సౌకర్యము, మరుగు దొడ్లు, తదితరు పనులు చేపడంటూ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ బాలచంద్ర మనదేవి, అర్డబ్ల్యూఎస్ ఏఈ ధృవకుమార్, మండల విద్యాశాఖ అధికారి కోడా ఈశ్వరరావు, పాల్గొన్నారు.

## భూ రీసర్వేతో గిరిజనులకు ఎంతో మేలు

హుకుంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త



భూ రీసర్వేతో గిరిజనులకు ఎంతో మేలు చేకూరుతుందని తాడపుట్టు సర్పంచ్ సోమని సత్యవతి తెలిపారు. తాడేపూడి పంచాయతీలో గల గుర్రాడ గ్రామంలో ఇటీవల జరిగిన భూ రీ సర్వే ద్వారా పట్టాలను పంపిణీ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూరి సర్వేతో పాటు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేయడం ఆసామాసి విషయం కాదని ఆమె తెలిపారు. ఈ హక్కు పత్రాలు పొందడం వల్ల గిరిజనుల ముఖలలో ఆనందం అంతా ఇంత కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమలి లక్ష్మయ్య వార్డు మెంబర్లు సీధరీ రాజారావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో బాలవికాస్ దినోత్సవం



మాడుగుల, నవంబర్ 22, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి 98వ జన్మదిన వేడుకలు సందర్భంగా బుధవారం బాలవికాస్ దినోత్సవం మాడుగుల బాబా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస్ విద్యార్థులచే నగర సంకీర్తన శ్లోకాలు, స్లోగన్లు పట్టించారు. అనంతరం గ్రామంలో గల వివిధ వాహనాలకు బాబా స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు ఎం.చంద్రకళ, సిహెచ్ సరస్వతి,సమితి ప్రతినిధులు పి బలరాం రాజుకొండ తదితరులు పాల్గొన్నారు.

## చంపగుడ గ్రామంలో గిరిజనులకు దుప్పట్లు పంపిణి

అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా తగరపువలసకు చెందిన కొండపేటకు చెందిన ప్రయర్ పవర్ చర్చి బుధవారం నాడు అనంతగిరి సరస్వతీ నగర్, అరకులోయలోని చంపగుడ గ్రామాల్లో హెల్పింగ్ హ్యాండ్ సంస్థ పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ డైరెక్టర్ పాస్టర్ తిమోతీ మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా పెరుగుతూ ఉండడంతో ఈ ప్రాంతంలో పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. తమ సంస్థ విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు గిరిజన ప్రాంతంలో చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## పుత్తడి గైరంపేటలో గ్రామ సంఘాల సమావేశం

గొలుగొండ, నవంబర్ 22, ప్రభాతవార్త



పుత్తడి గైరంపేట గ్రామ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక జనరల్ బాడీ మీటింగ్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం బాధ్యతలు, పనితీరు, పుస్తక నిర్వహణతో పాటు పలు అంశాలను చర్చించారు. అంతర్గాత అప్పులు గురించి, బ్యాంకు వారీగా యాక్షన్ ప్లాన్ గురించి గ్రూప్ సభ్యులకు వివరించారు. అనంతరం జరిగిన గ్రామ సంఘం అంతర్గత ఆడిట్లో భాగంగా గుర్తించిన రికవరీ మొత్తం పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ సంఘంలో జరిగిన లావాదేవుల గురించి పూర్తిస్థాయిలో వివరించడం జరిగింది. బ్యాంకు లింకేజ్, సామాజిక తనిఖీలు పై గ్రూప్ సభ్యుల సమక్షంలోనే వివరంగా తెలియజేశారు. స్వయం సహాయక సంఘ ఎంటర్ ప్రెన్యూర్, విపి విఆర్ సర్వేపై అవగాహన కలిగించారు. స్త్రీనిధి ఉన్నతి, సిఐఎఫ్ రికవరి, వైఎస్సార్ చేయూత వంటి అంశాలపై గ్రూప్ సభ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. పొదుపులు సభ్యత్వం డ్వాక్రా సంఘాల సభ్యులు కట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఏసి సత్యనారాయణ, సీసీ గోవింద్ గ్రామసంఘం అధ్యక్షులు, వి.ఒ.ఎ ముంత వరహాలు బాబు, గ్రామ సర్పంచ్ పత్తి రమణ, అంగన్వాడి టీచర్, డ్వాక్రా మహిళలు హాజరు హాజరయ్యారు.

## ఏఎల్‌పురంలో మళ్లీ జగనే కావాలి..



గొలుగొండ, నవంబర్ 22, ప్రభాతవార్త

మళ్లీ జగనే కావాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఏఎల్ పురం సచివాలయంలో సర్పంచ్ లోచుల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమా వేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు, జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ మాట్లాడుతూ మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరించారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ముఖ్యమంత్రిగా ఉండడం ఎంత అవసరమో తెలియజేసేందుకు ఏమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హతను బట్టి ఏ సిఫార్సు లేకుండా ఇంటికి చేరే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరల సీఎంను చేసేందుకు ప్రజలంతా పట్టుదలతో పనిచేయాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎన్ని కుట్రలు చేసినా మాకు జగనే సీఎంగా కావాలనే దృఢ సంకల్పంతో ప్రజలంతా జగన్ వెంట నడిచేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా నూరు శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఇంతటి సంక్షేమ పాలన ఇంత ప్రజాదరణ మునిపెన్నడు ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. ప్రజలంతా గమనించాలని ఇటువంటి దళారీలు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతుందని తెలిపారు. అలాగే గ్రామ వాలంటీర్లు ద్వారా వివరాలు సేకరించి సచివాలయాలకు అందజేస్తున్నారని అన్నారు. ఏమైందిప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డి రఘురాం, కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి రాజేష్, ఎంపీటీసీలు చింతల బుల్లిప్రసాద్, మామిడి కృష్ణ, సీనియర్ నాయకులు లగుడు మురళితో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## గోశాలమ్మ తల్లి ఆలయానికి రాయపురెడ్డి10,116 విరాళం

మాడుగుల, నవంబర్ 22, ప్రభాతవార్త



మాడుగుల మండలం కాశిపురం గ్రామంలో వెలిసిన్న శ్రీ గోసాలమ్మ తల్లి నాలుగో వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ లీడర్ రాయపరెడ్డి కృష్ణ బుధవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీకి సభ్యులు సేనాపతి సముద్రంకు రూ.10,116లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జాజిమొగ్గల రాము జాజిమొగ్గల అప్పారావు జాజిమొగ్గుల మంగలక్ష్మి జనసేన నాయకులు పడాల చాణిక్య తరుణ్ కృష్ణ రావు ప్రసాద్ జాజిమొగ్గల్ చిరంజీవి సేనాపత కృష్ణ బొడ్డి లోకేష్ బొడ్డు రమణబాబు గంగరాజు బొడ్డు వెంకట్రావు బొడ్డి మోహన్ జాజిమొగ్గల్ శ్యామ్ సేనాపతి బాలరాజు, లోకేష్, రవణబాబు విరోధి గణేష్ పేలురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో రాష్ట్ర స్థాయి దిశ కమిటీ తొలి సమావేశం

### వివిధ అభివృద్ధి పథకాల అమలు పర్యవేక్షణపై రాష్ట్ర స్థాయిలో దిశా కమిటీ ఏర్పాటు



మాడుగుల, నవంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి దిశ కమిటీ తొలి సమావేశం ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అధ్యక్షతన బుధవారం వెలగపూడి సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి దిశ కమిటీ చైర్మన్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, అయితే వారి తరపున ఈ కమిటీకి అధ్యక్షత వహించి రాష్ట్రంలో కేంద్ర పథకాల అమలు తీరును సమీక్షించే అవకాశాన్నిచ్చినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు బుధవారం అయినా ఇక్కడ విలేకరులకు తెలియజేశారు. గ్రామస్థాయిలో అమలు అయ్యే అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధంగా పర్యవేక్షించేందుకు ప్రభుత్వ నిధులు వినియోగం సరిగ్గా జరిగేలా చర్యలు చూడడం కోసం ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా ప్రభుత్వం జరిగే కార్యక్రమాల నేపథ్యంలో ప్రతి పైసా సరిగా ఖర్చు జరిగేలా చూడడం కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల స్థానంలో రాష్ట్ర జిల్లా స్థాయి దీక్ష కమిటీలను ఏర్పాటు చేయబడ్డాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు సమర్ధవంతంగా, పారదర్శకంగా అమలు జరిగేలా చూడడం. ప్రయోజనాలు నిర్ణీత కాలంలో నిరుపేదలకు అందేలా చూడడమే వీటి ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన గ్రామీణ శాఖ కమిటీ సభ్యులు ఉంటారని జిల్లాలో ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా నామినేట్ సభ్యులు ఉంటారని తెలిపారు. కేంద్ర రాష్ట్రస్థాయి దిశ పరిధిలోకి 38 ప్రభుత్వ పథకాలపై వీరి పర్యవేక్షణలో ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్రస్థాయిలో దిశ కమిటీ సమావేశాలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో అమలు పరుస్తున్న 38 కేంద్ర సహాయక కార్యక్రమాల అమలు తీరుపై సమగ్ర చర్చ జరిపారు రాష్ట్ర స్థాయి దిశ కమిటీ ఎమినెంట్ పెర్సన్ జీవిఎల్ నరసింహారావు, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సూర్య కుమారి, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్ సురేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జానకి, సెర్ప్ సీఈఓ ఇంతియాజ్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ తదితరులతో పాటు పలు కేంద్ర పథకాలను అమలు చేసే హెచ్వోడీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలను ఆదుకోండి

### వైవి సుబ్బారెడ్డికి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వినతిపత్రం



పాడేరు,నవంబర్22, ప్రభాతవార్త

పాడేరు నియోజక వర్గంలో వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహకారం ప్రభుత్వం నుంచి అందించాలని కోరుతూ పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డికి విన్నవించారు. విశాఖపట్నంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వైవి సుబ్బారెడ్డిని భాగ్యలక్ష్మి మర్యాదపూర్వక కలిసి వినతిపత్రాన్ని అందించారు. పాడేరు మండలం సలుగు గ్రామానికి చెందిన పూలం నూకరాజు వరి కోతల నిమిత్తం వెళ్తున్న క్రమంలో జరిగిన వ్యాన్ బోల్తా పడ్డ ప్రమాదంలో మృతి చెందారు. రెండు రోజుల క్రితం చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి గెమ్మిలి నిత్య కుటుంబానికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ విషయంపై వైవి సుబ్బా రెడ్డి సానుకూలంగా స్పందించారు. అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నుంచి వారికి ఆర్థిక సహకారం అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.

## 26న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



చోడవరం, నవంబర్ 22, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఈనెల 26వ తేదీన కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం తెలిపారు. 1981లో ప్రారంభమైన ఈ కళాశాల మొదటి సారిగా నాక్ ముదింపునకు సిద్ధమైందన్నారు. ఈ సందర్భంగా నాక్ బృందం కళాశాలను సందర్శిస్తున్న నేపథ్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాబట్టి విద్యార్థులు అందరూ 26వ తేదీ ఉదయం 10గం.కు విధిగా హాజరై కళాశాల అభివృద్ధికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన వైకాపా నేత పత్నిరావు

గాజువాక, నవంబర్ 22,ప్రభాతవార్త



నగరంలోని సంగం శరత్ థియేటర్ జంక్షన్ వద్ద బుధవారం ఉదయం జరిగిన బెత్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ప్రయాణిస్తున్న ఆటో లారీని ఢీకొనడంతో ముక్కుపచ్చలారని చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన విద్యార్థులను వైద్యం కోసం నగరంలో గల సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఈ విద్యార్థులను నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు పరామర్శించి చిన్నారులను ఓదార్చి తల్లిదండ్రులకు ధైర్యాన్ని చెప్పారు.పత్నిరావు మాట్లాడుతూ ప్రమాదానికి గురైన విద్యార్థులు పూర్తిగా కోలుకొని ఆరోగ్యాంగా బయట పడాలని ఆకాం క్షించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు పూర్తి విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ విషయమై పోలీస్, ఇతర ఉన్నతాధికారులకు దర్యాప్తు జరపాలని ఆదేశించారని ఆయన తెలిపారు. ప్రమాద బాధితుల కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి, ఉత్తరాంధ్ర వైకాపా కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి చూడాలని కోరారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు రాష్ట్ర మంత్రి అమరనాథ్‌కు ఆహ్వానం



గాజువాక, నవంబర్22,ప్రభాతవార్త

ఈ నెల 24 నుంచి 26 వరకు విశాఖ పోర్టు స్టేడియంలో జరగబోయే అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు హాజరు కావాలంటూ రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ఆహ్వానం పత్రాన్ని ఆర్గనైజింగ్ కమిటీ వైస్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి జగనే మళ్లీ సీఎం కావాలి : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, నవంబర్ 22, ప్రభాతవార్త



ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందంటే అందుకు ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషే కారణమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జీవీఎంసీ 65వ వార్డు, సంజీవిగిరి కోలనీ సచివాలయం వద్ద వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని అన్నారు. జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకుంటేనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది అన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం అన్నింటా వెనకబడిందని ఆరోపించారు. తొలుత నాలుగున్నరేళ్ల పాలనలో సచివాలయ పరిధిలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే డిజిటల్ బోర్డును, బ్రోచర్‌ను ఆవిష్కరించారు.మండల అధ్య క్షుడు ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మద్దాల అప్పారావు, లోకనాథం, నగిశెట్టి శ్రీనివాస్, మంగునాయుడు, ఇరోతి గణేశ్, మంత్రి మంజుల, విఘ్నేష్, పుష్ప, లక్ష్మీ, భూలోక తదితరులు పాల్గొన్నారు.

## కాపు కళ్యాణ మండపానికి కేఎన్ఆర్ లక్షా యాభై వేల చెక్కు విరాళం

### నేడు ఏసి కళ్యాణమండపం ప్రారంభోత్సవం



గాజువాక, నవంబర్ 22, ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం బీజేపి కన్వీనర్ శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణమండపం ఉపాధ్య క్షులు కరణంరెడ్డి నరసింగరావు నివాసంలో మండపం హడ్హక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్నకి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం సందర్భంగా మండప నిర్మాణం కోసం దఫ దఫాలుగా ఇప్పటికే మూడున్నర లక్షలు రూపాయలు ఇవ్వగా మిగతా లక్షా యాభై వేల రూపాయల చెక్కు బుధవారం అందజేశారు. మొత్తం ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చారని నరసింగరావు తెలిపారు. గురువారం కేటిబి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం పూజలో సుబ్రమణ్యం దంపతులు కూర్చొంటారని అన్నారు. రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్నాథ్ కాపు శాసనసభ్యులు కుల పెద్దలు భారీగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం వెంకట్రావు, క్రరినాగేశ్వరరావు, ఇందల ఈశ్వరరావు, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

## తుంగ్లాం గ్రామంలో స్పందన ఫిర్యాదులపై పరిశీలించిన అధికారులు

గాజువాక,నవంబర్ 22, ప్రభాతవార్త



జోన్ -6 గాజువాక స్పందనలో వచ్చిన ఫిర్యాదుల మేరకు జీవీఎంసీ 69వ వార్డు తుంగలం గ్రామంలో వాటర్ ప్లాంట్, తారకరామా కళ్యాణమండపం, ప్రభుత్వ స్కూలు, స్కూల్ స్థలాలను ట్రైనింగ్ కలెక్టర్ మాధురి, గాజువాక జోన్ జెడ్సి పొందూరుసింహాచలం, రెవిన్యూ అధికారులు సచివాలయం అధికారులు తుంగలం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఎటువంటి కబ్జాలు, ఎలాంటి అవకతవకులు జరగలేదని పై మూడు ఫిర్యాదుల్లో ఎటువంటివి జరగలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి, గ్రామ బిజెపి యువజన సేవా సంఘం అధ్యక్షులు కొల్లి అప్పల రెడ్డి, కొల్లి కుంచారావు సలాదచ్చిబాబు విరోధవరహాలు కొల్లు వినోద్ రెడ్డి, పెట్లి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో జారీ పడిన విద్యార్థిని



గాజువాక, నవంబర్ 22,ప్రభాతవార్త

పశ్చిమ నియోజసకవర్గం జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురం జవహర్ నగర్ భాష్యం పాఠశాలలో బుధవారం ఒక విద్యార్థిని స్కూల్‌పై అంతస్తు నుంచి కిందకు పడిపోయిన దుర్ఘటనపై స్పందిస్తూ గాజువాక దంత వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని వారి తల్లిదండ్రులను నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు కలిసి ఘటన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై లోతుగా విచారణ జరపాలని ఈ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులపై స్కూల్ యాజమాన్యం వేధింపులకు గురి చేస్తున్నట్లు స్థానిక ప్రజలు చెప్పుకుంటున్నారని దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మధు మరణం తీరని లోటు



### టీడీపీ సీనియర్ లీడర్ సనపల కీర్తి

మాధవధార, నవంబర్ 22, ప్రభాతవార్త

టీడీపీ 51 వార్డ్ ప్రధాన కార్యదర్శి పెడడ. మధు అకాల మరణం తీరని లోటు అని టీడీపీ సీనియర్ లీడర్ సనపల కీర్తి అన్నారు. బుధవారం సీత్తన్న గార్డెన్స్‌లో సంతాపం తెలిపారు. 1983 పార్టీ స్థాపించిన నుచ్చి కష్టపడి టీడీపీ విజయం కోసం కృషి చేశారన్నారు.

## ఈనెల 25 నాటికి కాఫీ రైతులకు చెల్లింపులు

### కాఫీ రైతులను మోసగిస్తే కఠిన చర్యలు -పారదర్శకంగా కాఫీ కొనుగోలు:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,నవంబర్22,ప్రభాతవార్త

గిరిజన రైతుల నుండి కాఫీ కొనుగోలు చేస్తున్న వ్యాపార సంస్థలు, దళారులు కాఫీ రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. చింతపల్లి ఎకోపల్పింగ్ యూనిట్కు కాఫీ పళ్లను విక్రయిస్తున్న కాఫీ రైతులకు ఈనెల 25వ తేదీలోగా చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాఫీ, హార్టీకల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ ఫలసాయం కొనుగోలులో పారదర్శకత, నిజాయితీ ఉండాలన్నారు. అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించనని హెచ్చరించారు. కాఫీ రైతుల నుండి ఇప్పటి వరకు 342 మెట్రిక్ టన్నులు కాఫీ పళ్లను సేకరించారని చెప్పారు. 200 మెట్రిక్ టన్నుల వరకు కాఫీ రైతులకు సుమారు కోటి రూపాయలు చెల్లించారని చెప్పారు. మిగిలిన 142 మెట్రిక్ టన్నులకు చెల్లింపులు చేయాలని ఆదేశించారు. కాఫీ రైతులకు పారదర్శకంగా చెల్లింపులు చేయాలని చెప్పారు. అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తున్న కాఫీ రైతుల వివరాలు సేకరించాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశాలు నిర్వహించాని చెప్పారు. కాఫీ రైతులు దళారులకు కాఫీ ఉత్పత్తులను విక్రయించ కూడదని సూచించారు. దళారులు తూకంలో మోసాలు చేస్తారన్నారు. కాఫీ పళ్లను సేకరించడానికి అవసరమైన గోనె సంచులను కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అరకు వ్యాలీ నుండి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు డిడి రమేష్, కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, ఉద్యాన వన శాఖ ఉప సంచాలకులు పి.రమేష్ కుమార్ రావు, 11 మండలాల హార్టీకల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సాధికార యాత్ర

రామభద్రపురం, నవంబర్ 22 ప్రభాతవార్త

సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా సాగనున్న వైసీపీ బస్సు యాత్రలో ప్రజల పాత్ర ఎంతో అమూల్యమైందని, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ యాత్రలో పెద్ద ఎత్తున భాగస్వామ్యులు కావాలని బొబ్బిలి ఎమ్మెల్యే వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ పరిధిలో జరుగనున్న వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించి ఆయన ఈ విజ్ఞప్తి చేశారు గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు రాణి మల్లమ్మదేవి పార్క్ వద్దకు చేరుకోవాలని కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

శృంగవరపుకోట, నవంబర్ 22 ప్రభాతవార్త



ఎస్.కోట మేజర్ పంచాయతీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు జిల్లా పరిషత్ నుంచి మంజూరైన రూ.పది లక్షలతో సీసీరోడ్డు, కాలువల నిర్మాణానికి బుధవారం మండల వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సొండి సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎంపిటిసిలు సింహచలం, మోపాడ గౌరీశ్వరి, దారగిరి, మజ్జి దేవి, వార్డు మెంబరు మామిడి కృష్ణవేణి, నాయకులు రమణ, సూరి అప్పారావు, కార్తీక్ మోపాడ శ్రీను, ఇంజనీరింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీతో ప్రజల కష్టాలు తీరుతాయి : సంధ్యారాణి

సాలూరు, నవంబర్ 22 ప్రభాతవార్త



సాలూరు మండలం మామిడిపల్లి పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం బుధవారం ఉదయం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. కరెంటు బిల్లులు, గ్యాస్‌రేట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని, రోజు కూలీ చేసుకునే తమ బతుకులు దుర్భరమైపోయాయని ఈ సందర్భంగా పలువురు స్థానికులు టీడీపీ నేతల వద్ద వాపోయారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ బాబు ష్యూరిటీతో ఇలాంటి కష్టాలన్నీ తెరమరుగవుతాయన్నారు. అనంతరం టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిశీలకులు విశ్వప్రసాద్, పరమేష్, తవుడు, డొంక అన్నపూర్ణమ్మ, రామకృష్ణ, తిరుపతి, మత్స శ్యామ్, బాస్కర్, తిరుపతి పాల్గొన్నారు.

## కార్మిక రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలి

లక్కవరపుకోట, నవంబర్ 22 ప్రభాతవార్త



విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఈ నెల 27,28వ తేదీల్లో కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో జరిగే మహా దర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు గాడి అప్పారావు, మండల నాయకులు తరణి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎల్.కోట మండల కేంద్రంలో దర్నాకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్త కార్మిక ఉద్యోగ, రైతు సంఘాల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా విధి విధానాలు అమలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థల్ని ప్రైవేటు పరం చేసేందుకు ప్రైవేటు వ్యక్తులకు అమ్మేసేందుకు దూకుడుగా అనేక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేసే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఉద్యమాలు చేయక తప్పదని, ఈ ఉద్యమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మహిళా నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

పాచిపెంట, నవంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని ఏజెన్సీ గిరిజన పంచాయతీ అయిన అజూరు పరిధిలో వేసిన చోడి,వరి, జొన్న పంటలను వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న సాగు కంటే చిరుధాన్యాల సాగే ఉత్తమమని అతి తక్కువ ఖర్చుతో తక్కువ రోజులలో చిరు ధాన్యాలతో అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. ప్రభుత్వం చిరుధాన్యాలకు మంచి మద్దతు ధర ఇచ్చిందని తెల్లజొన్నకు క్వింటాకు 3,225 రూపాయలు చోడి పంటకు 3,846 రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తుందని తెలిపారు. ఒక ఎకరం వరిసాగుకు అయ్యే నీటి ఖర్చుతో మూడు నుంచి ఐదు ఎకరాల చిరుధాన్యాలను సాగు చేయవచ్చని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. అలాగే మొక్కజొన్న పంటలో దిగుబడులు తక్కువగా ఉంటాయి కాబట్టి ఖరీఫ్ కాలంలో చిరు ధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గిరిజన రైతులు మొక్కజొన్న పంటకు మాత్రమే సేంద్రీయ ఎరువులు వస్తున్నాయని ఆ సేంద్రీయ ఎరువులను చిరుధాన్యాలకు వేసినట్లయితే దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## భూ సమస్య తక్షణమే పరిష్కరించండి : కలెక్టర్

వేపాడ, నవంబర్ 22 ప్రభాతవార్త



రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వేపాడ తహశీల్దార్ కె.ప్రసన్నకుమార్‌ను విజయనగరం జిల్లా కలెక్టర్ ఎ.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వికలాంగ రైతు బోజంకి అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదుపై ఆమె తీవ్రంగా స్పందించారు. జగనన్న సురక్షలో ఫిర్యాదు చేసిన సమస్యను పరిష్కరించకుండా జాప్యం చేసి రైతును ఇబ్బంది పెట్టిన విఆర్ఓ పని తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి విఆర్ఓతో పాటు రైతుతో చర్చించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌ను కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. కాగా ఈ సమస్య పరిష్కారంలో తహశీల్దార్ జాప్యం లేదని కేవలం విఆర్ఓ నిర్లక్ష్యం మాత్రమే ఉందని రైతు బోజంకి అప్పలనాయుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సమస్య త్వరలో పరిష్కారం అయిపోతుందని కలెక్టర్ చెప్పడంతో ఎంతో ఆనందంతో ఆ రైతు వెనుదిరిగి వెళ్ళడం విశేషం.

## పక్కా ప్రణాళికతో ధాన్యం కొనుగోలు




గరుగుబిల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైసు మిల్లులకు ధాన్యాన్ని తరలించే ట్రాక్టర్లకు జిపిఎస్‌ను ఏర్పాటు చేస్తున్నామని మండల తహశీల్దార్ గేదెల వెంకట జనార్థన్ అన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతు పండించిన వరి పంట ప్రతీ గింజ పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు ప్రస్తుతం 62 ట్రాక్టర్లకు జిపిఎస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల నుంచి దాన్యం కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దాన్యం కొనుగోలు ప్ర క్రియలో దళారీ వ్యవస్థ, మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నేరుగా పారదర్శకంగా రైతులు నష్టపోకుండా కొనుగోలు చేస్తుందన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. రైతు భరోసా కేంద్రం వద్ద దాన్యం కొనుగోలులో రైతుల బయోమెట్రిక్ నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనుహ్య స్పందన

గరివిడి, నవంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక రామేశ్వరి కాలనీలో బుధవారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. 150 మంది రోగులకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. రామేశ్వరి కాలనీలో గల సత్యసాయి భజన మండలి దాస్ మోమోరియల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో జరిగిన మెగా వైద్య శిబిరంలో రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యాన్ని పొందారు. శిబిరాన్ని జిల్లా వైకాపా నాయకుడు వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, గరివిడి వైకాపా అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు ప్రారంభించగా గరివిడి జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, దాస్ మెమోరియల్ ట్రస్టు ప్రతినిధులు వాంద్రంగి వెంకటేష్, పట్నాయకుని శంకరరావు, సాయి మందిర్ కన్వీనర్ రాము, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, ఎంఇఒ పి.రామారావు, వలిరెడ్డి లక్ష్మణ, బమ్మిడి కార్తీక్, పి.కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కల నెరవేరనుంది

గరుగుబిల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రభుత్వం జలజీవన్ మిషన్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచి నీటి కొళాయిలు ద్వారా తాగునీరు అందించి ప్రజల కల నెరవేర్చనుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. గరుగుబిల్లి మండలం దత్తివలస, వీరఘట్టం మండలం విక్రంపురం, నడుకూరు, టి.కె.పురం, పాలకొండ మండల తమరాడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి జలజీవన్ మిషన్ పనులను పరిశీలించారు. గ్రామంలో ఇప్పటి వరకు లక్ష్యం మేరకు ఏర్పాటు చేసిన మంచి నీటి కొళాయిలు, పూర్తి కావాల్సి పనుల వివరాలను ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ట్యాంకు నీటి సౌలభ్యం, సంపు నుంచి పైప్ లైన్‌ల ద్వారా నీటి సరఫరా పరిశీలించారు. మంచినీటి కొళాయిలకు ఏర్పాటు చేసిన ట్యాప్‌ల నాణ్యతను తనిఖీ చేశారు. నడుకూరు కాలనీలోని శివారు ప్రాంతం వరకు ఇంటింటికి వెళ్ళి కొళాయిలు నుంచి సరఫరా అవుతున్న మంచినీటి ప్రవాహం, సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇంటింటికి మంచినీటి కొళాయిలు ద్వారా తాగునీరు సరఫరా ఎలా ఉందని, ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని మహిళలను కలెక్టర్ ప్రశ్నించగా ఈ కొళాయిలు ఏర్పాటు చేయడం వల్ల తాగునీటి సమస్య తీరిందని, అవసరాల మేరకు తాగునీరు అందుతుందని బదుల్విడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి గ్రామీణ సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఓ ప్రభాకరరావు, పాలకొండ డిఈఈ డిల్లేశ్వరరావు, పాలకొండ, వీరఘట్టం, ఏఈలు కె.విస్సీప్రవల్లిక, పవన్‌కుమార్, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో జిందాల్ విద్యార్థులు

కొత్తవలస, నవంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌కు కొత్తవలస మండలంలోని జిందాల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు జిందాల్ ప్రిన్సిపాల్ చక్రవర్తి బుధవారం తెలిపారు. ఇటీవల జిల్లాలో జరిగిన స్కూల్‌గేమ్స్‌కు యాభై మంది విద్యార్థులను పంపామని వారిలో కొంతమంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. అండర్ -14 విభాగంలో హ్యాండ్ బాల్‌కు గురు హిమధర్, బాస్కెట్‌బాల్‌కు అంకిత్ యాదవ్, పుట్‌బాల్‌కి ఓంప్రకాష్, త్రోబాల్‌కు ఎం.మిద్‌లు ఎంపికైనట్లు పీఈటీలు పి.అప్పలనాయుడు, డి.సంధ్య తెలిపారు. అదేవిధంగా అండర్ -17 విభాగంలో బాస్కెట్‌బాల్‌కు జి.చరణ్‌లు ఎంపికైనట్లు తెలిపారు. మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ చక్రవర్తితో పాటుగా కార్యదర్శి దినేష్‌శర్మ, ఉప కార్యదర్శి గోపాలకృష్ణ అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్‌లకు దర్మవరం విద్యార్థులు ఎంపిక



శృంగవరపుకోట, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని దర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బురాడ యోగి, వీరవరపు కావ్య ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మండలంలోని వెంకటరమణపేటలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలలో వీరిద్దరూ ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రదానోపాధ్యాయులు బంగారు ఉమామహేశ్వరరావు, ఉప ప్రదానోపాధ్యాయులు సతీష్, తమ్మినేని రాజేష్, కృష్ణంరాజు బుర్ల జయ, పొట్ట కల్యాణి, పాపారావు ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని, ఇటు పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

### స్టేట్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్‌కుమార్



నెల్లిమర్ల, నవంబరు 22 ప్రభాతవార్త

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని స్టేట్ బ్యాంకు నెల్లిమర్ల బ్రాంచి మేనేజర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు.మండల కేంద్రం నెల్లిమర్లలో బుధవారం మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమహేం ద్రవరానికి చెందిన విభూతి బ్రదర్స్ మ్యాజిక్ షో చేసి అందర్ని అలరించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం, ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం,డ్వాక్రా సంఘాల వారికి స్వయం సిద్ద పథకం ద్వారా అదనపు రుణం, ఎస్‌బిఐ యోనో యాప్, జనరల్ ఇన్సూరెన్స్, రూపే కార్డు వినియోగం , ఆర్‌డి అక్కౌంట్, విశ్వకర్మ అటల్ పెన్షన్ యోజన పథకం తదితర పథకాల గురించి సమగ్రంగా వివరించారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రవీణ్‌కుమార్ సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు సైబర్‌నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు .ఓటిపిలు వెల్లడించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, యువకులు, మహిళలు, ఎస్‌బిఐ కష్టమర్ పాయింట్ నిర్వాహకులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు



నెల్లిమర్ల, నవంబరు 22 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పాలన సాధ్యమని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. కొండ్రాజుపేట గ్రామంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి బంగార్రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు వీధుల్లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి టిడిపి ముద్రించిన భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా జరిగిన సభలో బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని అన్నారు. సంక్షేమ పాలన చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపి కి ఓటువేసి చంద్రబాబునాయుడు నాయకత్వానికి మద్దతివ్వాలని కోరారు. మహా శక్తి కార్యక్రమాలు మహిళలకు వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డెంకాడ మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, మాజీ సర్పంచ్ సరగడ లక్ష్మి, మాజీ ఎంపిటీసీ బంటుపల్లి మురళి, పార్టీ నాయకులు మోపాడ విజయ్‌కుమార్, బోయి శేఖరరెడ్డి, పిన్నింటి రామకృష్ణ, బోయి శ్రీను , బూత్‌ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మంగారి కాంస్య విగ్రహావిష్కరణ 24న

### హాజరు కానున్న ఎంఎల్ఎ కోలగట్ల, జెడ్‌పి చైర్మన్ చిన్న శ్రీను

### -విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ వెల్లడి

విజయనగరం అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త



నగరంలోని న్యూపూర్ణ జంక్షన్ వద్ద నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా విజయనగరం విశ్వబ్రాహ్మణ సంఘీయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 24వ తేదీ ఉదయం 11.32 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి,జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు (చిన్నశ్రీను) చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని నిర్వాహక కమిటి ప్రతినిధి , రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ వెల్లడించారు. సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన బుధవారం విగ్రహం ఏర్పాటుచేసిన స్థలంలో విలేకర్లతో మాట్లాడారు. అట్టహాసంగా జరుగునున్న ఈ కార్యక్రమానికి నగర పాలక సంస్థ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్‌లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్, 17వ డివిజన్ కార్పొరేటర్ ఆశపు సుజాత, పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు హాజరు కానున్నారని అన్నారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు నగరంలోని బొండాడ వీధిలోని మహా గణపతి కామాక్షి సమేత ఏకాంబర స్వామి వారి ఆలయం నుంచి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ పెద్ద ఊరేగింపుగా న్యూపూర్ణ జంక్షన్‌లోని విగ్రహావిష్కరణ కార్యక్రమం స్థలం వరకు రానున్నట్లు జనా ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని విశ్వబ్రాహ్మణ కుటుంబీకులతో పాటు జిల్లా నలుమూలల నుంచి విశ్వబ్రాహ్మణ కుటుంబీకులు, బ్రహ్మంగారి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.విగ్రహావిష్కరణ కార్యక్రమం అనంతరం భారీ స్థాయిలో అన్న సమారాధన ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు,కిల్లంపల్లి ఆచారి, తాళాబత్తుల శ్రీనివాసరావు, లక్కోజు శేఖర్, బంగారు దేవుళ్ళ, కొండపల్లి అప్పారావు,ముక్కాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## సిఎం జగన్మోహనరెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యం

### ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్‌సి సురేష్‌బాబు

నెల్లిమర్ల, నవంబరు 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో సంక్షేమ పాలన సిఎం జగన్మోహనరెడ్డితోనే సాధ్యమని నెల్లిమర్ల ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామంలో బుధవారం గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును వారు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు.తర్వాత 'ఎపికి ఎందుకు జగనే కావాలంటే?' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సభలో ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడారు. సంక్షేమ పదకాల అమలులో దేశంలోనే ఎపి ముందంజలో ఉందని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శనీయమని అన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి లక్షలాది రూపాయిల ఆర్థిక ఆసరా లభించిందని అన్నారు. పాదయాత్ర సమయంలో జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలన్నీ శత శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డికే దక్కుతుందని బడ్డుకొండ, సురేష్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైసిపి సీనియర్ నాయ కుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం నాయుడు,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ దంతులూరి జోగి జగన్నాథరాజు (గిరిబాబు), గ్రామ సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సంతోష్‌రాజు, ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ధర్మరాజు,పంచాయితీ కార్యదర్శి యడ్ల రమణ స్వామి, పార్టీ నాయకులు అట్టాడ కనకారావు, అట్టాడ శ్రీను, మొయిద లక్ష్మణరావు, లెంక గోవిందరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 'నాగవంశం' డైరెక్టర్ మద్దిల వాసుకు పితృ వియోగం

### నివాళులు అర్పించిన ఎంఎల్ఎ బడ్డుకొండ



నెల్లిమర్ల, నవంబరు 22 ప్రభాతవార్త

రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్, వైసిపి యువ నాయకుడు జరజాపుపేటకు చెందిన మద్దిల వాసు కు పితృ వియోగం కలిగింది. వాసు తండ్రి, జరజాపుపేట గ్రామ పెద్ద, వైసిపి నాయకుడు మద్దిల ముత్యాలనాయుడు (గార్నాయుడు)(80) తన స్వగృహంలోనే బుధవారం ఉదయం కన్నుమూశారు. ఈయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముత్యాల నాయుడు ఆ గ్రామానికి తొలి తరం నాయకుడుగా, పెద్దగా వ్యవహరిస్తున్నారు.గ్రామ సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా, ప్రధానంగా గ్రామ భౌతిక స్వరూపంపై మంచి అవగాహన కలిగి భూ సరిహద్దులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడంలో ముందుండే వారు. గ్రామ దేవత పండుగల నిర్వహణ, సాంప్రదాయాలకు సంబంధించి ఆయన సలహాలను, సూచనలను గ్రామస్తులు ఇంత వరకు పాటిస్తున్నారు. గార్నాయుడు మరణంపట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయనకు భార్య లక్ష్మి, వివాహితులైన కుమారుడు వాసు, ముగ్గురు కుమార్తెలు కుమారి, కమల,శారద ఉన్నారు.

### ఎంఎల్ఎ బడ్డుకొండ సంతాపం ...

వైసిపి నాయకుడు గార్నాయుడు మృతి పట్ల ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు తీవ్ర సంతాపం తెలిపారు. మరణ వార్త తెలిసిన వెంటనే గ్రామానికి చేరుకున్న ఎంఎల్ఎ బడ్డుకొండ గార్నాయుడు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.వాసును,కుటుంబీకులను ఓదార్చారు.మనో ధైర్యంతో ఉండాలని సూచించారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు ప్రదీప్‌కూడా ఉన్నారు. కాగా గార్నాయుడు మృత దేహాన్ని సందర్శించి సంతాపం తెలిపిన వారిలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, చిక్కాల సాంబశివరావు, అంబళ్ల శ్రీరాములునాయుడు, గదల సన్యాసినాయుడు, అట్టాడ కనకారావు,పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు , గ్రామ నాయకులు నల్లి శ్రీను,తుమ్ము నారాయణమూర్తి, పొంద్రంకి సత్యనారాయణ,మద్దిల శ్రీను, పోలుబోతు నారాయణమూర్తి, టిడిపి నేత అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్,సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు, సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు పలువురు ఉద్యోగులు, అధికారులు ఉన్నారు.

## ఎం.వి.జి.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ పశు వైద్య శిబిరం



విజయనగరం అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

పి.వి.జి రాజు శత యంతి ఉత్సవాల్లో బాగంగా బుధవారం ద్వారపూడి గ్రామంలో ఎం.వి.జి.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ బార్గవ్, ప్రభుత్వ పశు వైద్యశాల వైద్యులు శిబిరాన్ని సందర్శించారు. అవులలో పాల ఉత్పత్తిని పెంచడానికి, ఆవుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంవిజిఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మినరల్ మిక్సర్‌ను ఈ సందర్భంగా గ్రామస్తులకు పంపిణీ చేసింది. గ్రామంలోని వీధి కుక్కలకు వెటర్నరీ డాక్టర్ టీకాలు వేశారు. తమ పశువులకు పరీక్షలు నిర్వహించడం, ఆవులకు మినరల్ మిక్సర్లు పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా అక్కడ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ శిబిరానికి ఎస్.మోహన్‌కుమార్, డీన్ విద్యార్థులు, ఎంవిజిఆర్ ఎన్,షణ్ముఖరావు, ఎంవిజిఆర్ ఎన్ఎస్ఎస్‌యూనిట్ పిఒ కె.ఎస్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థి

విజయనగరం అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త



స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి దగ్గరలో ఉన్న నక్కపల్లిలో నాలుగు రోజుల పాటు నిర్వహించే హాకీ స్టేట్ మీట్‌లో పోర్ట్‌సిటీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి.రిషి (17) విభాగంలో మధ్యప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తమ పాఠశాల విద్యార్థి హాకీలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల పోర్ట్ సిటీ పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ) హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపించి క్రీడా పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ విద్యార్థి రిషిని అభినందించారు.

## గ్రంథాలయాలకు పుస్తకాలు వితరణ : గొంపకృష్ణ



శృంగవరపుకోట, నవంబర్ 22 ప్రభాతవార్త

ఎస్.కోట శాఖా గ్రంథాలయానికి రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ పోటీ పరీక్షలకు ఉపయోగపడే సుమారు 20 వేల విలువ చేసే 70 పుస్తకాలను బుధవారం ఉచితంగా అందజేశారు. ఉదారతతో ఈ పుస్తకాలను అందించినందుకు గ్రంథాలయ అధికారి దామోదర శ్రీదర్ గొంపకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాటర్ ట్యాంకు మరమ్మతులకు చర్యలు

### సర్పంచ్ గౌరీ శంకరరావు

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 22 ప్రభాతవార్త



గుమ్మలక్ష్మీపురం గ్రామానికి తాగునీటి నిల్వ చేస్తున్న వాటర్ ట్యాంకు మరమ్మతులకు గురవడంతో మరమ్మతులు చేపట్టేందుకు గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకరరావు చర్యలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో గ్రామ సర్పంచ్ వాటర్ ట్యాంకును పరిశీలించి మరమ్మతులు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకున్నారు. త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్‌లు ఇంజనీరింగ్ అధికారులను కోరారు.

emptyp file:Layout 1 1/1/02 5:58 AM Page 1



# 48 ఏళ్ల నటప్రస్థానం..



విలక్షణ నటుడు, కలెక్షన్‌కింగ్, నటప్రపూర్ణ మోహన్‌బాబు సినిమా రంగంలోకి వచ్చి 48 ఏళ్లు అవుతోంది. నటుడిగా ఆయన ఈ 48 ఏళ్ల కెరీర్‌లో ఎన్నెన్నో రికార్డులు నెలకొల్పారు. ఎన్నో అవార్డులను అందుకున్నారు. తన నటనతో తెలుగు ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశారు. ఆయన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తుపల్లాలను చూశారు. భక్తవత్సలం నాయుడు కాస్త తెలుగు ఇండస్ట్రీకి వచ్చిమోహన్‌బాబుగా మారారు. 70వ దశకంలో ఆయన నట ప్రస్థానం మొదలైంది.. ఆరంభంలో అందరి మాదిరిగానే అవమానాలు, కష్టాలు, సవాళ్లు ఎదురయ్యాయి.. ఆయన అకుంఠిత భావం, కష్టపడే మనస్థత్వం, అంకితభావంతో ఎదిగారు. ఆయన నాడు వేసిన పునాదులపై ముందు వారి ఘనత చెక్కు చెదరని భవనంలా నిలబడింది. తనదైన రీతిలో డైలాగులు చెప్పటం, విలక్షణంగా నటించటం, నవ్వించటం, ఏడిపించటం, విలనిజంలో కొత్తదనం చూపించటంతో అతికొద్దికాలంలోనే తెలుగులో స్టార్‌గా ఎదిగారు. శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ బ్యానర్‌పై ఎన్నెన్నో బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రాలను నిర్మించారు.. నిర్మాతగా అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. సినీ పరిశ్రమకు చేసిన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్, 'పద్మశ్రీ' అవార్డులను అందుకున్నారు.

# నేడు మెగాస్టార్‌చే 'బబుల్‌గమ్' సెకండ్ సింగిల్



రోషన్ కనకాల తొలి చిత్రం 'బబుల్ గమ్' రవికాంత్ పేరేపు దర్శకత్వంలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కుఅద్భుతమైన స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల ఈచిత్రం కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఫస్ట్‌సింగిల్ హాబీబీకి మంచి స్పందన ఇపుడు సెండ్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నవంబర్ 23న ఇజ్జత్ సింగ్‌ను లాంచ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రోషన్ కనకాల స్టన్నింగ్ లుక్‌లో ఆకట్టుకున్నారు. దర్శకుడు రవికాంత్ మనసునిహత్తుకునే జెన్జీ ప్రేమకథతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈచిత్రాన్ని రూపొందించారు. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. సరికొత్త రొమాంటిక్ జర్నీతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈచిత్రం డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సైంధవ్.. న్యూ ఏజ్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్: 'విక్టరీ' వెంకటేష్

విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్... 2024లో విడుదల అవుతున్న ఈచిత్రం పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతోంది.. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. సంక్రాంతికి ఈచిత్రం విడుదలకానుంది.. టీజర్‌కు జాతీయస్థాయిలో మంచిస్పందన వచ్చింది.. తాజాగా ఫస్ట్‌సింగిల్ రాంగ్ యూసేజ్‌ను సిఎంఆర్ కాలేజీల్లో నిర్వహించిన ఈవెంట్స్‌లోలాంచ్ చేశారు.. సాంగ్ లాంచ్ ఈవెంట్స్‌లో భారీగా ప్రజలు, ప్రేక్షకులు హాజరయ్యారు. అనంతరం వెంకటేష్ మాట్లాడారు.. 35 ఏళ్లుగా సినీ ప్రయాణం కొనసాగుతోందన్నారు. నా మొదటి చిత్రం వచ్చినపుడు ఇక్కడ ఉన్న



విద్యార్థులు, పేరెంట్స్ చూసుంటారని అన్నారు. వాళ్లకు నా సినిమా నచ్చాయన్నారు. ఇపుడు మీ జనరేషన్ వచ్చింది.. మీ అందరికీ నా చిత్రాలు నచ్చటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు శైలేష్ కొలను అద్భుతంగా తెరకెక్కించారని, తనతో వర్క్‌చేయటం చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. ఈసినిమా ఒక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అని అన్నారు. జనవరి 13న సినిమా విడుదల అవుతుందన్నారు. తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఒక లెజండరీ యాక్టర్ 75వ చిత్రం ఎలా ఉండాలో అలా తీయటం జరిగిందన్నారు. నిర్మాత వెంకట్ బోయనపల్లి మాట్లాడుతూ, సైంధవ్ వెంకీ 75.. జనవరి 13న విడుదల కానుందని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్, డిఒపి మణికందన్ మాట్లాడారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిర్మిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, రుహానిశర్మ, ఆండ్రియా జెరిమియా, బేబి సారా నటిస్తున్నారు.

# పొలిటికల్ సెటైర్‌కాదు.. సిస్టమ్‌లో జరిగేది చూపించాం: శ్రీకాంత్

రాహుల్ విజయ్, శివానిరాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్. శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు.. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యాకొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఇదొక డిఫరెంట్ మూవీ. ఎక్కడైనా పోలీసులు క్రిమినల్స్‌ను చేజ్‌చేసి పట్టుకుంటారు. కానీ ఇందులో పోలీసు చేజెస్ పోలీస్ కథ.. పొలిటిషియన్స్ ,పోలీసులను ఎలా వాడుకుంటారు? దానివల్ల పోలీసులకు ఎదురైన ఇబ్బందులు ఏంటి?, అనేది మెయిన్ కాన్సెప్ట్. ఓటు బ్యాంకింగ్ కోసం కులాలను మతాలను,రాజకీయ నాయకులు ఏ విధంగా వాడుకుంటారు అనేది ఇందులో స్పష్టంగా చూపించారు. సిస్టమ్‌ల జరిగేది మాత్రమే చూపించారు.. కానీ పొలిటికల్‌గా ఎలాంటి సెటైర్ ఉండదు.. దర్శకుడు తేజ ఈ సబ్జెకును బాగాడీల్ చేశారు. తను కథ చెబుతున్నపుడే థ్రిల్ అయ్యాను. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది.. స్టోరీ స్క్రీన్‌ప్లే చాలా ఎగ్జయిటింగ్‌గా ఉంటుంది.. సినిమా ఎక్కడా బోర్ కొట్టనివ్వదు.. హెడ్ కానిస్టేబుల్ పాత్రలో నేను నటించాను.. దీనికోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడ నేర్చుకున్నాను.. నేను రాహుల్ విజయ్, శివాని మా ముగ్గురి పాత్రల మధ్య కథ తిరుగుతూఉంటుంది.. వరలక్ష్మీశరత్‌కుమార్ మాపై అధికారిగాఉండే పాత్ర చేశారు. మమల్ని పట్టుకోవాలని చూస్తారామె.. ఇందులోచక్కటి ఫ్యామిలీ డ్రామా కూడ ఉంటుంది.. మిడిల్ క్లాస్ కానిస్టేబుల్ ఇంట్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో అనేది ఉంటుంది. పెర్ఫామెన్స్‌కు చాలా స్కోప్ ఉన్న పాత్రచేశాను. ఇందులో చూసిన లొకేషన్స్ ఎక్కడా చూడలేదు.. బాగా డెప్త్‌గా వెళ్లి మరీ షూట్ చేశాం. లింగిడి లింగిడి సాంగ్ రిలీజ్ అయిన తర్వాత సినిమాపై బజ్ బాగా పెరిగింది. సక్సెస్ అవుతుందనే కాన్ఫిడెన్స్ మా అందరిలో ఉంది. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో గేమ్ చేంజర్, ఎన్టీఆర్‌తో దేవర చిత్రాలతోపాటు మోహన్‌లాల్, మా అబ్బాయి రోషన్ నటిస్తున్న చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నా.






# కష్టమంతా మర్చిపోయా: హన్సిక

బబ్లీ బ్యూటీ హన్సిక ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మైనేమ్ ఈజ్ శృతి... శ్రీనివాస్‌ఓంకార్ దర్శకత్వం వహించారు. వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. స్కిన్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 17న విడుదలై ఘన విజయంఅందుకుంది.. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు.. హన్సిక మాట్లాడుతూ, ఈసినిమాను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకుధన్యవాదాలు అన్నారు. నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడ్డారో



తెలుసని, ఇది జెన్యూన్ ఫీమేల్ సెంట్రిక్ ఫిల్మ్ అన్నారు.. వస్తున్న టాప్ రేటింగ్స్ ..పడిన కష్టమంతా మర్చిపోయేలా చేసిందన్నారు.. ఇలాంటి మంచి చిత్రాన్నితీసిన దర్శకుడితో వర్క్‌చేయటం హ్యాపీగా ఉందన్నారు. మేకర్స్ మా అందరితో మరిన్ని బ్లాక్‌బస్టర్ చిత్రాలు చేయాలని కోరుకుంటున్నానని చెప్పారు. కార్యక్రమంలో నిర్మాత మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఇలాంటి నేపథ్యంలో సినిమా రాలేదన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈసినిమాకు మంచి రివ్యూలు, రేటింగ్‌లు రావటం ఆనందంగా ఉందన్నారు.

# ఇలాంటి క్లైమాక్స్ చూసుండరు: హీరో తేజ్

తేజ్ బొమ్మదేవర నటించిన తాజాచిత్రం మాధవే మధుసూదన.. రిషికి లోక్రే హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం ఈనెల 24న విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో తేజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. బిబిఏ కంప్లీట్ చేశాను. విదేశాలకు వెళ్లి ఎంబిఏ చేద్దామని అనుకున్నా... కానీ కరోనా వల్ల కుదలేదు.. ఆ టైంలో నాన్నగారు ఈ కథను రెడీచేసుకున్నారు. ఆయనతోపాటు నేను కూడ ట్రావెల్ చేశాను. ఎంతో మంది వద్దకు వెళ్లి కథ చెప్పాం.. కానీ సెట్ అవ్వలేదు చివరకు నాన్న నన్నే అడిగారు. నటనలో శిక్షణ తీసుకుని ఇందులో హీరోగా నటించా. కెమెరామెన్‌కూడ మాకు బంధువే..ఆయన ఎన్నో సలహాలు ఇచ్చారు. ఆయన ఇచ్చిన సలహాలు సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయి.. ప్రీ క్లైమాక్స్ షూట్ కోసం చాలా ప్రిపేర్ అయ్యాను.. ఆ సీన్ చేసిన తర్వాత నాకు చాలాకాన్ఫిడెన్స్ పెరిగింది. మహేష్‌బాబు గారంటే చాలా ఇష్టం. ఆయన ఇంటెన్స్ యాక్టింగ్ అంటేనాకు విపరీతంగా ఇష్టం.. నాగార్జున గారంటే మాకు గౌరవం..వారి వల్లే మేం ఈస్థాయిలో ఉన్నాం. ఇది చాలా మంచి కథ.. తెలుగులోఇది కొత్త జానర్‌లా అన్పిస్తుంది. క్లైమాక్స్ అందరినీ టచ్ చేస్తుంది.. ఇంతవరకు ఇలాంటి క్లైమాక్స్ చూసి ఉండరు. లవ్, థ్రిల్, కామెడీ ఇలా అన్ని అంశాలను జోడించి తెరకెక్కిన చిత్రమిది. హీరోయిన్ చక్కగా నటించింది. ఆమె ముంబై నుంచి వచ్చారు. హీరోలు ఒకపుడు స్పీచ్‌లు ఇస్తే ఏదో అనుకునేవాడ్ని.. కానీ హీరోలు పడే కష్టం ఎలా ఉంటుందోఇపుడు అర్థమైంది.. ఎంతో కష్టపడితేగానీ హీరోలుగా నిలబడలేరని తెలిసింది. మున్ముందు ఎలాంటి పాత్రలు వచ్చినా చేస్తాను. హీరోఆ అయినా, క్యారెక్టర్లు వచ్చినా చేస్తాను.



# 'కాలింగ్ సహస్ర' ట్రైలర్ లాంచ్

సుడిగాలి సుధీర్ హీరోగా నటించిన తాజా చిత్రం కాలింగ్ సహస్ర.. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వం వహించారు.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరినిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అనంతరం చిత్ర యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. సుధీర్ మాట్లాడుతూ, నేను ఈ కథను చాలాఏళ్ల క్రితం విన్నానని, సాఫ్ట్‌వేర్ సుధీర్ కంటే ముందే ఈ కథను విన్నానని తెలిపారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రాబోతోందని తెలిపారు.. ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందని అనుకుంటున్నానని తెలిపారు.దర్శకుడు అరుణ్ విక్కిరాలా, నిర్మాత విజేష్ తయాల్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, హీరోయిన్ డాలీషా, మోహిత్, మార్క్ కె రాబిన్, శశికిరణ్, నిరంజన్ మాట్లాడారు.



# ఫిల్మ్ అకాడమీ సర్టిఫికెట్ల ప్రదానం

సత్యాస్ ఫిల్మ్ అకాడమీ ప్రతిభావంతులైన విద్యార్థుల యాక్టింగ్ కోర్సు కంప్లీషన్ సర్టిఫికెషన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బేబి చిత్ర దర్శకుడు సాయిరాజేష్ నీలం పాల్గొన్నారు. ఓసీ మూవీ డైరెక్టర్ విష్ణు బొంపల్లి, నటు డు హరీష్ బోంపల్లి సహా సినీరంగానికి చెందిన సినీ డ్యాన్స్ డైరెక్టర్లు ప్రముఖులు పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా నటుడు కోటి హాజరయ్యారు.. సౌమ్య, శైలజ తదితరుల హాజరయ్యారు. సత్యాస్ ఫిల్మ్ అకాడమీ సిఇఒ సత్య మాస్టర్, టీం తదితరులు పాల్గొన్నారు.




# నాగచైతన్య 'తండేల్' ఫస్ట్‌లుక్

యువ సామ్రాట్ నాగచైతన్య, దర్శకుడు చందూమొండేటిల క్రేజీ ప్రాజెక్టు ఎన్‌సి 23 గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలోబన్నీ వాస్ నిర్మాణంలో డిసెంబర్‌లో ప్రారంభం కానుంది.. నాగచైతన్య మునుపెన్నడూ చూడని అవతార్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా ఒకముందు మేకర్స్ పెద్ద ట్రీట్ ఇచ్చారు. తండేల్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను అనౌన్స్‌చేసి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. తండేల్ అంటే శక్తివంతమైన, ఆకర్షణీయమైన , ఏకాగ్రత అని అర్థం.. ఒక వ్యక్తికి నిజమైన ప్యాషన్ ఉంటే దాని కోసం



ఏదైనా చేయగల సంకల్పం ఉండటం. నాగచైతన్య ఈచిత్రం కోసం మత్స్యకారునిగా నటించటానికి బీస్ట్ మోడ్‌కి మారారు. కండలు తిరిగిన దేహం కోసం కొన్ని నెలలుగా హార్డ్‌వర్క్‌చేశారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందనున్న ఈచిత్రం షూటింగ్ ఎక్కువ భాగం ఒరిజినల్ లొకేషన్స్ లోనే జరగనుంది. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. డిసెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# అజయ్ భూపతికి పెద్దఫ్యాన్‌ని విశ్వక్‌సేన్

న్యూ ఏజ్ ఫిలిం మేకర్ అజయ్ భూపతి దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ నటించినచిత్రం మంగళవారం.. నవంబర్ 17న విడుదలచేశారు. అజయ్ భూపతికి చెందిన ఎ క్రియేటివ్ వర్క్స్, నిర్మాణ భాగస్వామయ్యంతో ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, ఎం.సురేష్ వర్మ నిర్మించారు. ఈ సినిమా సూపర్‌హిట్ టాక్ సొంతం చేసుకుంది.. ఈసందర్భంగా సక్సెస్‌సెలబ్రేషన్స్‌కు ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు.. రెండున్నర గంటలు నిజాయితీగా చెప్పే దర్శకుడు అజయ్‌భూపతి అని అన్నారు. ఆయన దర్శకత్వానికి నేను ఫ్యాన్ అని



అన్నారు.. త్వరలో సినిమా చేద్దాం అన్నారు. పాయల్ బాగాచేశారన్నారు. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాలు ఇంత క్వాలిటీగా తీయాలంటే నిర్మాతలు దొరకటం తక్కువ అని అన్నారు. చిత్ర నిర్మాతలు హ్యాట్సాఫ్ అని అన్నారు. టీం అందరికీ కంగ్రాట్స్ అని అన్నారు. అజయ్ భూపతి మాట్లాడుతూ, మహిళలు చూడాల్సిన సినిమా అని అందరూ అంటున్నారని, ఇది నిజంగా హ్యాపీగా ఉందన్నారు. నాకు హెల్ప్‌చేసిన అందరికీ ధన్యవాదాలు అనిపేర్కొనానన‌రు.మా నిర్మాతలు లేకపోతే నేనుఇంత క్వాలిటీ సినిమా చేసేవాడిని కాదన్నారు. కార్యక్రమంలోబివిఎస్ రవి, సిరాశ్రీ, తరుణ్ భాస్కర్, సురేష్ వర్మ, హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్, ప్రియదర్శి, నటులు రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి, కారీనతక్, లక్ష్మణ్, గేయరచయిత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**తేజ్ బొమ్మదేవర, రిషికి లోక్రే జంటగా నటించిన చిత్రం మాధవే మధుసూదన.. ఈచిత్రాన్ని సాయి రత్న క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తూ దర్శకత్వం హించారు బొమ్మదేవర రామచంద్రరావు.. ఈమూవీని బొమ్మదేవర శ్రీదేవి సమర్పిస్తున్నారు. ఈనెల 24న మాధవే మధుసూదన సినిమా థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శక, నిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు మీడియాతో మాట్లాడారు..**

# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం

**మేకప్‌మెన్‌గా పనిచేసిన మీరు దర్శకుడిగా,నిర్మాతగా ఎలా మారారు?**

మన్మథుడు సినిమా టైంలోనాగార్జున గారికి నేను దర్శకుడిని కావాలని అనుకుంటున్నట్టు ఆయనకు చెప్పా.. నీ మెంటాలిటీకి దర్శకుడుఅంటే కష్టం కానీ, నిర్మాతగా ట్రై చెయ్ అని సలహా ఇచ్చారాయన.. సూపర్ సినిమా టైంలో అనుష్కగారికి మేకప్ వేస్తూ. మీరు పెద్ద హీరోయిన్ అవుతారు.. అపుడు నాకు డేట్స్ ఇవ్వాలని అన్నాను.



అలా చాలామందిని అడిగాను.. కానీ అనుష్క మాటను నిలబెట్టుకున్నారు.

**మాధవే మధుసూదన సినిమాకు హీరోగా ఫస్ట్‌చాయిస్ ఎవర్ని అనుకున్నారు?**

చాలా మంది హీరోలను అడిగాను..కానీ మేకప్‌మెన్ నుంచి దర్శకుడు, నిర్మాతగా మారుతున్నాను అంటే చాలా మంది నమ్మరు.. వేరే వాళ్లతో రిస్క్ ఎందుకుని మా అబ్బాయిని అడిగితే హీరోగా చేస్తానని అన్నాడు. ఓ ఏడాది ట్రైనింగ్ ఇప్పించి హీరోగా పెట్టుకున్నాను.. ఎక్కడా కొత్తకుర్రాడు నటించినట్టుగా అన్పించదు.. మా అబ్బాయిని హీరోగా పెడదామని అయితే సినిమాను స్టార్ట్‌చేయలేదు.

**మీకు ఎదురైన సవాళ్లు ఏంటి?**

స్క్రీన్ మీద ఏం చూపించాలనేది దర్శకుడికి తెలుస్తుంది.. అదే టైంలో బడ్జెట్ గురించి నిర్మాత టెన్షన్ పడుతుంటాడు. కానీ ఇకనకడ ఆ రెండూ నేనే. ముందే ఓ బడ్జెటన అనుకున్నాను.. అంత లోనే తీశాను.. ఏడాదిన్నర స్క్రిప్టు మీద కూర్చున్నాను.. కావాల్సిందే రాసుకున్నా. కావాల్సిందే తీశాను.

**ఈ కథ మూలం ఎక్కడ పుట్టింది?**

ఆజాద్ సినిమా టైంలో నాగార్జునగారి కోసం నేను కాచిగూడ రైల్వేస్టేషన్‌లో వెయిట్ చేస్తున్నాను.. ఆయన వచ్చారని ఎవరోఅన్నారు. పరిగెత్తుకుంటూ వెళ్లి చూశాను. కానీ ఆయన రాలేదు. అలా ఓ మనిషి కోసం వెయిట్ చేస్తూ.. ఉంటే.. వాల్లు రాకపోతే ఆ బాధ ఎలా ఉంటుందనే ఆలోచనలోంచే ఈ కథ పుట్టింది.. వెయిట్ చేసి వెయిట్ చేసి రాకపోవటం.. 24ఏళ్ల తర్వాత ఆ మనిషి వస్తే పరిస్థితి ఏంటి? అన్నది ఈసినిమాలో చూపించాం.

**ఫ్యామిలీ ఆడియెన్స్ చూసేలా ఉంటుందా?**

కుటుంబం అంతా కలిసి చేసేలాఈచిత్రం ఉంటుంది.. అలాంటి సినిమానే తీశాను.

**మీ ఈసినిమాకు నాగార్జున, అక్కినేని ఫ్యామిలీ, ఇండస్ట్రీ నుంచి ఎలాంటి సపోర్ట్ ఉంది?**

నాగార్జునగారు ముందు నుంచీ నాకు సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. నాగచైతన్య, అఖిల్, మంచు విష్ణు, బ్రహ్మానందం చాలా ఎంతో మంది సహాయం చేయటం వల్లే సినిమా ఇక్కడి దాకా వచ్చింది.

emptpy file:Layout 1 1/1/02 7:06 AM Page 1



# బహిర్భూమిగా మారిన కొట్టుగుమడ ప్రధాన రహదారి

## పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని కొట్టుగుమడ మెయిన్‌రోడ్డు బహిర్భూమిగా మారి అనారోగ్యాలకు ఆహ్వానం పలుకుతుంది. ఈ రహదారి మీదుగా వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిందే మరి. అనునిత్యం రద్దీగా ఉన్న ఈ ప్రధాన రహదారికి ఇరువైపులా మల విసర్జనతో నిండి ఉండడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు నానా తిప్పలు పడుతున్నారు. గ్రామం శివారులో గడగమ్మ గ్రామానికి వెళ్లే దారిలో ఈ పాఠశాల ఉంది. కొట్టుగుమడ నుంచి పాఠశాలకు వెళ్లాలంటే మెయిన్‌రోడ్డు నుండే వెళ్లాల్సి ఉంది. అయితే ఈ రహదారి అంతా బహిర్భూమిగా మారడంతో కొంత మంది విద్యార్థులు వీటిని చూసి పాఠశాలకు వెళ్లేందుకు ససేమిరా అంటూ నిరాకరిస్తున్నారు. అంతే కాకుండా ప్రజలు కూడా ఇతర ప్రాంతాలకు, పొలాలకు ఈ రహదారి మీదుగానే వెళ్లాల్సి ఉంది. పరిసరాలు పరిశుభ్రత కోసం అధికారులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. కేవలం పబ్లిసిటీ కోసమే తప్ప కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవు. గ్రామ సమీపంలోనే ఇటువంటి అపరిశుభ్రత ఉంటే రోగాలు రావా మరి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తక్షణమే కలుగజేసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టి అనారోగ్యాల బారి నుంచి రక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను పీడీ ఆకస్మిక తనిఖీలు

సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ 1,2 కేంద్రాలను తనిఖీ చేసి పౌష్టికాహారం కేంద్రంలో వారు పెడుతున్న ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లల మానసిక అంశాలను గమనిస్తూ ఉండాలని సూచించారు. కేంద్రంలో ఉన్న పౌష్టిక ఆహారం, గుడ్లు, పాలు, బియ్యం మొదలగు వాటిని తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. పిల్లలను అక్షరాలు, రైమ్స్ వారితో చెప్పించారు. కేంద్రంలో ఉన్న ఇద్దరు చిన్నారులను వారి శరీరం బరువును స్వయంగా పరిశీలించారు. చిన్నారుల బరువు తగ్గుదలకు కారణాలను విశ్లేషించి తదనుగుణంగా పోషక ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఉంటున పిల్లల బరువు, ఎదుగుదల తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలన అన్నారు. అదే విధంగా నిరంతరం అంగన్వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్లు తనిఖీ చేయాలన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రిజిష్టర్లును హాజరు పట్టికలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీస్త్రీలకు అందిస్తున్న భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మళ్లీ తనిఖీకి వచ్చేటప్పటికీ పిల్లలకు ఒకటి నుంచి 100 వరకు అంకెలు వచ్చేలా శిక్షణ ఇవ్వాలని కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉషశ్రీ, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, సత్యవతిలు పాల్గొన్నారు.

# పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు

## ఇచ్చిన హామీలను అమలు చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, నవంబర్ 22 ప్రభాతవార్త

నాడు ప్రతిపక్ష నేత హోదాలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా సంకల్ప పాదయాత్రకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూస నేను విన్నాను నేను ఉన్నాను అంటూ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానంటూ భరోసా కల్పించారన్నారు. ప్రభుత్వం వచ్చాక ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఇచ్చిన హామీలను శతశాతం నెరవేర్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం నందివాడ సచివాలయం పరిధిలోని నరసాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అందిన పథకాలను వివరిస్తూ అధికారుల సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర ్పంచ్ మజ్జి శైలజ, స్థానిక నాయకులు రౌతు పాపినాయుడు, రౌతు రాములు, రౌతు అశిరినాయుడు, రౌతు ఈశ్వరరావు, పిన్నింటి దుర్గారావు, కలిశెట్టి ప్రసాద్‌నాయుడు, పిన్నింటి అప్పన్న, పొన్నాన సురేష్, పిన్నింటి భాస్కరరావు, రోణంకి శ్రీను, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, మండల పార్టీ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్, కాపు కార్పోరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థుల హవా

ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త





డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి విద్యార్థులు విజయం సాధించారు. ఎంపీసీలో వలపల దుర్గా భవానీ 9.4 గ్రేడ్ పాయింట్లు తో, డి.పూజ 9 పాయింట్లుతో విజయం సాధించారు. అన్ని గ్రూపుల నుంచి 75శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి చెప్పారు. డిగ్రీ ప్రిన్సిపాల్ సందీప్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్, అధ్యాపకులను అభినందించారు. అలాగే రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ 4వ సెమిస్టర్ ఫలితాల్లో బిఎస్సీ (ఎంపీసీ) గ్రూపులో గుడియా జ్యోతి 9.53 గ్రేడు పాయింట్లు, తెన్నేటి తేజ (బిఎ) హెచ్ఇపి 9.14 గ్రేడు పాయింట్లు, ఆశి శిరీష 8.94 గ్రేడ్ పాయింట్లు, లిమాయి స్నేహ 8.5 గ్రేడు పాయింట్లు సాధించారు. ప్రిన్సిపాల్ రాబిన్‌కుమార్ పాడి, లెక్చరర్లు జెన్నా, దుర్యోధన, సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, దేవరాజు, బృందావన్, వరప్రసాద్‌లు అభినందించారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి




ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త

బాల్య వివాహాల నిర్మూలనకు నిరోధక కమిటీ కృషి చేయాలని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య అన్నారు. లాలాపేట సచివాలయం పరిధిలో అంగన్వాడీ సిబ్బంది, ఆర్‌పిలు, గృహ సారధులు, వలంటీర్లుకు అవగాహన కల్పించారు. వార్డు చైర్మన్‌గా భారతిదివ్య, కన్వీనర్‌గా బి.లోకేష్, కార్యదర్శులుగా ప్రియాంక, నవ్యశ్రీలు నియమితులయ్యారు. గీతారాణి, ఎర్రమ్మ, అనురాధ, రజని, సీతామహాలక్ష్మి, మనోజ్‌కుమార్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమం మరియు అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. 6, 11 వార్డుల సచివాలయం పరిధిలో వైనీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో చేపట్టిన అభివృద్ధి పథకాల సూచిక బోర్డును ప్రారంభించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణపార్టీ అధ్యక్షులు ప్రకాష్ పట్నాయక్, కౌన్సిలర్ పరపటి మంజులత, సాలినఢిల్లీ, సయ్యద్ సుల్తానా, ప్రత్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు. మండపల్లి సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మండల అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, పిట్ట శేషమ్మ, కారంగి మోహనరావు, ఆశి పురుషోత్తం, నర్తు శివాజీ, దక్కత నూకయ్యరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త



భగవాన్ సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోంపేట జోన్ ఆధ్వర్యంలో సేవా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, హార్లిక్స్ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రఘుపాత్రుని గోపాలరావు, సాయిభక్తులు పాల్గొన్నారు.

# ఉమిలాడ ఆర్‌బికెలో వేరుశనగ విత్తనాలు పంపిణీ



సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని ఉమిలాడ ఆర్‌బికెలో బుధవారం రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు ఆధ్వర్యంలో ఈ పంపిణీ చేశారు. బయట మార్కెట్‌లో 4వేల రూపాయలు ఉన్న 30 కిలోల బస్తా ప్రభుత్వం సబ్సిడీపై 1800 రూపాయలకే అందిస్తుంది. గ్రామ పెద్దలు రైతులు ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

# బోల్తా పడిన బొగ్గుల లారీ

వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని రేగులపాడు జంక్షన్ వద్ద బుధవారం బొగ్గులతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఈ లారీ పంట పొలంలోకి దూసుకు వెళ్లి బోల్తా పడినప్పడికీ డ్రైవర్‌కు గాని, క్లీనర్‌కు గాని ఎటువంటి ప్రమాదం జరగలేదు. లారీ బోల్లాపడిన సమయంలో సమీపంలో వ్యక్తులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయ్యింది. ఇటీవల కాలంలో ఈ భారీ వాహనాలు కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించింది. తరచూ వాహనాలు ప్రమాదాలకు గురి కావడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. రోడ్డు మీదకు రావాలంటేనే భయపడుతున్నారు. ఈ భారీ వాహనాలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ పోస్టుకు ధరఖాస్తు గడువు పెంచండి

కంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త

కంచిలి మండలం పెద్దకొజ్జిరియా పంచాయతీ అంగన్వాడీ కార్యకర్త పోస్టు గడువు పెంచాలని మాజీ సర్పంచ్ బొడ్డ కిరణ్ ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 10వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు పత్రికలో ఇచ్చిన ప్రకటనలో తమ పంచాయతీ పేరు లేకపోవడం వల్ల తెలుసుకోలేకపోయామని అలాగే పెద్దకొజ్జిరియా వైకాపా సర్పంచ్ 10వ తారీఖున నోటిఫికేషన్ వస్తే 15వ తేదీ సాయంకాలం గ్రామంలో దండోరా వేయించారని చివరి తేదీ 17 కావడంతో అర్హులైన వారు ఇన్‌కం సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్లు తహశీల్దార్ కార్యాలయంలో తీసుకునేందుకు నాలుగైదు రోజులు పడుతుందని అందుచేత ఈ అంగన్వాడీ కార్యకర్త పోస్టు గడువుతేదీ పెంచాలని కోరారు.

# దళిత శంఖారావం విజయవంతం చేయాలి



కోటబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 24న శ్రీకాకుళంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో జరుగు దళిత శంఖారావం విజయవంతం చేయాలని టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దువ్వారపు సింహాచలం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవాది సింహాద్రిలు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన సమసమాజం సామాజిక న్యాయాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఇక్కట్లు పాలు చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పులివెందుల పెత్తందారితనం నడుస్తుందన్నారు. జగన్‌రెడ్డి పాలన భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాలరాస్తుందన్నారు. దళితుల ఓట్లుతో గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి దళితుల్ని దారుణంగా హింసిస్తున్నారని అన్నారు. ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించే గొంతుకులని నొక్కేస్తున్నారని అన్నారు. దళిత వ్యతిరేకి అయిన జగన్‌రెడ్డి ప్రభుత్వ పాలనను వ్యతిరేకిస్తూ నిరసనలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం ఆదేశాల మేరకు ఉమ్మడి శ్రీకాకుళంలో జిల్లా దళిత శంఖారావం సభ నిర్వాహణకు పిలుపునిచ్చారు. జగన్ నిరంకుశ పాలనపై మనమంతి ఐక్యంగా పోరాటం చేసి శంఖారావం సభను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సభకు టీడీపీకి చెందిన పలువురు నాయకులు హాజరు కానున్నారు. ఈ సమావేశంలో ఉర్గాన కొండలరావు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉర్గాన రాము, ఎస్సీ విభాగం ప్రతినిధి, కురుడు పంచాయతీ ఎస్సీ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు బోర అప్పారావు, చింతల సింహాచలం తదితరులు ఉన్నారు.

# ప్రతి వ్యక్తి భక్తిభావం అలవర్చుకోవాలి

కోటబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త



సమాజంలోని ప్రతి వ్యక్తి భక్తిభావం అలవర్చుకోవాలని ఫలితంగా ప్రశాంతత, మనశ్శాంతి కలుగుతాయని శ్రీ ఆనంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీస్వామి శివానంద సరస్వతి అన్నారు. కొత్తమ్మతల్లి ఆలయం ఎదురుగా సమరసత సేవా ఫౌండేషన్ హిందు సమ్మేళనం శోభాయాత్ర సత్సంగ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిది అన్నారు. అంతకుముందు ఆయన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం స్వామిజీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావుకు స్వామిజీ తదితర ప్రవచన కారులు ఘనంగా సన్మానించారు. భక్తులు విరివిగా పాల్గొన్నారు. మధ్యాహ్నం నారాయణసేవ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

# జగన్ ప్రభుత్వంతోనే సంక్షేమాలు



కోటబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త

మునుపెన్నడు లేని విధంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వైసీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ పేరాడ తిలక్‌లు అన్నారు. బుధవారం మండలం కురుడు సచివాలయం పరిధిలో మానమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలనే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పలు సంక్షేమాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, సర్పంచ్ కోతి చిన్నారావు, ఎంపీటీసీ చుక్క లోకనాథం, సీనియర్ నాయకులు రొక్కం సూర్యప్రకాష్, వన్నాన మోహనరావు, నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామ్మూర్తి, జెసిఎస్ మండల కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణరెడ్డి, మెట్ట సింహాచలం, అక్కురాడ సురేష్, రొక్కం ఆదిబాబు, ఎస్.వినోద్, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, ఈఓపిఆర్‌డి బి.రామారావు, మహిళలు తదితర నాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం



కోటబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని సీనియర్ టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావు అన్నారు. బుధవారం తన స్వగ్రామం సరియాపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి ప్రజలకు వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. టీడీపీ విజయం సాధించిన తక్షణం ఈ పథకాలన్నీ అమలులోకి వస్తాయని అన్నారు. ఈయనతోపాటు మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి ఉన్నారు. అలాగే హరిశ్చంద్రపురం పంచాయతి వింజాంపాడు గ్రామంలో ఆ పంచాయతీ మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ఇంటింటా పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు బూత్ కన్వీనర్ బొడ్డేపల్లి మోహన్, సీనియర్ నాయకులు హనుమంతు సూర్యనారాయణ, శేషగిరి, అప్పన్న, ప్రసాద్, కార్యకర్తలు ఉన్నారు. అలాగే కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో సీనియర్ కార్యకర్తలు చింతల సింహాచలం బోర అప్పారావుల ఆధ్వర్యంలో పథకాల గురించి ప్రమాణ పత్రాలు అందజేశారు. పొడుగుపాడు గ్రామంలో బెండి అన్నపూర్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేటలో మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, ధర్మాన నాగరాజు, ఆర్.బాబూరావు, శ్రీను, కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులు టీడీపీ పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

కాశీబుగ్గ, నవంబర్ 22 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనంపై వస్తుంటే లారీ చక్రాల కింద పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ దుర్ఘటనలో పెద్దనీలావతికి చెందిన బొంగు సుందరరావు (40), మిన్నారావులు మృతి చెందారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# సంస్కారభారతి డిగ్రీ విద్యార్థినికు కాంస్య పతకం

సోంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త



శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో సోంపేట మండలం సంస్కారభారతి డిగ్రీ కళాశాల విద్యార్థిని బొడ్డ సృజన (బొరివంక) రాష్ట్రస్థాయిలో తెలుగు మీడియం కేటగిరిలో కాంస్య పతకాన్ని మరియు ప్రశంసాపత్రాన్ని కైవసం చేసుకుంది. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని సృజనకు కళాశాల చైర్మన్ వై.దేవరాజు, సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ నిమ్మన దాసు, డైరెక్టర్ బి.శ్రీనుబాబు, ఏఓ వి.పాపారావు, ప్రిన్సిపాల్స్ బి.శ్రీరామ్మూర్తి, బి.కవిబాబు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోంపేట శ్రీసత్యసాయి సేవా సమితి అధ్యక్షులు టంకాల బాబూజీ మరియు బృందం కళాశాలకు వచ్చి పుష్పగుచ్ఛంతో సత్కరించి, సత్య గాయత్రి మంత్రోపదేశం చేసి సంఓపటే ప్రాంతానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు కళాశాలకు, కళాశాల యాజమాన్యంకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎనిమిది రోజుల పాటు హరేరామ సంకీర్తనలు

సంతకవిటి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 24 నుంచి 31వరకు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో 8 రోజుల పాటు హరేరామ సంకీర్తనలను ఆలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో చుట్టుప్రక్కల గ్రామాల్లో ఉండే భక్తులు ఈ సంకీర్తనలో పాల్గొనవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు. 31వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం జరుతుంది. చుట్టుప్రక్కల గ్రామస్తులు ఆ రోజు వచ్చి స్వామి వారి ప్రసాదాన్ని సేకరించవల్సిందిగా కమిటీ సభ్యులు తెలియజేశారు. 8 రోజుల భజనకు రావల్సిన వారు 990899951, 9963179964 నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

# ఆర్టీసీ బస్సులో డెలివరీ చేసిన ట్రైనీ నర్సు



కాశీబుగ్గ, నవంబర్ 22 ప్రభాతవార్త

విశాఖపట్నం నుంచి ఇచ్ఛాపురంకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న ఒడిశా నివాసి పి.ఢిల్లీరావు భార్య జమునారెడ్డి నిండు గర్భిణీ. బస్సులో ప్రయాణ సమయంలో మార్గ మధ్యలోనే నొప్పులు తట్టుకోలేక తల్లడిల్లుతున్న ఆ గర్భిణీని చూసి అదే బస్సులో ప్రయాణం చేస్తున్న నర్సు వనజాక్షి అక్కడ ఉన్న పరిస్థితిని గుర్తించి బస్సులోనే నార్మల్ డెలివరి చేయించి వెంటనే దగ్గరలో ఉన్న హాస్పిటల్‌లో చేర్పించి తల్లి బిడ్డ ఇద్దరి ప్రాణాలను కాపాడిన వనజాక్షిని పలువురు అభినందనలతో ముంచెత్తారు.

# పోర్టు నిర్వాసితుల కాలనీ మట్టి పనులను పరిశీలించిన జేసీ

సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో మూలపేట పోర్టు నిర్వాసితుల కాలనీ నిర్మాణం కోసం సేకరించిన స్థలంలో మట్టి పనులను జాయింట్ కలెక్టర్ నవీన్ కుమార్ బుధవారం టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్‌కమర్‌తో కలిసి పరిశీలించారు. సకాలంలో మట్టి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తహశీల్దార్, చలమయ్య పంచాయతీ రాజ్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, పాల్గొన్నారు.



# బాబుతోనే మేము

## స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గిరిజనులు

బూర్జ, నవంబర్ 22 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే మేము కూడా ఉంటామని మారుమూల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న మషానపుట్టి గ్రామానికి చెందిన గిరిజనులు అన్నారు. బుధవారం మషానపుట్టి గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు నిర్వహించిన బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో గిరిజనులు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తే అనేక పథకాలను అందిస్తామని ఆ పథకాల గూర్చి వివరించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే మా బతుకులు బాగుపడ్డాయని, గ్రామాల అభివృద్ధి చెందాయని, ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసి హక్కులు కల్పించారని తద్వారా మా పిల్లలు మంచి విద్యను పొందారన్నారు. ప్రస్తుతం ఇటువంటి అభివృద్ధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. పార్టీ శ్రేణులు కోడి గోవిందరావు, సైలాడ దుర్గారావు, నిమ్మక వెంకటరమణ, నిమ్మక దుర్గారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ప్రజాధనం లూటి చేశారు



ఆమదాలవలస, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని కొత్తవలస గ్రామంలో మాజీ సర్పంచ్ గుగుబెల్లి మోహనరావు ఆధ్వర్యంలో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని కూన రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమదాలవలస శ్రీకాకుళం రోడ్డు వేయలేని వాడు మూడు రాజధానులు కడతారా అంటూ విమర్శలు చేశారు. పంచాయతీలకు రావల్సిన నిధులు మళ్లించారని అన్నారు. ఉద్యోగాలు ఇచ్చారా? జగన్ పరిపాలనలో ఈతకాయ ఇచ్చి తాటికాయ తీసుకుంటున్నారు. 11 లక్షలు కోట్లు అప్పులు చేశారు. చంద్రబాబు 132 పథకాలు ఇచ్చారు. జగన్ 100 పథకాలు ఇస్తున్నారు. పంట పెట్టుబడి మీట నొక్కినా రైతుల ఖాతాల్లో జమ కాలేదని విమర్శలు చేశారు. ఇసుక దొరకడం లేదు. ఇసుక దోపిడీ తమ్మినేని చేస్తున్నారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించారు. సిపిఎస్ రద్దు చేయలేదు. జగన్ అన్ని వర్గాలకు మోసం చేశారు. టీడీపీ మమానాడులో అన్ని వర్గాలకు మేలు చేకూర్చిన విధంగా కార్యక్రమం రూపొందించామని అన్నారు. 14వేల పాఠశాలలు రాష్ట్రంలో మూత పడ్డాయి. 30 వేల ఉద్యోగాలు అందిస్తామని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో గురుగుబెల్లి మోహనరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మండల పార్టీ సమన్వయకర్త తమ్మినేని చంద్రశేఖర్ మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

# అపోలో క్యాన్సర్ సెంటర్‌లో అధునాతన రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టం

అరసవిల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ఆరోగ్య సరంక్షణలో మరో కొత్త శకానికి నాంది పలుకుతూ అపోలో క్యాన్సర్ సెంటర్, చెన్నై దక్షిణాసియాలో మొట్టమొదటి సైబర్ నైఫ్ ఎస్ 7 ఎఫ్రెం రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్‌ను పరిచయం చేసింది. ఇందులో భాగంగా క్యాన్సర్ కాని కణితులకు ఖచ్చితమైన చికిత్స విధానాన్ని అందిస్తుందని సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజీ డాక్టర్ మహదేవ్ పోతరాజు చెప్పారు. సైబర్ నైఫ్ సిస్టమ్ ప్రవేశం క్యాన్సర్ సంరక్షణ టెక్నాలజీలో ఒక గొప్ప క్షణాన్ని సూచిస్తుందని దక్షిణాసియాలో ఈ అద్భుతమైన టెక్నాలజీని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ అపోలో క్యాన్సర్ సెంటర్ అవడం ద్వారా ఇది కొత్త మైలురాయిని చేరుకుందన్నారు. శస్త్రచికిత్స చేయలేని లేదా శస్త్రచికిత్స ద్వారా సంక్లిష్టమైన కణితులు ఉన్న రోగులకు శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయంగా ఉండవచ్చునని చెప్పారు. గతంలో రేడియేషన్‌తో చికిత్స పొందిన రోగులు మెటాస్టాటిక్ గాయాలు లేదా పునరావృత క్యాన్సర్‌లు ఉన్నవారు కూడా సైబర్‌నైఫ్ చికిత్సను పొందవచ్చని వివరించారు.

# ఏపీకి మళ్లీ మళ్లీ సిఎం జగనన్నే : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, నవంబర్ 22 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉండాలని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. బుధవారం మండలంలోని అంబావిల్లి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందు కావాలి అన్న కార్యక్రమానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జగనన్నే మళ్లీ మళ్లీ సిఎంను చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి మన రాష్ట్రానికి అందుకే కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ బి.శైలజ, ఎఓ బి.సంధ్య, ఎడి బి.రాజగోపాలరావు, తహశీల్దార్ బి.మురళిమోహన్, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీటీసీ లుకలాపు సావిత్రమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవిసురేష్, మండల జెసిఎస్ కన్వీనర్ ఎం.రామకృష్ణ, గోర్ల నాగేశ్వరరావు, శిమ్మ పాపయ్య, పొట్నూరు సింహాచలం, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.